అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :69 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ శనివారం- 01 - నవంబర్- 2025

### అమెరికా-భారత్ మధ్య
## కీలక రక్షణ ఒప్పందం

- ఆసియాన్ రక్షణ మంత్రుల సమావేశం
- పదేళ్ల పాటు ఉండే ఒప్పందంపై సంతకం చేసిన ఇరుదేశాలు
- రాజ్‌నాథ్‌తో భేటీ కావడం సంతోషంగా ఉందన్న అమెరికా రక్షణ మంత్రి



ఢిల్లీ : అమెరికా, భారత దేశాల మధ్య కీలక రక్షణ ఒప్పందం కుదిరింది. మలేషియాలో ఆసియాన్ రక్షణ మంత్రుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్‌లు సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక, భద్రత సహకారాన్ని పెంపొందించేందుకు ఉద్దేశించిన ఈ ఒప్పందం పదేళ్ల పాటు కొనసాగనుంది. ఈ సందర్భంగా హెగ్సెత్ సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' ద్వారా స్పందిస్తూ, పదేళ్ల రక్షణ ఒప్పందంపై సంతకం చేయడానికి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశం కావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఇది ఇరు దేశాల రక్షణ భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకువెళుతుందని ఆయన అన్నారు. సమన్వయం, సమాచారంతో పాటు సహకారాన్ని మరింతగా పెంచుకుంటామని,

### ఆరెస్సెస్ పై నిషేధం..
## స్పందించిన మల్లికార్జున ఖర్గే




- ఆరెస్సెస్‌ను నిషేధించాలన్నది తన వ్యక్తిగత అభిప్రాయమని వ్యాఖ్య
- దేశంలో శాంతిభద్రతల సమస్య తలెత్తడానికి ఆరెస్సెస్, బీజేపీ కారణమని విమర్శ
- పటేల్, నెహ్రూ మధ్య చీలిక తేవడానికి ప్రయత్నించారని ఆరోపణ

### ప్రాణ రక్షణకే దేశం విడిచా..
## మౌనం వీడిన షేక్ హసీనా

- ★ నిరసనకారులపై కాల్పులు జరపాలని తాను ఆదేశించలేదని స్పష్టీకరణ
- ★ విద్యార్థుల ఉద్యమం ఒక హింసాత్మక తిరుగుబాటు అని వ్యాఖ్య
- ★ మృతుల సంఖ్యను భారీగా పెంచి చూపుతున్నారని ఆరోపణ
- ★ తనపై జరుగుతున్న విచారణను బూటకపు విచారణగా అభివర్ణన
- ★ మరణశిక్ష విధించినా భయపడనని స్పష్టం చేసిన హసీనా




ఢిల్లీ : బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా తన ప్రవాసంపై తొలిసారిగా మౌనం వీడారు. తన ప్రాణాలను, తన చుట్టూ ఉన్నవారి భద్రతను కాపాడేందుకే దేశం విడిచి పెట్టాల్సి వచ్చిందని, అదొక 'తప్పనిసరి అవసరం'గా మారిందని ఆమె స్పష్టం చేశారు. తన పాలనను కూల్చివేసిన విద్యార్థుల నిరసనలను 'హింసాత్మక తిరుగుబాటు'గా అభివర్ణించిన ఆమె, భద్రతా బలగాలు కాల్పులు జరపాలని తాను ఆదేశించానన్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. బ్రిటిష్ మీడియా సంస్థ 'ది ఇండిపెండెంట్'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో హసీనా పలు కీలక విషయాలు వెల్లడించారు. "నేను అక్కడ ఉండి ఉంటే నా ప్రాణాలకే కాదు, నా చుట్టూ ఉన్నవారికి కూడా ప్రమాదం వాటిల్లేది" అని ఆమె పేర్కొన్నారు. గత ఏడాది ఆగస్టు 5న ఆమె దేశం విడిచి భారత్ కు వచ్చేసిన విషయం తెలిసిందే.

### కారుకు, బుల్డోజర్‌కు మధ్య
## పోటీ నడుస్తోంది




- నోటికొచ్చిన హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని కేటీఆర్ అన్నారు.
- ప్రజలపై కొందరు కాంగ్రెస్ నేతలు ప్రజలపై బెదిరింపులకు దిగుతున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

హైదరాబబాద్: రెండేళ్లలోనే రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టుపట్టించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం

### మొంథా తుఫాన్ ప్రభావంతో
# 12 జిల్లాల్లో తీవ్ర నష్టం

- మొంథా తుఫాన్ ప్రభావంతో 12 జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.
- వర్షాలు తగ్గాయి కాబట్టి పంట నష్టాన్ని వెంటనే అంచనా వేయాలని అధికారులని ఆదేశించారు.
- మొంథా తుఫానుపై ఆస్తి, పంట నష్టం అంచనాలు చేసే సమయంలో ప్రజాప్రతినిధులను తీసుకెళ్లాలని సూచించారు.



వివరాలు 2లో..

హైదరాబాద్, అక్టోబరు31: మొంథా తుఫాన్ ప్రభావంతో 12 జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజలు ఎవరూ అధైర్యపడొద్దని.. అందర్నీ ఆదుకుంటామని భరోసా కల్పించారు. వర్షాలు తగ్గాయి కాబట్టి పంట నష్టాన్ని వెంటనే అంచనా వేయాలని అధికారులని ఆదేశించారు. ఇవాళ(శుక్రవారం) వరంగల్ జిల్లాలోని కాపువాడలో

### పెండింగ్ బిల్లులన్నీ క్లియర్..
## ఒకేసారి రూ.1,032 కోట్లు విడుదల



- ఉద్యోగుల బకాయిలు రూ.712 కోట్లను డిప్యూటీ సీఎం ఆదేశం మేరకు ఆర్థికశాఖ అధికారులు విడుదల
- పెండింగ్ బిల్లులు అక్టోబర్ మాసానికి సంబంధించి సుమారు రూ.1,031 కోట్లను ఒకేసారి

హైదరాబాద్: ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు, పంచాయతీరాజ్ మరియు ఆర్ అండ్ బీ శాఖ కు సంబంధించిన పెండింగ్ బిల్లులు అక్టోబర్ మాసానికి సంబంధించి సుమారు రూ.1,031 కోట్లను మిగతా..2లో

## వారాంతంలో నష్టాలతో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు

- 466 పాయింట్లు పతనమైన సెన్సెక్స్, 155 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
- దాదాపు అన్ని రంగాల్లో వెల్లువెత్తిన అమ్మకాల ఒత్తిడి
- ప్రపంచ మార్కెట్ల బలహీన సంకేతాలు, లాభాల స్వీకరణే పతనానికి కారణం
- కీలకమైన 25,660 స్థాయి కంటే నిఫ్టీ పడితే మరిన్ని నష్టాల అంచనా
- కొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు మినహా చాలా షేర్లు నష్టపోయాయి



దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాలతో ముగిశాయి. వారం చివరి ట్రేడింగ్ సెషన్‌లో దాదాపు అన్ని రంగాల్లో అమ్మకాల ఒత్తిడి కనిపించడంతో సూచీలు భారీగా పతనమయ్యాయి. ప్రపంచ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, వారాంతం కావడంతో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడం మార్కెట్ల పతనానికి ప్రధాన కారణమైంది. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ మిగతా..2లో

## అజారుద్దీన్‌పై బీజేపీ విమర్శలు... కిషన్ రెడ్డికి మహేశ్ కుమార్ గౌడ్ సవాల్

- అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే బీజేపీకి అక్కసు ఎందుకని మండిపాటు
- ఆయనపై ఏం కేసులు ఉన్నాయో సమాధానం చెప్పాలని నిలదీత
- భారత జట్టు సారథిగా ఎన్నో విజయాలు సాధించారన్న మహేశ్ కుమార్ గౌడ్



హైదరాబాద్: కేంద్ర మంత్రి, బీజేపీ సీనియర్ నేత కిషన్ రెడ్డికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. అజారుద్దీన్‌కి మంత్రి పదవి ఇస్తే బీజేపీ నేతలకు అంత అక్కసు ఎందుకని ప్రశ్నించారు. ఆయనపై ఏం కేసులు ఉన్నాయో సమాధానం చెప్పాలని ఆయన కిషన్ రెడ్డిని నిలదీశారు. భారత జట్టు సారథిగా ఆయన ఎన్నో విజయాలను అందించారని అన్నారు. ఎంపీగా ప్రజలకు సేవ చేశారని తెలిపారు. అలాంటి అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వడాన్ని బీజేపీ నేతలు ప్రశ్నించడం విడ్డూరంగా ఉందని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో మంత్రి పదవి ఇచ్చారనే ప్రచారం జరుగుతోంది. మిగతా..2లో

### తుపానుతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలి..
#### అధికారులకు పవన్ కల్యాణ్ ఆదేశాలు





- ★ కాకినాడ జిల్లా పరిధిలో మొంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ స్వాంతన కలిగించి, న్యాయం చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశించారు.
- ★ పంట నష్టం, ఆస్తి నష్టం అంచనాలు పకడ్బందీగా రూపొందించాలని సూచించారు.
- ★ ప్రభుత్వం నుంచి ప్రకటించిన సాయం నష్టపోయిన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని తెలిపారు.

### అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై
# సీఎం చంద్రబాబు సమీక్ష
#### పనుల్లో వేగంతో పాటు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్పష్టీకరణ

- నిర్దేశిత గడువులోగా నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం
- రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచన
- రాజధాని సుందరీకరణ, పచ్చదనంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశం
- ప్రతి 15 రోజులకు ఒకసారి పనుల పురోగతిని సమీక్షిస్తానని వెల్లడి

అమరావతి : రాజధాని అమరావతి నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకూడదని, నిర్దేశించుకున్న గడువులోగా పనులు పూర్తి చేయాల్సిందేనని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. నిర్మాణాల్లో వేగంతో పాటు నాణ్యత విషయంలో కచ్చితమైన ప్రమాణాలు పాటించాలని సూచించారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీఎల్, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజధానిలో చేపట్టిన భవన నిర్మాణాల పురోగతి, సుందరీకరణ పనులు, రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ వంటి అంశాలపై సీఎం చర్చించారు. ఏయే నిర్మాణాలు ఎంతవరకు పూర్తయ్యాయి, ఎంతమంది వర్క్ ఫోర్స్ అందుబాటులో ఉన్నారు, నిర్మాణ సంస్థలు అవసరమైన మెషినరీ, మెటీరియల్‌ను సమకూర్చుకున్నాయా అనే వివరాలను అధికారులను అడిగి




తెలుసుకున్నారు. పనుల పురోగతిని ప్రతి 15 రోజులకు ఒకసారి తానే స్వయంగా

### కుంచనపల్లి కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ
## పునఃనిర్మాణానికి మంత్రి లోకేశ్ శంకుస్థాపన

- కుంచనపల్లిలో శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ పునఃనిర్మాణ పనులు ప్రారంభం
- ముఖ్య అతిథిగా హాజరైన ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్
- వేదమంత్రాల నడుమ భూమిపూజ చేసి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి
- ఆలయ పునఃనిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన నారా లోకేశ్
- మంత్రికి బాణసంచాతో ఘనంగా స్వాగతం పలికిన గ్రామస్తులు
- కార్యక్రమంలో పాల్గొన్న పలువురు కూటమి నాయకులు, అధికారులు




అమరావతి మంగళగిరి నియోజకవర్గం, తాడేపల్లి మండలం కుంచనపల్లిలో శ్రీ గంగా, శ్రీ అన్నపూర్ణాదేవి సమేత శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ పునఃనిర్మాణ పనులకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయనకు గ్రామస్థులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బాణసంచా మోతలు, పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య మంత్రి లోకేశ్ ఆలయ పునఃనిర్మాణ

## మొదటి పేజీ తరువాయి

### అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై సీఎం చంద్రబాబు సమీక్ష

సమీక్షిస్తానని చంద్రబాబు వెల్లడించారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల పనుల్లో కొంత జాప్యం జరిగినా, రానున్న రోజుల్లో దానిని భర్తీ చేసేలా వేగం పెంచాలని సూచించారు. కొన్ని నిర్మాణ సంస్థలు ఇంకా పూర్తిస్థాయిలో వర్క్ ఫోర్స్, మెషినరీని కేటాయించలేదని, అలాంటి సంస్థలు తమ పనితీరును వెంటనే మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు. భవన నిర్మాణాలకు అవసరమైన గ్రావెల్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా గనుల శాఖతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు.

#### రైతులకు ఇబ్బందులు రానీయొద్దు

రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు కేటాయించిన రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఈ విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి నారాయణ, అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఇంకా 2,471 మంది రైతులకు ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని, కొన్ని సాంకేతిక, రైతుల వ్యక్తిగత కారణాల వల్ల ఇవి పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. త్వరలోనే తాను రాజధాని రైతులతో సమావేశమవుతానని చంద్రబాబు తెలిపారు. నిర్మాణాలతో పాటు రాజధానిలో పచ్చదనం, సుందరీకరణ, పరిశుభ్రతకు కూడా అంతే ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. అమరావతికి 'వరల్డ్ క్లాస్ సిటీ' లుక్ రావాలంటే ఆకాశహర్మ్యాలు (హైరైజ్ బిల్డింగులు) అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రైవేట్ సంస్థలు చేపట్టే నిర్మాణాలు కూడా ఐకానిక్ మోడల్‌లో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో వివిధ కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

### ఆరెస్సెస్ పై నిషేధం.. స్పందించిన మల్లికార్జున ఖర్గే

అమరావతి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆరెస్సెస్)ను నిషేధించాలన్నది తన వ్యక్తిగత అభిప్రాయమని, దేశ తొలి ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ కూడా ప్రభుత్వ ఉద్యోగులు ఆరెస్సెస్ కార్యకలాపాల్లో పాల్గొనకుండా నిషేధించారని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పునరుద్ఘాటించారు. దేశంలో ఎక్కువగా శాంతిభద్రతల సమస్య తలెత్తడానికి ఆరెస్సెస్, బీజేపీ కారణమని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలో నిషేధించాలనేది తన అభిప్రాయమన్నారు. శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఖర్గే మాట్లాడుతూ, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్, ఉక్కు మహిళ ఇందిరాగాంధీ దేశానికి ఎంతో సేవ చేశారని కొనియాడారు. జాతి ఐక్యతకు వారు ఎంతో చేశారని అన్నారు. ఆరెస్సెస్ నిషేధం అంశంపై కూడా ఆయన స్పందించారు. దాని భావజాలం విషంతో సమానమని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మహాత్మాగాంధీ హత్యకు దారితీసిన వాతావరణాన్ని ఆరెస్సెస్ సృష్టించిందని మండిపడ్డారు. ఇదే విషయాన్ని పేర్కొంటూ సర్దార్ వల్లభాయ్ పటేల్... శ్యాంప్రసాద్ ముఖర్జీకి లేఖ రాశారని తెలిపారు. పటేల్, నెహ్రూ మధ్య సత్సంబంధాలు ఉన్నప్పటికీ వారి మధ్య చీలిక తేవడానికి ప్రయత్నించారని ఆరోపించారు. కశ్మీర్ మొత్తాన్ని భారతదేశంలో కలపాలని పటేల్ అనుకున్నారని, కానీ నెహ్రూ ఆ ప్రయత్నాలను అడ్డుకున్నారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. మోదీ వ్యాఖ్యలపై ఖర్గే పైవిధంగా స్పందించారు. ఖర్గే వ్యాఖ్యలపై బీజేపీ కూడా స్పందించింది. దశాబ్దాల పాటు సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలను కాంగ్రెస్ ఎందుకు విస్మరించిందని ప్రశ్నించింది.

### కుంచనపల్లి కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ పునఃనిర్మాణానికి మంత్రి లోకేశ్ శంకుస్థాపన

పనులకు భూమిపూజ నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులతో కలిసి శంకుస్థాపన చేసిన ఆయన, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత ధాన్యాదివాసంలో ఉన్న స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, గ్రామస్తులతో కలిసి ఫోటోలు దిగారు. ఈ శంకుస్థాపన మహోత్సవంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావుతో పాటు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### అజారుద్దీన్‌పై బీజేపీ విమర్శలు... కిషన్ రెడ్డికి మహేశ్ కుమార్ గౌడ్ సవాల్

దీనిపై కూడా మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ఆయనకు మంత్రి పదవి ఇవ్వాలని మూడు నెలల క్రితం కేబినెట్ నిర్ణయమని తెలిపారు. కాగా, తెలంగాణ మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆయనతో ప్రమాణం చేయించారు.

### పెండింగ్ బిల్లులన్నీ క్లియర్.. ఒకేసారి రూ.1,032 కోట్లు విడుదల

ఒకేసారి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఆర్థికశాఖ అధికారులు విడుదల చేశారు. ఈ క్రమంలో ఉదయం ప్రజా భవన్‌లో ఆర్థికశాఖ అధికారులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. గత ప్రభుత్వ కాలం నుంచి పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల బకాయిలను దశలవారీగా ప్రతినెలా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు క్లియర్ చేస్తూ వస్తున్నారు. అందులో భాగంగా అక్టోబర్ మాసానికి సంబంధించి ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు రూ.712 కోట్లను డిప్యూటీ సీఎం ఆదేశం మేరకు ఆర్థికశాఖ అధికారులు విడుదల చేశారు. అదేవిధంగా రూ.10 లక్షల లోపు పెండింగ్‌లో ఉన్న బిల్లులను క్లియర్ చేయాలని ప్రభుత్వ విధానపరమైన నిర్ణయం తీసుకుంది.

- జేఎన్టీయూలో స్టూడెంట్ ఆత్మహత్య.. సూసైడ్ లేఖలో ఏం రాశాడు..?

ఇందులో భాగంగా పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ శాఖకు సంబంధించి 46,956 బిల్లుల తాలూకు రూ.320 కోట్లను అధికారులు విడుదల చేశారు. రోడ్లు మరియు భవనాల శాఖకు చెందిన రూ.10 లక్షల లోపు విలువగల 3,610 బిల్లుల మొత్తం సుమారు రూ.95 కోట్లను విడుదల చేశారు. అదేవిధంగా పంచాయతీరాజ్ మరియు గ్రామీణ స్థానిక సంస్థలకు సంబంధించిన 43,364 బిల్లుల మొత్తం రూ.225 కోట్లను సైతం విడుదల చేశారు. సమీక్ష సమావేశంలో ఆర్థికశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు.

### కారుకు, బుల్డోజర్‌కు మధ్య పోటీ నడుస్తోంది: కేటీఆర్

వ్యక్తం చేశారు . హైదరాబాద్‌లోని పలువురు ఎంఐఎం నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కేటీఆర్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. నోటికొచ్చిన హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని కేటీఆర్ అన్నారు. తులం బంగారం ఇస్తాం... యువతులకు స్కూటీలు ఇస్తాం... వృద్ధులకు నాలుగు వేల పెన్షన్ ఇస్తామన్నారు... ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్... ఒక్క హామీని కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. జలాంటి సమయంలో ప్రజలు తెలివిగా ఆలోచించాలని పిలుపునిచ్చారు. రెండేళ్లలోనే రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఎలా దారి తప్పించిందో గుర్తుచేసుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ప్రజలను కేటీఆర్ కోరారు. ఉప ఎన్నికలో డబ్బులు ఇచ్చి ప్రలోభ పెట్టేందుకు కూడా కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని.. అయితే.. ఆ డబ్బులు తీసుకొని మిగతా బాకీ డబ్బులు ఎప్పుడిస్తారో నిలదీయాలని అన్నారు. ఇది కారుకు, బుల్డోజర్‌కు మధ్య జరుగుతున్న ఎన్నికలు అని ఆయన అభివర్ణించారు. పేదల ఇండ్లు కూలగొట్టిన ఈ బుల్డోజర్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధిచెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలపై కొండంత భారాన్ని కాంగ్రెస్ నేతలు ప్రజలపై రుద్దుతున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారికి ఎవ్వరూ భయపడాల్సిన పనిలేదని ఆయన ధైర్యం చెప్పారు. మీరు ధైర్యం చేయండి.. ఎవరైనా బెదిరిస్తే వారి సంగతి తర్వాత చూద్దామని అన్నారు. ప్రజలకు తాము ఎప్పటికీ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు ధైర్యంగా పనిచేయాలని సూచించారు. కారు గుర్తుకు ఓటేసి మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు .

### ఒక్క యాగం.. 9 టన్నుల పుష్పాలు



తిరుమలలో ప్రతి ఏడాది పుష్పయాగాన్ని నిర్వహిస్తారు. ఈ ఏడాది కూడా కన్నుల పండుగగా పుష్ప యాగం నిర్వహించారు. యాగం కోసం దాదాపు 9 టన్నుల పువ్వులను వినియోగించారు. అందులో 16 రకాల పువ్వులు ఉండగా ఆరు రకాల పత్రాలు ఉన్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు మాట్లాడుతూ శ్రీవారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ప్రతి ఏడాది పుష్ప యాగం జరుగుతుందన్నారు. అందులో భాగంగా 16 రకాల పుష్పాలు, ఆరు రకాల పత్రాలతో ఉత్సవ మూర్తులను అభిషేకిస్తారని వెల్లడించారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఈ యాగం జరుగుతుందన్నారు. 15వ శతాబ్దంలో ఆచరణలో ఉండేదని పేర్కొన్నారు. 1980 తదుపరి తిరిగి ఆచరణలోకి వచ్చిందని తెలియజేశారు. పుష్పయాగంలో గులాబీలు, సన్న జాజులు, తామర పువ్వులు, బంతి పువ్వులు, మల్లెపూలు వంటి పుష్పాలను వినియోగించారు. పుష్పయాగం నేపథ్యంలో తిరుమల కొండ వివిధ వర్ణాల రంగులీనుతూ, పూల పరిమళాలను వెదజల్లుతూ ఆధ్యాత్మిక శోభతో పాటు అహ్లాదకర వాతావరణాన్ని సంతరించుకుంది. యాగం కోసం కావాల్సిన పుష్పాలను భక్తులు టీటీడీకి విరాళంగా అందజేయగా, వాటిలో ఐదు టన్నుల తమిళనాడు నుంచి రెండు టన్నుల చొప్పున ఆంధ్రప్రదేశ్, కర్నాటకల నుంచి టీటీడీకి చేరాయి. ఉదయం స్నపన తిరుమంజనంతో మొదలైన పుష్పయాగం ఉత్సవాలు పుష్పాభిషేకంతో ఘనంగా ముగిశాయని టీటీడీ అధికారులు తెలిపారు. శ్రీవారి సేవకులు గోవింద నామాన్ని స్మరిస్తూ పూల బుట్టలను యాగం కోసం తమ భుజాన మోసుకొచ్చారు.

## ప్రాణ రక్షణకే దేశం విడిచా.. మౌనం వీడిన షేక్ హసీనా

మొదటి పేజీ తరువాయి

బంగ్లాదేశ్‌లో తన అవామీ లీగ్ పార్టీపై నిషేధం ఉన్నప్పటికీ, దేశంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడమే తన లక్ష్యమని ఆమె పునరుద్ఘాటించారు.

#### అది హింసాత్మక తిరుగుబాటు

స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు ఉద్యోగాల్లో కోటాను రద్దు చేయాలనే డిమాండ్‌తో మొదలైన విద్యార్థుల నిరసనలు, చివరికి తన ప్రభుత్వాన్ని కూల్చివేసే స్థాయికి చేరాయని హసీనా అన్నారు. ఈ నిరసనలను 'హింసాత్మక తిరుగుబాటు'గా పేర్కొన్న ఆమె, "నాయకురాలిగా నేను బాధ్యత తీసుకుంటాను. కానీ, భద్రతా బలగాలను కాల్పులు జరపమని ఆదేశించానడం పూర్తిగా అబద్ధం" అని తేల్చిచెప్పారు. ఘర్షణల్లో మరణాలు సంభవించడానికి



క్షేత్రస్థాయిలో భద్రతా దళాల్లో క్రమశిక్షణ లోపించడమే కారణమని ఆరోపించారు. మృతుల సంఖ్యను 1,400గా ప్రచారం చేయడాన్ని ఆమె తోసిపుచ్చారు. అది కేవలం తనపై జరుగుతున్న ప్రచారంలో భాగమేనని, ఆ సంఖ్యను భారీగా పెంచి చెబుతున్నారని అన్నారు.

#### నాపై బూటకపు విచారణ

ప్రస్తుతం బంగ్లాదేశ్‌లోని అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ తనపై జరుపుతున్న విచారణను హసీనా 'బూటకపు విచారణ'గా కొట్టిపారేశారు. "నన్ను రాజకీయంగా అంతం చేయడానికే, ఎన్నిక కాని ప్రభుత్వం నా రాజకీయ ప్రత్యర్థులతో ఈ బూటకపు కోర్టును నడుపుతోంది" అని ఆమె ఆరోపించారు. ఈ విచారణలో తనకు మరణశిక్ష విధించినా ఆశ్చర్యపోనని, భయపడబోనని ఆమె ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు, బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన ప్రాసిక్యూటర్ తాజుల్ ఇస్లాం మాత్రం విద్యార్థుల నిరసనల సమయంలో జరిగిన హింసకు, మానవ హక్కుల ఉల్లంఘనకు షేక్ హసీనానే 'ప్రధాన సూత్రధారి' అని ఆరోపిస్తున్నారు. ఈ ఇంటర్వ్యూలో హసీనా తన రాజకీయ పునరాగమనంపై గానీ, బంగ్లాదేశ్‌కు తిరిగి వచ్చే ప్రణాళికలపై గానీ ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు.

## వారాంతంలో నష్టాలతో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు

మొదటి పేజీ తరువాయి



466.75 పాయింట్లు నష్టపోయి 83,938.71 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 155.75 పాయింట్లు క్షీణించి 25,722.10 వద్ద ముగిసింది. దాదాపు అన్ని సెన్సెక్స్ షేర్లు నష్టాల్లోనే ట్రేడ్ అవగా, బీఈఎల్, లార్సెన్ %c% టూబ్రో, టీసీఎస్, ఐటీసీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వంటి అతికొద్ది హెవీవెయిట్ షేర్లు మాత్రమే లాభాలను నమోదు చేశాయి. మరోవైపు, ఎన్టీపీసీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వంటి షేర్లు తీవ్రంగా నష్టపోయాయి. కొన్ని కౌంటర్లలో నష్టాలు 3.45 శాతం వరకు ఉన్నాయి. మార్కెట్ ఐటీసేత బ్రాడర్ మార్కెట్లలోనూ కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.45 శాతం, స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.48 శాతం చొప్పున నష్టపోయాయి. రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ (1.5 శాతం), నిఫ్టీ ఆయిల్ %c% గ్యాస్ (0.07 శాతం) సూచీలు మాత్రమే స్వల్ప లాభాలతో గట్టెక్కాయి. మిగిలిన అన్ని రంగాలు నష్టాల్లో ముగియగా, నిఫ్టీ మెటల్, నిఫ్టీ మీడియా సూచీలు ఒక శాతానికి పైగా పతనమై అత్యధికంగా నష్టపోయిన వాటిలో ముందున్నాయి. మిశ్రమ కార్పొరేట్ ఫలితాలు, అమెరికా డాలర్ బలపడటం, ఫెడ్ ఛైర్మన్ పావెల్ వ్యాఖ్యల నేపథ్యంలో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (%ఫ్‌××%) అమ్మకాలకు దిగడం కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసిందని మార్కెట్ వర్గాలు విశ్లేషించాయి. నిపుణుల అంచనా ప్రకారం, నిఫ్టీ 25,660 స్థాయికి పైన ఉన్నంతవరకు మార్కెట్ బ్రాడర్ ట్రెండ్‌కు ఢోకా లేదని, అయితే ఆ స్థాయిని కోల్పోతే 25,400–25,250 స్థాయిలకు పడిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఒకవేళ నిఫ్టీ తిరిగి 26,000 స్థాయిని దాటితే బుల్స్ పట్టు సాధించి 26,300 వైపు పయనించే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో మార్కెట్ పడినప్పుడు కొనుగోలు చేసే (బై ఆన్ డిప్స్) వ్యూహం కొనసాగవచ్చని వారు అభిప్రాయపడ్డారు.

## మొంథా తుఫాన్ ప్రభావంతో 12 జిల్లాల్లో తీవ్ర నష్టం

మొదటి పేజీ తరువాయి

సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. వరద బాధితులతో మాట్లాడి భరోసా ఇచ్చారు. అలాగే, పోతనగర్‌లో ముంపు ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. మొంథా తుఫానుపై అన్ని, పంట నష్టం అంచనాలు చేసే సమయంలో ప్రజాప్రతినిధులను తీసుకెళ్లాలని సూచించారు. ఇన్‌ఛార్జ్ మంత్రులు, కలెక్టర్లతో నివేదికలు తయారుచేయాలని ఆదేశించారు సీఎం రేవంత్‌రెడ్డి. ప్రాణ నష్టం, పశు సంపద నష్టంపై నివేదికలు తెప్పించాలని ఆజ్ఞాపించారు. తుఫానుకు దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు తెప్పించాలని ఆదేశించారు. అన్ని నివేదికలు సమీకరించి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టాలని సూచించారు. తెలంగాణ ధనిక రాష్ట్రమని కేంద్ర ప్రభుత్వం వరదలకు కుదరదని హెచ్చరించారు. ఫ్లడ్ బ్లర్లలు భవిష్యత్‌లోనూ వస్తాయని తెలిపారు. వర్ష ప్రభావిత సమస్యలను అధిగమించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని దిశానిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రతి రూపాయి వచ్చేలా రాష్ట్ర అధికారులు నివేదికలు తయారు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు, కలెక్టర్ల మధ్య సమన్వయం ఉండాలని ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయం లేకపోతే నష్టం జరుగుతుందని చెప్పుకొచ్చారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు వెంటనే చేపట్టాలని ఆజ్ఞాపించారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వనున్నామని ప్రకటించారు. పొలాల్లో ఇసుక మేటలు తొలగించేందుకు ఎకరాకు రూ.లక్ష అయినా ఇవ్వాలని చెప్పుకొచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి. ప్రతి ఎకరానికి రూ.10 వేల చొప్పున పరిహారం అందజేస్తామని పేర్కొన్నారు. దెబ్బతిన్న ప్రతి ఇంటికీ రూ.15 వేల చొప్పున ఆర్థికసాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. వరంగల్‌లో నాలాలు, చెరువుల కబ్జాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. వరంగల్‌లో మున్సిపల్, ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయం ఎందుకు లేదని ప్రశ్నించారు. వరంగల్ స్మార్ట్ సిటీ



పథకంలో పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని ఆజ్ఞాపించారు. స్మార్ట్ సిటీ పథకంలో ఇంకా నిధులు అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## తుపానుతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలి..

మొదటి పేజీ తరువాయి

పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని తీర ప్రాంత గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగు నీటికి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. నష్టపోయిన ప్రాంతాలను ఉన్న మత్స్యకార గ్రామాల్లో పరిస్థితులపై ఎప్పటికప్పుడు నివేదికలు పంపాలని ఆదేశించారు. ఈ క్రమంలో కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఆర్ఓ, ఆర్డీవోలు, పద ప్రాజెక్ట్ డైరెక్టర్, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ, వ్యవసాయ, విద్యుత్ శాఖలతోపాటు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తుపాను అనంతర పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. కాకినాడ జిల్లా పరిధిలో మొంథా తుపాను ప్రభావంతో జరిగిన నష్టం వివరాలపై ఆరా తీశారు. పిఠాపురం నియోజకవర్గంలో ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తుపాను అనంతరం తీసుకుంటున్న ఉపశమన చర్యలు, అన్ని, పంట నష్టం అంచనాలపై దిశా నిర్దేశం చేశారు. కాకినాడ జిల్లా పరిధిలో మొత్తం 21 మండలాలు, ఏడు మున్సిపాలిటీలు ప్రభావితం అయినట్లు కలెక్టర్ షాన్ మోహన్ వివరించారు. మొత్తం 61 ఇళ్లు దెబ్బ తినగా, 41,932 కుటుంబాలపై మొంథా ప్రభావం చూపినట్లు తెలిపారు. అందులో 27,624 మత్స్యకార, 313 చేనేత కుటుంబాలు ఉన్నట్లు చెప్పారు. 21,711 హెక్టార్లలో పంటకు నష్టం వాటిల్లిందని, 668 ఎకరాల్లో అరటి, బొప్పాయి తదితర ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని వివరించారు. మొత్తం 33,596 మంది రైతులు తుపాను కారణంగా నష్టపోయినట్లు తెలిపారు. విద్యుత్ పరికరాలు, రోడ్లు కూడా పెద్ద ఎత్తున దెబ్బతిన్నట్లు వివరించారు. ఒక్క పిఠాపురం నియోజకవర్గంలోనే వరి, ఉద్యాన పంటలు కలిపి 2,500 మంది రైతులు పంటలు నష్టపోయినట్లు చెప్పారు. అంతటా ఉపశమన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. పంట చేతికి వచ్చే



సమయానికి తుపాను బారినపడిందని అన్నారు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికి రాకుండా పోయిందన్నారు. తుపాను కారణంగా నష్టపోయిన ప్రతి రైతుకీ ప్రభుత్వం నుంచి పరిహారం అందాలని సూచించారు. కష్టంలో ప్రభుత్వం మాకు తోడుందని రైతు సంతృప్తి చెందేలా యంత్రాంగం చర్యలు ఉండాలని ఆదేశించారు. ముఖ్యంగా పంటనష్టం అంచనాలు రూపొందించే సమయంలో రైతుల పక్షాన నిజంది పక్కాగా నివేదికలు రూపొందించాలన్నారు. దీంతోపాటు అన్ని నష్టం వివరాలు కూడా రూపొందించాలన్నారు. దెబ్బ తిన్న ఇళ్లకు తక్షణ పరిహారం చెల్లించే ఏర్పాటు చేయాలని సూచించారు. తుపాను అనంతరం గ్రామాల్లో పట్టణ ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. గ్రామాల వారీగా పారిశుద్ధ్య కార్యక్రమాలు ఎంత వరకు వచ్చాయో ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలన్నారు. ఎంత మేర రోడ్లు దెబ్బతిన్నాయో గుర్తించి,పక్కాగా దెబ్బ తిన్న చోట వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు.

#### తీర ప్రాంతం మొత్తం తాత్కాలిక రాళ్ల

#### గోడ నిర్మాణానికి చర్యలు

" ఉప్పాడ తీర ప్రాంతంలోని సుబ్బంపేట వద్ద సముద్ర కోత నుంచి రక్షణకు రాళ్లతో తాత్కాలిక రక్షణ గోడ ఏర్పాటు చేశాం. ఇది సముద్రపు కోతను నిలువరించగలిగింది. మిగిలిన తీర ప్రాంత గ్రామాలకు కూడా ఈ రాళ్ల గోడ నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటాం. శాశ్వత రక్షణ గోడ నిర్మాణం పూర్తయ్యే వరకు ఇది తీర ప్రాంత గ్రామాలకు రక్షణ కల్పిస్తుంది. తీర ప్రాంత గ్రామాల రక్షణకి ప్రత్యేక ప్రణాళిక చేపట్టాలి" అని పవన్ కళ్యాణ్ అన్నారు.

పిఠాపురం నియోజక వర్గంలో పరిస్థితులపై సమీక్ష

తుపాను అనంతరం పిఠాపురం నియోజకవర్గంలో పరిస్థితులపై పవన్ కళ్యాణ్ సమీక్షించారు. కోతకు గురవుతున్న ఉప్పాడ, మూలపేట, కోనపాపపేట, అమీనాబాద్, సుబ్బంపేటల్లో పరిస్థితులు ఎలా ఉన్నాయని అధికారుల ద్వారా తెలుసుకున్నారు. 'మొంథా తుపాను పిఠాపురం నియోజక వర్గం మొత్తం ప్రభావం చూపింది.. తుపాను అనంతరం కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాలు నీట మునిగినట్లు సమాచారం వచ్చింది. పిఠాపురం పట్టణం పరిధిలోని కరిబేసాకు పేట ప్రాంతం వద్ద పల్లపు ప్రాంతాల్లో వర్షం నీరు ఇంకా నిలిచి ఉన్నట్లు తెలిసింది. ఆ నీటిని తక్షణం బయటకి పంపే ప్రయత్నం చేయాలి. దోమలు పెరిగి, వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి. అంటు వ్యాధులు వ్యాపించే అవకాశాలు ఉన్న చోట వైద్య శాఖ అప్రమత్తం చేయాలి. ఏలేరు కాలువ గొర్రెకండి గట్టు వద్ద కొంత బలహీనంగా ఉన్నట్లు తెలిసింది. ముంపు ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన కాలువ గట్లు పటిష్టపరచండి. తుపాను కారణంగా మల్లవరం ప్రాంతంలో పత్తి పంటకు నష్టం వాటిల్లింది. పత్తి పంట నష్టంపై తక్షణం అంచనాలు రూపొందించి వారికి న్యాయం జరిగేలా చూడాల'ని అధికార యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు.

## పాకిస్థాన్ స్టాక్ మార్కెట్‌లో అమ్మకాల సునామీ

1,600 పాయింట్లకు పైగా పతనమైన కేఎస్ఈ-100 సూచీ

రాజకీయ అనిశ్చితి, కంపెనీల పేలవ ఫలితాలే కారణం

బ్యాంకింగ్, సిమెంట్, ఎనర్జీ రంగాల షేర్లలో భారీ అమ్మకాలు

ఆర్థిక, రాజకీయ అనిశ్చితితో పెట్టుబడిదారుల ఆందోళన

జర్నలిస్టులకు పాకిస్థాన్ అత్యంత ప్రమాదకరంగా మారిందని నివేదిక

పాకిస్థాన్ స్టాక్ మార్కెట్ శుక్రవారం కుప్పకూలింది. దేశంలో నెలకొన్న రాజకీయ, ఆర్థిక అనిశ్చితి తోడు, తాలిబన్లతో ఉద్రిక్తతలు పెరగడంతో పెట్టుబడిదారులు అమ్మకాలకు తెగబడ్డారు. ఫలితంగా, బెంచ్‌మార్క్ సూచీ కేఎస్ఈ-100 ఏకంగా 1,600 పాయింట్లకు పైగా నష్టపోయింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి సూచీ 158,465 వద్ద స్థిరపడింది. మార్కెట్ పతనానికి ప్రధానంగా రెండు కారణాలు ఉన్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబన్లతో పాకిస్థాన్ సంబంధాలు క్షీణించడంపై ఆందోళనలు, దేశంలోని ప్రధాన కంపెనీలు అంచనాలను అందుకోలేక బలహీనమైన ఆర్థిక ఫలితాలు ప్రకటించడం ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీంతో బ్యాంకింగ్, సిమెంట్, ఎనర్జీ వంటి కీలక రంగాల్లో భారీగా అమ్మకాల ఒత్తిడి కనిపించింది. ట్రేడింగ్ సెషన్‌లో మొత్తం 340 కంపెనీల షేర్లు ట్రేడ్ అవ్వగా, వాటిలో 233 కంపెనీలు నష్టాల్లో ముగిశాయి. కేవలం 93 కంపెనీలు మాత్రమే లాభపడగా, 14 కంపెనీల షేర్లలో ఎలాంటి మార్పు లేదు. లక్కీ సిమెంట్, యునైటెడ్ బ్యాంక్ లిమిటెడ్, ఎంసీబీ బ్యాంక్ వంటి బ్లూ-చిప్ స్టాక్స్ మార్కెట్‌ను కిందికి లాగగా, మంచి





త్రైమాసిక లాభాలు ప్రకటించిన నేషనల్ బ్యాంక్ ఆఫ్ పాకిస్థాన్ మాత్రం కొంతమేర మద్దతునిచ్చింది. మొత్తం టర్నోవర్ 951 మిలియన్ షేర్లకు పడిపోయి, వాటి విలువ రూ.41.3 బిలియన్లుగా నమోదైంది. ప్రస్తుతం దేశంలో సానుకూల ఆర్థిక సంకేతాలు లేకపోవడం, రాజకీయ అస్థిరత కొనసాగుతుండటంతో కొత్త పెట్టుబడులు పెట్టేందుకు ఇన్వెస్టర్లు వెనుకాడుతున్నారని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రభుత్వం అంచనాలు విధానపరమైన స్థిరత్వం తీసుకువచ్చి, మార్కెట్‌లో నమ్మకాన్ని పునరుద్ధరించాలని సూచిస్తున్నారు. స్పష్టమైన ఆర్థిక దిశానిర్దేశం వెలువడేంత వరకు మార్కెట్‌లో ఈ ఒడుదొడుకులు కొనసాగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ఇదిలా ఉండగా, పాకిస్థాన్‌లో జర్నలిస్టులపై దాడులు 2025లో సుమారు 60 శాతం పెరిగాయని, దేశ రాజధాని ఇస్లామాబాద్, పంజాబ్ ప్రావిన్స్ వారికి అత్యంత ప్రమాదకరమైన ప్రాంతాలుగా మారాయని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం గళంఎత్తుదాం

### తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ నీరుడి స్వామి



**అక్షర విజేత గజ్వేల్ :** జనాభా దామాషా ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్ సాధన కోసం గళం ఎత్తుదామని తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ నీరుడి స్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టసభలో బిల్లు ప్రవేశపెట్టి రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం సాధన కోసం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ హైదరాబాద్ లో నవంబర్ 1 తేదీన తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోదండరాం సదస్సును నిర్వహిస్తున్నారు. బీసీలకు రిజర్వేషన్ల ఉద్యమం మరింత ఉధృతం చేసేదందుకు తెలంగాణ జన సమితి పార్టీ మరో ఉద్యమానికి నాంది పలుకుతుందన్నారు. తెలంగాణ కోసం ప్రొఫెసర్ కోదండరాం ముందుండి తెలంగాణ ఉద్యమాన్ని ఏకతాటిగాఎలా చేశారో అలాగే బీసీ ఉద్యమాన్ని కూడా ముందుండి నడిపిస్తారు.తెలంగాణ జన సమితి నాయకులు విద్యార్థులు బీసీలు నాయకులు బీసీ 42 శాతం రిజర్వేషన్ సదస్సు కోసం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలని నీరుడి స్వామి పిలుపునిచ్చారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన కోట్ పల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కోట్ పల్లి మండల పరిధిలోని జిన్నారం గ్రామానికి చెందిన నర్సాపురం బిచ్చియ్య చనిపోవడం తో వారి కుటుంబ సభ్యులులకు బీఆర్ఎస్ పార్టీ కోట్ పల్లి మండల పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్ 5వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా సుందర్ అనిల్ మాట్లాడుతూ, జిన్నారం గ్రామానికి చెందిన నర్సాపురం బుచ్చయ్య చనిపోవడం బాధాకరమని అన్నారు. బుచ్చయ్య ఆత్మకు శాంతి కలగాలని, భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు యు ప్రభాకర్,మండల్ జనరల్ సెక్రెటరీ హుస్సేన్, వీరేశం, ఫెరోజ్, అనిల్, శ్రీశైలం, నరేంద్రయ్య, బందయ్య, హాశం,రమేష్, శ్రీను,రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఇందల్వాయి తహసీల్దార్ కార్యాలయం తనిఖీ చేసిన కలెక్టర్

### భూభారతి, ఎస్.ఐ.ఆర్ అమలు తీరు పరిశీలన





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** భూభారతి పెండింగ్ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. శుక్రవారం ఆయన ఇందల్వాయి తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసిల్దార్, ఇతర సిబ్బందితో భూభారతి, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పూర్వ ప్రక్రియ అమలుపై సమీక్ష జరిపారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలని ఆదేశించారు. దరఖాస్తులు తిరస్కరణ అయితే, అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలన జరపాలని, వెంటవెంటనే నోటీసులు జారీ చేస్తూ, క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ నిర్వహించాలని అన్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఆర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పూర్వ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఆయా కేటగిరీల వారీగా మ్యాపింగ్ నిర్వహిస్తున్న విధానాన్ని పరిశీలించి, బీ ఎల్ ఓ సూపర్వైజర్లు, బీ ఎల్ ఓ లకు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ వెంకట్ రావు ఉన్నారు.

# పలు వివాహ శుభకార్యాల్లో పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మాక్లూర్ మండలంలోని మామిడి పల్లి లోగల వంజరి కల్యాణ మండపంలో తమ సిబ్బంది వినయ్ వివాహానికి హాజరై, నూతన దంపతును ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.అలాగే డిచ్ పల్లి మండల కేంద్రంలో కె ఎన్ ఆర్ గార్డెన్ లో కేసారం గ్రామానికి చెందిన తూర్పు సాయరెడ్డి కూతురు వివాహానికి హాజరై, నూతన దంపతులను ఆశీర్వదించి, నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన దాంపత్యం సుఖ సంతోషాలతో కొనసాగాలని ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట ఎ ఎం సి చైర్మన్ ముప్పా గంగారెడ్డి, మునిపల్లి సాయరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, నిజామాబాద్ రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్, రవి, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# డిసిసి అధ్యక్ష పదవి అర్థ సుధాకర్ రెడ్డికే ఇవ్వాలి

### పిలిస్తే పలికే నాయకుడు అర్థ సుధాకర్ రెడ్డి

### వికారాబాద్ జిల్లా ఏర్పాటు కోసం కృషిచేసిన నాయకుడు అర్థ సుధాకర్ రెడ్డి

### ఎన్ని ఆఫర్లు వచ్చిన పార్టీ మారని నాయకుడు

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని సమర్థవంతంగా నిర్వహించే సత్తా ఉన్న నాయకుడు

### వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ సంగని జంగన్న



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని అర్థ సుధాకర్ రెడ్డికే కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ సంగని జంగన్న అన్నారు. శుక్రవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని దన్నారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ సంగని జంగన్న అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం కృషిచేసిన మహెూన్నత వ్యక్తి అర్ధ సుధాకర్ రెడ్డి అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పిలిస్తే పలికే నాయకుడు అర్థ సుధాకర్ రెడ్డి అని కొనియాడారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీని విడవకుండా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగిన నాయకుడని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎన్ని ఆఫర్లు వచ్చినా పార్టీ మారని మహెూన్నత వ్యక్తి అని కొనియాడారు.వికారాబాద్ పట్టణంలో సుధాకర్ రెడ్డి వల్లనే కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ఎక్కువగా ఉందని అన్నారు. వికారాబాద్ ఎమ్మెల్యే, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపు కోసం కృషి చేసిన అర్థ సుధాకర్ రెడ్డికి వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని అన్నారు. వికారాబాద్ ఎమ్మెల్యే, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు అత్యంత సన్నిహితుడు అని అన్నారు. డిసిసి అధ్యక్ష పదవిని సమర్థవంతంగా నిర్వహించే సత్తా ఉన్న నాయకుడు అర్థ సుధాకర్ రెడ్డి అని కొనియాడారు. ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండే నాయకుడని, కాంగ్రెస్ కార్యకర్తకు కష్టం వస్తే అండగా ఉండే నాయకుడు అర్థ సుధాకర్ రెడ్డి అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం వికారాబాద్ జిల్లా ఏర్పాటు గురించి కృషిచేసిన నాయకుడని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా కొనసాగుతున్న అర్ద సుధాకర్ రెడ్డికి డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలని జంగన్న అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఎన్నో కేసులను తమ మీద వేసుకొని ఉద్యమాన్ని ముందుకు నడిపించిన నాయకుడని అన్నారు. అలాంటి నాయకునికి కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ సంగని జంగన్న అన్నారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వ పరంగా కొనుగోలు చేస్తున్నాం









### కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సందర్భంగా ఎమ్మెల్యే, కలెక్టర్ వెల్లడి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** అకాల వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లిస్తూ ప్రభుత్వంపరంగా కొనుగోలు చేస్తున్నామని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి సేకరిస్తున్న తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందల్వాయి మండలం గన్నారం గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలించారు. తుపాను ప్రభావం వల్ల కురిసిన వర్షానికి తడిసిన ధాన్యం నిల్వలను పరిశీలించారు. తడిసిన ధాన్యం తరలింపులో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, వాటి తరలింపు, రైతులకు బిల్లుల చెల్లింపులు తదితర వివరాల గురించి ఆరా తీశారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చిన రైతులను కలిసి కొనుగోలు కేంద్రాల వద్ద నెలకొని ఉన్న పరిస్థితి, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ధాన్యాన్ని మిల్లులకు తరలించే వివరాలతో కూడిన ట్రక్ షీట్ రిపోర్ట్ ను పరిశీలించారు. తడిసిన ధాన్యం విషయమై ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని, ప్రభుత్వం కల్పించిన వెసులుబాటు మేరకు తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయడం జరుగుతోందని ఈ సందర్భంగా రైతులకు భరోసా కల్పించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందుగా తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో 10,500 మెట్రిక్ టన్నుల ధాన్యం ఆకాల వర్షానికి తడిసినట్టు అంచనా వేశామని ఎమ్మెల్యే భూపతి రెడ్డి తెలిపారు. ప్రభుత్వం ముందస్తుగానే అప్రమత్తతతో కూడిన చర్యలు చేపట్టిన ఫలితంగా చాలా వరకు నష్టాన్ని నివారించగలిగిందని అన్నారు. అయినప్పటికీ అక్కడక్కడా ఆరబెట్టిన ధాన్యం నిల్వలు అకాల వర్షానికి తడిసాయని, వీటిని ప్రభుత్వమే కనీస మద్దతు ధర చెల్లిస్తూ సేకరిస్తోందని తెలిపారు. రైతులకు నష్టం వాటిల్లకుండా ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని భరోసా కల్పించారు. అధికారులు అందరూ పరస్పర సమన్వయంతో కొనుగోలు కేంద్రాలను సజావుగా నిర్వహించేలా సమిష్టిగా కృషి చేస్తున్నారని, కేంద్రాలలో అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఫలితంగా ఇప్పటికే లక్షన్నర మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తయ్యిందని తెలిపారు. కాగా, అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా కాపాడుకునేందుకు రైతులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు టార్పాలిన్ లు పంపిణీ చేశారు. వీరి వెంట నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, డీసీఓ శ్రీనివాస్, సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సొసైటీ చైర్మన్ గోపి, తహశీల్దార్ వెంకట్ రావు, ఎంపిడీఓ అనంత్ రావు, స్థానిక అధికారులు, రైతులు ఉన్నారు. కాగా, గన్నారం శివారులో నిర్మాణ దశలో నిలిచిపోయిన డబుల్ బెడ్రూం ఇళ్ల సముదాయాలను ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారులకు వీటిని యధాస్థితిలో కేటాయిస్తూ, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరయ్యే నిధులతో నిర్మాణాలు పూర్తి చేయించాలని అధికారులకు సూచించారు.

# దేశ సమగ్రత దేశ ఐక్యత కోసం పోరాడిన గొప్ప వ్యక్తి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్









### దేశ ఐక్యత తెలిపే దిశగా మానసిక, దివ్యాంగ విద్యార్థుల ర్యాలీ

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** దేశ సమగ్రత దేశ ఐక్యత కోసం కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరు ఐక్యతగా ఉండాలని పోరాడిన గొప్ప వ్యక్తి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని వారు తెలిపారు. శుక్రవారం ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాల ఆధ్వర్యంలో స్నేహ సొసైటీ పాఠశాల దివ్యాంగ విద్యార్థులు పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి దేశ ఐక్యతను చాటి చెప్పే విధంగా ఐక్యమత్యమే మహాబలం, హమ్ సబ్ ఏక్ హై, యునైటెడ్ వి స్టాండ్, మేరా భారత్ మహాన్ అనే నినాదాలతో దేశ ఐక్యతను పురవీధుల గుండా సాగుతూ చాటి చెప్పారు. ఈ ర్యాలీ అనంతరం స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాలలో ఏర్పాటుచేసిన దేశ ఐక్యత ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్నేహ సొసైటీ, కార్యదర్శి ఎస్ సిద్దయ్య, అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ జ్యోతి, మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సి పాల్ రాజేశ్వరి మాట్లాడుతూ శాంతి, అహింస అనే నినాదంతో జాతిపిత మహాత్మాగాంధీ స్వాతంత్రం కోసం పోరాడడం జరిగిందన్నారు. అయితే స్వాతంత్ర్య అనంతరం వివిధ సంస్థానాదిశుల పాలనలో ఉన్న రాష్ట్రాలను, ఈశాన్య భారతంలో భాగమైన కొన్ని రాష్ట్రాలను, నైజాం పాలనలో ఉన్న హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రాలను భారత యూనియన్ లో కలిపారు. దేశ సమగ్రత దేశ ఐక్యత కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరు ఐక్యతగా ఉండాలని పోరాడిన గొప్ప వ్యక్తి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని వారు తెలిపారు. అలాగే ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వ్యవసాయ రైతాంగం దీనస్థితిలో ఉన్న వారికి సైతం వెన్నుదన్నుగా ఉండి పోరాడడం వల్ల అన్నదాతలు సర్దార్ వల్లభాయ్ పటేల్ గా పిలవడం జరిగిందని తెలిపారు. అయితే సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను 2014 నుండి నిర్వహిస్తున్నప్పటికీ ఈ సంవత్సరం మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆదేశానుసారం ప్రతి ఒక్కరికి దేశ సమైక్యత సౌభాతృత్వం మానసిక దివ్యాంగులే కాకుండా ప్రతి ఒక్కరికి తెలియపరిచే దిశగా వచ్చిన ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ కులమాతాలకతీతంగా కలిసి ఉన్నప్పుడే దేశ ఐక్యత ఇతర దేశాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య, అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన ఐక్యత పరుగు

### గెలుపు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన రేవల్లి ఎస్సై రజిత

### సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా కార్యక్రమం



**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లి :** వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం నిర్వహించిన ఐక్యత పరుగు కార్యక్రమం విజయవంతంగా జరిగింది. అనంతరం గెలుపు పొందిన విద్యార్థులు మొదటి బహుమతి రహీం ప్రభుత్వ పాఠశాల టెన్త్ క్లాస్, రెండవ బహుమతి కీర్తన సిక్స్త్ క్లాస్ నాగపూర్ స్వామి వివేకానంద ప్రైవేట్ పాఠశాల, మూడవ బహుమతి చందు ఎయిత్ క్లాస్ రేవల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రేవల్లి ఎస్సై రజిత బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోని ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, ప్రభుత్వ జడ్.పి.హెచ్.ఎస్ హెడ్మాస్టర్ ప్రసాద్, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు, ప్రవేట్ ఉపాధ్యాయులు శ్యాము, నాగపూర్ ప్రతాపరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బండ రావిపాకుల మాజీ సర్పంచ్ నారాయణ, కారోబార్ రాజు, అదేవిధంగా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ నాయకులు అర్థ సుధాకర్ రెడ్డికి డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలి

### కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గట్టేపల్లి మహేందర్ వాల్మీకి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** సీనియర్ నాయకులు వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి కి వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గట్టేపల్లి మహేందర్ వాల్మీకి అన్నారు.శుక్రవారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గట్టేపల్లి మహేందర్ వాల్మీకి అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ,అర్ధ సుధాకర్ రెడ్డి గత 20 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి అనేక సేవలు చేశారని, వికారాబాద్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా మారడానికి ఆయన పాత్ర ఎంతో ఉందని అన్నారు. గత ఎన్నికల్లో శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్ గెలుపులో కీలకపాత్ర వహించారని తెలిపారు. రాబోయే రోజుల్లో వికారాబాద్ లో కాంగ్రెస్ పార్టీ ఇంకా బలోపేతం కావాలంటే వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్ష పదవిని సీనియర్ నాయకులు అర్థ సుధాకర్ రెడ్డికి ఇవ్వాలని కోరారు.౦

# సర్కార్ ఆస్పత్రిలో వసతులు కరువు

**గర్భిణులకు తప్పని తిప్పలు.**

**ప్రభుత్వాసుసుపత్రిలో కనీస వసతులు కరువయ్యాయి.**

**ఐక్యవేదిక సతీష్ యాదవ్.**

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి ప్రసూతి ప్రభుత్వాసుసుపత్రిలో కనీస వసతులు కరువయ్యాయి. జిల్లాలో టెస్టులు ఐ సి యు లేక ఇతర వ్యాధులకు సంబంధించిన బ్లడ్ టెస్ట్ రిపోర్ట్ రావడానికి వారం రోజులు ఎదురుచూడాల్సిన దుస్థితి నెలకొంది. అది చేస్తున్నాం.. ఇది చేస్తున్నాం.. అభివృద్ధి అంతా మేమే చేస్తున్నాం. ప్రభుత్వాసుపత్రుల్లో కార్పొరేట్ వైద్య సేవలందిస్తున్నాం.. ఇవీ నాయకులు ఇచ్చే ప్రసంగాలు.. కానీ క్షేత్రస్థాయిలో చూస్తే సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఇక గర్భిణులకు చికిత్స కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చేసేది లేక కొందరు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో టీ హబ్ ఎలుకలు కొరికి పని చెయ్యని బయో కెమిస్ట్రీ థైరాయిడ్ మిషన్ల ఉన్నాయని ఐక్యవేదిక సతీష్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు ప్రజలు 60 టెస్టుకు దూరం అవుతున్నారని ప్రభుత్వ ఆసుపత్రిలో నిత్యం వందల మంది చికిత్స కోసం క్యూ కడుతున్నారు. వనపర్తి జిల్లాలో మండలాల వారీగా పీహెచ్‌సీలు ఉన్నపటికీ అక్కడ సరిగా బెడ్స్, సౌకర్యాలు లేవని చాల వరకు కేసులు మండల కేంద్రాల నుంచి జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నారు. తీరా ఇక్కడికి వస్తే అదే పరిస్థితి ఎదురవుతుంది.

**వనపర్తి జిల్లాలో గర్భిణులకు తిప్పలు**

ప్రసూతి కోసం హాస్పిటల్‌కు వస్తున్నారు. దాదాపు రోజుకు 20 నుంచి 30 వరకు డెలివరీలు అయ్యే ఈ హాస్పిటల్ గర్భిణులతో నిండిపోతుంది. ఉండేందుకు వారికి వసతులు లేకుండాపోయాయి.



వార్డులలో బెడ్స్ ఉన్న వాటి పైకి బెడ్ కొన్ని గదుల్లో బాత్రూంలో నీళు రాకపోవడంతో గంటల తరబడి నీటి కోసం ఎదురు చూడాల్సి వస్తుంది. రాత్రి దోమల బెడద, ఫ్యాన్లు సరిగా పనిచేయకపోవడంలో జాగారం చేయాల్సి వస్తుందని గర్భిణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ప్రభుత్వాసుపత్రిలో వసతులు మెరుగుపరిచి టి హబ్ ఉపయోగాలకు తీసుకురావాలని అఖిలపక్ష ఐక్యవేదిక సతీష్ యాదవ్ తదితరులు డిమాండ్ చేశారు

## రైతాంగానికి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి....



**అక్షర విజేత దేవరకొండ రూరల్ :** దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ నల్గొండ జిల్లా వ్యాప్తంగా మెంథా తుపానుతో రైతులకు తీవ్ర నష్టం జరిగింది అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి, లేదంటే ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ తుపాన్ ఊహించలేనిది, రైతులకు జరిగిన నష్టం మాటల్లో చెప్పలేనిది అని ఆయన అన్నారు.ధాన్యం తడిసిపోవడం, పంటలు నేలరాలిపోవడం, వరదల్లో కొట్టుకుపోవడం చూసి రైతులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు అని ఆయన పేర్కొన్నారు.ఆరుగాలం శ్రమించి కోతకు సిద్ధమైన పంట నీటిపాలైందని, రైతుల కష్టం వృథా అయిందని పేర్కొన్నారు.రైతుల బాధ వర్ణనాతీతమని, వారిని మానవతా దృక్పథంతో ఆదుకోవాలి అని ప్రభుత్వాన్ని కోరారు. యూరియా, విత్తనాలు దొరకక, రైతు భరోసా ఆలస్యమై, ఇప్పటికే రైతులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను నిజంగా ప్రేమిస్తే, వెంటనే నష్టపరిహారం రైతుల అకౌంట్లలో జమ చేయాలి అని డిమాండ్ చేశారు.మెంథా తుపాను రైతులకు కన్నీరు మిగిల్చిందని, వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## బాలల సంరక్షణ కమిటీ ఎన్నిక (వీసీపీసీ)



**అక్షర విజేత నారాయణ పేట జిల్లా/ ఊట్కూర్ :** ఊట్కూరు మండల కేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయతీ దగ్గర విజన్ ఎన్ జీ ఓ జిల్లా కో ఆర్డినేటర్ చాపలి రవికుమార్ మరియు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాలల సంరక్షణ కమిటీనీ ఏర్పాటు చేయడం జరిగింది.18 సంవత్సరాలు నిండని అమ్మాయిలకు 21 సంవత్సరాలు నిండని అబ్బాయిలకు వివాహాలు చేయరాదని తెలిపారు. బాల్య వివాహాలు లేని ఊట్కూరును చేయడంలో అందరూ సహకరించాలని కోరారు.పంచాయితీ సెక్రటరీ మాట్లాడుతూ బాలల హక్కుల సంరక్షణకు అందరూ సహకరించాలని, ఎక్కడ బాల్య వివాహం జరిగిన వారి దృష్టికి తీసుకొనివస్తే చట్టరీత్యా శిక్ష పడేలా చేస్తానని చెప్పారు.బాల్య వివాహాలు నిర్మూలనకై సమాజంలో అందరూ భాగస్వాములు కావాలని జీపీస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్ తెలిపారు.బాలల సంరక్షణ కమిటీ చైర్మన్ గా పంచాయితీ సెక్రటరీ శ్రీనివాస్, కన్వీనర్ గా జయ ( అంగన్వాడీ టిచర్), పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, పోలీసు సిబ్బంది తదితరులు సభ్యులు గ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజన్ సంస్థ స్టాఫ్ శైలజ, గోవర్ధన్, కిరణ్ పంచాయితీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి హరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**అక్షర విజేత వరంగల్ బ్యూరో :** పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం రోజున గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ మొగిలిచెర్ల గ్రామంలో ఇటీవల మృతి చెందిన కీ:శే అమ్మ కుమారస్వామి కుటుంబాన్ని జిల్లా ఉపాధ్యక్షుడు కొండేటి కొమురి రెడ్డి 15వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెంట్ కార్పొరేటర్ ఎలగొండ ప్రవీణ్ కుటుంబానికి 100 కేజీ ల (ఒక క్వింటాలు) బియ్యం ను సహాయముగా అందించి ఆ కుటుంబాన్నీ పరామర్శి%శీ%చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మొగిలిచర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెజ్జలా కుమారస్వామి 15 వ డివిజన్ జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కటకం సురేందర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రు కుమారస్వామి ఏకవీర దేవాలయ చైర్మన్ పోతరాజు చేరాలు నాయకులు బెజ్జల రంజిత్ ఇంద మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## దేశ ఐక్యతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తి

**మాజీ ఎమ్మెల్యే కే.ఎస్. రత్నం**




**అక్షర విజేత, చేవెళ్ల :** సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలో చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంతరెడ్డి ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం రావడం జరిగింది. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ దేశ సమైక్యతకు సర్దార్ వల్లభభాయ్ పటేల్ సేవలు అపారమని. సర్దార్ పటేల్ 150వ జయంతి సందర్భంగా శుక్రవారం నగరంలో నిర్వహించిన రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. భాషా, మత, ప్రాంత తేడాలు లేకుండా అందరూ భారతీయులమనే భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు మండల అధ్యక్షుడు శ్రీకాంత్ వైభవరెడ్డి, నర్సింహా రెడ్డి, మున్నూరు శ్రీకాంత్, చంద్రశేఖర్ రెడ్డి, భయానంద్, మానయ్య, ఉమాశంకర్ రెడ్డి, నర్సింహా, గంగ్యాడ రమేష్, మహేందర్ గౌడ. ఆంజనేయులు గౌడ్ వెంకటరెడ్డి అత్తిలి మధుసూదన్ రెడ్డి చీర శ్రీనివాస్ యాదవ్ పేదోళ్ల కృష్ణ, పిసరి శ్రీకాంత్, పాల్గుట్ట బాలయ్య, ఆలూరు కృష్ణ, మల్గారి మధుకర్ రెడ్డి, అల్లాడ అభిషేక్ రెడ్డి, పాగా వెంకటేష్, చాకలి శ్రీనివాస్, జై సింహా రెడ్డి, పురషోతం రెడ్డి, దామోదర్ చారి,తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ సిబ్బందికి అగ్ని మాపక పరికరాలను వినియోగించుటపై శిక్షణ

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** తెలంగాణ రాష్ట్ర ఆర్టిసి వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో నందు ఫైర్ ఆఫీసర్ శ్రీ నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో డిపో సిబ్బందికి అగ్ని మాపక పరికరాలను ప్రమాద సమయములో వినియోగించుటపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో డిపో మేనేజర్ వెంకట నర్సప్ప, అసిస్టెంట్ మేనేజర్ రాజేష్, అసిస్టెంట్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, ట్రాఫిక్, గ్యారేజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఏకగ్రతకు ప్రతీక సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్,చేవెళ్ల యువ నాయకుడు డా. మల్గారి వైభవ్ రెడ్డి**



**అక్షర విజేత,చేవెళ్ల :** సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నగరంలోని హైదరగూడా పిల్లర్ నంబర్ 143 సమీపంలో ఉన్న సర్దార్ పటేల్ విగ్రహం వద్ద భారతీయ జనతా పార్టీ నేతలు ఘనంగా పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్, చేవెళ్ల యువ నాయకుడు డా. మల్గారి వైభవ్ రెడ్డిలు మాట్లాడుతూ.దేశ సమైక్యత, ఏకతకు ప్రతీకగా నిలిచిన సర్దార్ పటేల్ సేవలను స్మరించుకున్నారు. ఆయన చూపిన స్ఫూర్తిదాయక మార్గంలో నడుచుకుంటూ దేశ అభివృద్ధి, ఐక్యత కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్, సీనియర్ నేత మల్లారెడ్డి, తోకల శ్రీనివాస్, చేవెళ్ల యువ నాయకుడు డా. మల్గారి వైభవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్రాలు శుభకార్యానికి హాజరైన మాజీ ఉపసర్పంచ్ ..



**అక్షర విజేత దేవరకొండ రూరల్ :** దేవరకొండ నియోజకవర్గం తెలుగు పల్లి గ్రామంలో మాదనబోయిన కృష్ణయ్య కల్పన వారి కుమార్తెలు మౌనిక మహేశ్వరిలా నూతన పట్టు వస్త్రాలు తెలుగు పల్లి మాజీ ఉపసర్పంచ్ చాట్ల రాములు మరియు మాదనబోయిన వెంకటయ్య, నాదనబోయిన శ్రీనివాసు, మాదనమైన సత్యనారాయణ, జల్లెల్ల బక్కలయ్య పాల్గొని చిన్నారులను ఆశీర్వదించినారు.

## విజన్ సంస్థ సమక్షంలో గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ ( వీసీపీసీ) ఏర్పాటు



**అక్షర విజేత నారాయణ పేట జిల్లా/ నర్వ :** నర్వ మండలం రాజుపల్లి గ్రామంలో విజన్ ఆర్గనైజేషన్ సమక్షం లో గ్రామ కార్యదర్శి యాదగిరి చారి గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం ఏర్పాటుచేశారు.మండల పంచాయతీ అధికారి జె.రాఘువేంద్ర కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.బాల్య వివాహాలు జరగకుండా అడ్డుకోవాలని,కమిటీ కీలకం గా పనిచేయాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో విజన్ సంస్థ కమ్యూనిటీ మొబైలైజర్ చుక్క రమేశ్ మాట్లాడుతూ గ్రామం లో ఎటువంటి బాల్య వివాహలు జరగొద్దని వాటికి గల శిక్షలు చట్టాలు గూర్చి వివరించారు. ప్రతి ఒక్కరూ కమిటీ సమిష్టి సహకారంతో బాల్య వివాహ,బాల్య కార్మిక రహిత గ్రామం గా నిలపాలని కోరారు. సంస్థ జిల్లా లో చేపట్టే వివిధ కార్యక్రమాలు, సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, పంచాయతీ కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయురాలు,ఆశ వర్కర్ గ్రామ స్థాయి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సిబ్బందికి అగ్ని మాపక పరికరాలను వినియోగించుటపై శిక్షణ



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ అధికారులైన వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపోలో ఇబ్రహీంపట్నం ఫైర్ ఆఫీసర్ నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో డిపో సిబ్బందికి అగ్ని మాపక పరికరాలను ప్రమాద సమయములో వినియోగించుటపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ వెంకట నర్సప్ప, అసిస్టెంట్ మేనేజర్ రాజేష్, అసిస్టెంట్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, ట్రాఫిక్, గ్యారేజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అఖండ భారత్ ప్రధాత హోం మంత్రి స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్150వ జయంతి...




**అక్షర విజేత దేవరకొండ రూరల్ :** స్థానిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సేవాదనం నందు శుక్రవారం అఖండ భారత్ ప్రధాత, దేశ మొదటి హోం మంత్రి స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి కార్యదర్శి, కోశాధికారి అంకం చంద్రమౌళి, పంగనూరు లింగయ్య పూలమాల అలంకరించి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు, కార్యనిర్వాహక కార్యదర్శి ఆకులపల్లి ఐజాక్, మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, పడమటి శాంతకుమారి మాట్లాడుతూ నేటి అఖండ భారత్ నిర్మాణమునకు ముఖ్య కారకులు మన మొదటి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, సహ అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి వనం బుచ్చయ్య,కార్యవర్గ సభ్యులు జంపాల యాదగిరి, మునిని వీరయ్య, యస్ పెద్దులు, మునిని వీరయ్య, అలంపల్లి శ్రీనివాసులు, గోకికర్ ప్రభాకర్ తదితరులు పాలుగోని నివాళులు అర్పించారు.

## ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలి





**అక్షర విజేత మరిపెడ: ఎ** మరిపెడ మండలం ఐద్వా మండల కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి మండల కార్యదర్శి దొంతు మమత అధ్యక్షతన వహించగా ఈ సమావేశంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవిత ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అహర్నిశలు మహిళల కోసం పనిచేసే ఐద్వా సంఘాన్ని ఆదరించి సభ్యత్వం చేరాలని కవిత పిలుపునిచ్చారు. అదేవిధంగా ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని ప్రచారం చేస్తూ సభ్యత్వం చేర్పించడం జరిగింది అదేవిధంగా 42% బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం బీసీల పట్ల అనేక ఉద్యమలూ నిర్మించింది అని తెలియజేశారు . ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం భారత పార్లమెంటులో 9వా షెడ్యూల్లో చేర్చాలని ,రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఈ సమావేశంలో మండల కార్యదర్శి దొంతు మమత, మండల అధ్యక్షురాలు పుల్లూరు పద్మ, మండల కమిటీ సభ్యులు పాల్వా ఎల్లమ్మ, పాల్వాయి శైలజ, జిన్నా మాధవి బాణాల రాజమ్మ, అక్కెనపల్లి ఉష తదితరులు పాల్గొన్నారు.

## నేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ









**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** స్థానిక సూర్యపేట జిల్లా కేంద్రంలోని స్నేహ అనాధాశ్రమంలో కీర్తిశేషులు సట్టు లక్ష్మీ జ్ఞాపకార్థం అనాధలకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన జీవి మాట్లాడుతూ నేచర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగయ్య ఎన్నో సమాజ కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్నలను పొందుతున్నారు అన్నారు, ఎండాకాలం చలివేంద్రాలు, మజ్జిగ పంపిణీ,అన్నదానాలు, మహనీయుల జయంతులు, వర్ధన్తులు, కరోనా సమయంలో గుడ్ల పంపిణీ చేయడం,పారిశుద్ధ్య కార్మికులకు బియ్యం, కూరగాయలు పంపిణీ చేయడం. ఇలా... ఎన్నో కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళుతున్నారన్నారు. నాగయ్య ధనానికి పేదవారు కానీ, గుణానికి పేదవారు కాదు అన్నారు. ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేయడానికి వారికి దేవుడు మరింత శక్తి సామర్థ్యాలు కలగజేయాలని కోరుకుంటున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో నేచర్ ఫౌండేషన్ సభ్యులు సట్టు మహేశ్వరి, జ్యోతి, హరి ప్రసాద్, జీవన్ ప్రసాద్, చరణ్, మహేష్, దయారత్నం, శంకర్, సైదమ్మ, వీరయ్య,చంద్రశేఖర్ రెడ్డి, ఫరూక్, రవీందర్, లింగయ్య, హనుమాన్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి

## సత్యనారాయణ రావుకు ఘన నివాళులు అర్పించిన శశిధర్ రెడ్డి



**అక్షరవిజేత, పాపన్నపేట :** మాజీ మంత్రి-సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును హైదరాబాదులోని ఆయన నివాసంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి పరామర్శించారు. పితృవియోగం పొందిన హరీష్ రావు ను మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి శుక్రవారం కలిశారు. హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు చిత్రపటం వద్ద శశిధర్ రెడ్డి, వారి సతీమణి-కుమారులు సునీతా రెడ్డి, విశ్వరథ్ రెడ్డి, వశిష్ఠ రెడ్డి లు పుష్పగుచ్చాలు ఉంచి ఘన నివాళు లు అర్పించారు.

# నేడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలి

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు బండ విష్ణువర్ధన్ రెడ్డి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని శనివారం మధ్యాహ్నం ప్రారంభోత్సవం చేస్తామని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు బండ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మోమిన్ పెట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు బండ విష్ణువర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, మోమిన్పేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఉన్న రైతులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి వచ్చి విజయవంతం చేయాలని అన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా జిల్లా సహకారం అధికారి కే నాగరాజు, మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి హాజరవుతారని అన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉపాధ్యక్షులు రామచంద్ర రెడ్డి, పాలకవర్గ సభ్యులు హాజరవుతారని అన్నారు.

# రన్ ఫర్ యూనిటీ.. 2కే రన్



**అక్షర విజేత కృష్ణ :** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని ఏక్తా దివస్‌లో భాగంగా కృష్ణ మండలంలోని హిందూపూర్ గ్రామంలో నుంచి మండల కేంద్రం వరకు రన్ ఫర్ యూనిటీ పేరిట నిర్వహించిన 2కే రన్‌ను కృష్ణ ఎస్ ఐ ఎస్ యం నవీద్ ప్రారంభించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ సమగ్రతకు నిలువెత్తు రూపమన్నారు. స్వతంత్ర భారతదేశ నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు.ఐక్యమత్యమే మహా బలమన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై తగిన శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు

# సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి సందర్బంగా చిగురుమామిడి పోలీసుల ఆధ్వర్యంలో ఐక్యతా యాత్ర





**అక్షర విజేత: చిగురుమామిడి :** సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా చిగురుమామిడి మండల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఐక్యతా యాత్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించబడిందన్నార.ఈ కార్యక్రమంలో బొమ్మనపల్లి గ్రామంలోని విస్డం హై స్కూల్ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. సుమారు 350 మంది విద్యార్థులు ఐక్యత, జాతీయ ఏకత అనే సందేశాలతో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు చిగురుమామిడి పోలీస్ అధికారులు తెలిపారు. జాతీయ భద్రత, చట్టసూక్షణ, ప్రజా అవగాహన, ఐక్యత అనే విలువలను ప్రతిబింబించే ఈ కార్యక్రమం స్థానిక ప్రజలలో విశేష స్పందనను కలిగించింది

# మేరా యువ భారత్ ఖమ్మం శ్రీ సాయి గణేష్ యూత్ క్లబ్

## ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్



**అక్షర విజేత ఖమ్మం :** శనివారం బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ యువకులకు దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో మరియు యువతిలకు కేజీవీబీ గ్రౌండ్ లో నిర్వహించుచున్నట్లు శ్రీ సాయి గణేశా యూత్ క్లబ్ ప్రెసిడెంట్ కడారి ఉష ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో నేలకొండపల్లి మండలం మరియు తిరుమలాయపాలెం మండలం నుంచి కూడా పాల్గొనవచ్చని తెలియజేశారు. ఈ నెల అనగా నవంబర్ 1 మరియు 2 వ తారీకు లలో ఏర్పాటు చేయడం జరుగుతుంది అబ్బాయిలకు మూడు రకాల పోటీలు కబడ్డీ, షటిల్ , రన్నింగ్ అమ్మాయిలకు మూడు రకాల పోటీలు టగ్ ఆఫ్ వార్ , షటిల్ , రన్నింగ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు ట్రోఫీస్ , మెడల్ సర్టిఫికెట్స్ ఇవ్వబడతాయి గెలుపొందిన విజేతలు జిల్లాస్థాయిలో జరగబోయే క్రీడా పోటీల్లో పాల్గొనాలి బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ లో పాల్గొనే యువతీ యువకులు కావలసినవి 18 సంవత్సరాల నుండి 29 సంవత్సరాలలోపు వయసు ఉండాలి వారి ఆధార్ కార్డు జిరాక్స్ తప్పనిసరిగా తీసుకురావాలి రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి వివరాలకు సంప్రదించగలరు 7659934007.

# చేవెళ్ల కార్మికులందరూ హక్కుల కోసం పోరాటాలకు సిద్ధంగా ఉండాలి

## చేవెళ్లలో ఘనంగా ఏఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి

**అక్షర విజేత, చేవెళ్ల :** ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గ కేంద్రంలోని భూపారాట కేంద్రంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు కె రామస్వామి హాజరై ఏఐటియుసి జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31 వ తేదీన భారతదేశంలో ఏర్పడిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి అని తెలిపారు భారతదేశంలో ఆ రోజుల్లో కంపెనీలలో 10 గంటల పని గంటల విధానం అమలులో ఉండేది అని బాంబేలో నూలు పరిశ్రమలో వేలాదిమంది కార్మికులు చాలీచాలని జీతాలతో అధిక పనిగంటలతో శ్రమ దోపిడీకి గురి అవుతున్న తరుణంలో 1917 వ సంవత్సరంలో రష్యాలో జరిగిన విప్లవము భారతదేశంలో దాని ప్రభావం పడింది రష్యా విప్లవ స్ఫూర్తితో భారతదేశంలో కార్మికులు రైతులు కర్షకులు సంఘటితమై ఒక కార్మిక సంఘంగా ఏర్పడాలి అని లాలా లజపతిరాయ్ అధ్యక్షతన



1920 అక్టోబర్ 31 వ తేదీన ముంబైలో ఏఐటియుసి కార్మిక సంఘం ఏర్పడిందని ఒకపక్క స్వాతంత్ర పోరాటంలో కార్మిక వర్గం పాలుపంచుకుంటూ కార్మిక హక్కులకు సాధనకై పోరాటం చేస్తూ స్వాతంత్రం రాక పూర్వమే 44 రకాల కార్మిక చట్టాలను సాధించడం జరిగిందని ఎనిమిది గంటల పని విధానము సాధించడం జరిగిందని పేర్కొన్నారు దేశంలో 106 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన కార్మిక సంఘం ఏదైనా ఉంది అంటే అది ఒక్క ఏఐటియుసి అని కొనియాడారు కానీ ఈరోజు దేశంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికులపై దాడి చేయడం మొదలు పెట్టినాడని కార్పొరేట్ శక్తులకు పెట్టుబడుదారి శక్తులకు కొమ్ము కాస్తూ 44 రకాల చట్టాలను నాలుగు కోడులుగా చేసి కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం చేశాడని పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాలను తొలగించి వాటి స్థానంలో 12 గంటల పని దినాలను తీసుకువచ్చాడని భవిష్యత్తులో కార్మిక వర్గం తగిన బుద్ధి మోడీ ప్రభుత్వానికి చెబుతుందని తెలిపారు కార్మికులకు ఈఎస్ఐ పీఎఫ్ బోనస్ గ్రాటివిటీ మొదలగు సౌకర్యాలను యాజమాన్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు కార్మిక వర్గం అంతా సంఘటితం కావలసిన ఆవశ్యకత ఏర్పడిందని భవిష్యత్తు పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏం ప్రభు లింగం ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్ ఏఐటియుసి జిల్లా కౌన్సిల్ సభ్యురాలు వడ్ల మంజుల బికేఎంయు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి శంకర్పల్లి మండల పార్టీ కార్యదర్శి సుధీర్ ఏఐటీయూసీ నాయకులు శౌరీలు బాబు పెంటయ్య సత్తయ్య సుధాకర్ గౌడ్ నరసయ్య అంజమ్మ వెంకటమ్మ హసన్ శ్రీను షాబాదు నర్సింలు జయమ్మ స్వరూప నరసింహులు తదితరులు పాల్గొన్నారు

# దేశ సుస్థిర నిర్మాణానికి పాటుపడిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్





## సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150వ జయంతి వేడుకలు

**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :** దేశ సుస్థిర నిర్మాణానికి ఎనలేని సేవలు అందించిన ఉక్కుమనిషి భారత రత్నసర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా వారికి నివాళులర్పిస్తూ, దేశ ప్రజలకు జాతీయ ఐక్యత దినోత్సవ సందర్భంగా నిజామాబాద్ నగరంలో బీజేపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి నివాళు లర్పించారు. శుక్రవారం బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి నేతృత్వంలో ఆర్ఆర్ చౌరస్తా శివాజీ విగ్రహం నుండి వర్ని చౌరస్తావద్ద సర్దార్ పటేల్ విగ్రహంవరకు రన్ ఫర్ యూనిటీ




నినాదంతో భారీ మార్చ్ నిర్వహించారు. నగరవాసులు, యువత భారీ సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాలతో, దేశభక్తి నినాదాలతో కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ సర్దార్ పటేల్ కేవలం ఒక నాయకుడు కాదు ఆయన ఒక శక్తి, ఒక సంకల్పం, ఒక ధైర్యస్వరూపం అని కొనియాడారు. దేశం స్వతంత్రం పొందిన వెంటనే 562 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడం చరిత్రలో ఓ అద్భుతమని అన్నారు. అయితే ఇవన్నీ ఏలాంటి బలప్రయోగం ద్వారా కాదు, ఆయన తెలివితేటలు, దౌత్యం, కఠిన నిర్ణయాలు భారతదేశాన్ని ఐక్యంగా నిలిచేలా చేశాయి అని గుర్తుచేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, పటేల్ కలల భారత్ సాకారం అవుతోందని అన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద విగ్రహం నిర్మాణం పటేల్ వారసత్వాన్నినూతన భారతానికి పరిచయం చేసిందని అన్నారు. బలమైన నిర్ణయాలు, స్థిర నిబద్ధత ఇవన్నీ పటేల్ స్ఫూర్తిగా తీసుకోవాలని, అందుకు ప్రతిఒక్కరూ సర్దార్ పటేల్ జయంతిని జరుపుకోవడం అనేది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదని, భారత ఐక్యతను కాపాడే బాధ్యతను మళ్లీ



గుర్తుచేసుకునే రోజని అన్నారు. దేశ భవిష్యత్తు కోసం పనిచేసే ప్రతి యువకుడు ఆయన స్ఫూర్తిని అనుసరించాలని, పటేల్ త్యాగం, నిబద్ధత తరతరాలకు దిశానిర్దేశం చేస్తాయని యువతకు దిశానిర్దేశం చేసారు. సర్దార్ పటేల్ మహనీయుడి స్ఫూర్తికి గుర్తుగా వారి విగ్రహం ఉన్న వర్ని చౌరస్తాను ఇవాళ నుండి 'సర్దార్ వల్లభాయ్ పటేల్ చౌరస్తా'గా పిలవాలని కోరుకుంటున్నామని అన్నారు. యూనిటీ మార్చ్ అనంతరం సర్దార్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన చూపిన ఐక్యత, సేవ, దేశభక్తి విలువలను ప్రజలు ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ పసుపు బోర్డు జాతీయ చైర్మన్ పల్లె గంగారెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు యువకులు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ గెలుపు కొరకు ప్రచారంలో పాల్గొన్న మల్లిబాబు యాదవ్

**అక్షర విజేత ఖమ్మం:-** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో దిగిన నవీన్ యాదవ్ గెలుపును ఆకాంక్షిస్తూ శుక్రవారం నాడు ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ జూబ్లీహిల్స్ పరిధిలోని ఫుట్ పాత్ పైఉండే షాపులతోపాటు, బోరబండ, నందానగర్, ఎర్రగడ్డ, యూసుఫ్ గూడ, రహమత్ నగర్, శ్రీ నగర్ కాలనీ లోని ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటేయాలని, నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. అంతకుముందు ఖమ్మం జిల్లా కు చెందిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పశు సంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రచారం చేసే నాయకులకు దిశా నిర్దేశం సూచించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ నవీన్ యాదవ్ గెలుపు సునాయాసమని, ఇక్కడ చేసిన సామాజిక సేవా కార్యక్రమాలు, వారి తండ్రిగారైన చిన్న శ్రీశైలం కి ఉన్న సత్సంబంధాలు వల్ల గెలుపు నల్లేరుపై నడక లాగా ఉందని తెలిపారు. నవీన్ యాదవ్ ఎలాగైనా గెలుస్తారని ఊహించిన ప్రతిపక్ష పార్టీలు జీర్ణించుకోలేక సిట్టింగ్ స్థానాన్ని ఎక్కడ చేజార్చుకుంటావేమో అని అనవసరపు అబద్ధపు ఆరోపణలతో ఒక బీసీ యాదవ బిడ్డను రౌడీగా ప్రచారం చేస్తున్నారు.



పార్టీలపరంగా అభివృద్ధి పరంగా ఎదుర్కోవడం చేతకాక బీసీలను, యాదవులను కావాలని దురుద్దేశంతో అవమానించడం ఇది ప్రతిపక్షాల అహంకారాలకు నిదర్శనమని, చాలా దురదృష్టమని వ్యాఖ్యానించారు. వివిధ పార్టీలలో ఉన్న యాదవులు రాజకీయాలను పక్కకు పెట్టి ఐకమత్యంతో నవీన్ యాదవ్ ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉన్నదని, ప్రతిపక్షాల పార్టీలలో ఉన్న యాదవ బిడ్డలు నవీన్ యాదవ్ ను దూషించే ప్రయత్నాలను అడ్డగించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి యశ్వంత్ చారి, హేమంత్ అజ్జు, మెరియా, దేగల రాజు యాదవ్, సోషల్ మీడియా ఇంచార్జి నక్క మహేష్, తేలు పద్మ,ఇల్లందు నియోజకవర్గ అఖిలభారత యాదవ మహాసభ జిల్లా నాయకులు పుట్ట ఉపేందర్, జన్నారం మండల అఖిలభారత యాదవ మహాసభ నాయకులు వరదబోయిన





నరసింహారావు, చిలకల వెంకటేశ్వర్లు యాదవ్, మల్లికార్జున రావు యాదవ్, రామకృష్ణ, బన్నీ యాదవ్, చెన్ను వెంకటరమణ, పల్లెబోయిన శ్రీనివాస్ యాదవ్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేద ప్రజల సొంతింటి కల సాకారం అయింది

## జగిత్యాల ఎమ్మెల్యే డా:ఎం.సంజయ్ కుమార్



**అక్షరవిజేత,రాయికల్:** అర్హు లందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని మండలంలో ధర్మాజీపేట గ్రామం ను పైలెట్ గ్రామంగా ఎంపిక చేయడం జరిగిందని జగిత్యాల ఎమ్మెల్యే డా:ఎం.సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ధర్మాజీపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మొట్టమొదటి గా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం (ప్రారంభోత్సవం) కార్యక్రమం జరిగింది. గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పాల్గొని లబ్ధిదారులు మ్యాకల సరస్వతి రాజిరెడ్డి లకు శుభాకాంక్షలు తెలుపుతూ ఇంటి ఆడపడుచు సరస్వతికి ఆడబిడ్డ కట్నంగా చీరను బహుమతిగా అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా :సంజయ్ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంతో సాకారమైందని, గ్రామంలో 40 ఇందిరమ్మండ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. గరభి హఠావో భూ సంస్కరణలను బ్యాంకుల జాతీయం, కాలువల నిర్మాణం లాంటి కార్యక్రమాలను మాజీభారత ప్రధాని స్వర్గీయఇందిరాగాంధీ చేపట్టిందని, దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప నాయకురాలు ఇందిరాగాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కే. రవీందర్ రావు సురేందర్ నాయక్,శ్రీనివాస్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# అటకెక్కిన ప్రజాపాలన

## వృధా అవుతున్న ప్రజాధనం

## ధర్మసమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి



**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం యొక్క తీరు చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నట్లు కనబడుతున్నదని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి అన్నారు.శుక్రవారం రోజున మండల కేంద్రంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన ధర్మ సమాజ్ పార్టీ నాయకులు అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు గత బి.ఆర్.ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు మండల కేంద్రంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత లోపించిందనిఇవినివాసయోగ్యానికి పనికిరావని తెలుపుతు పలుమార్లు పత్రికల ద్వార మీడియా ద్వార చెప్పడం జరిగింది. మరి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి రాగానే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సుందరీకరణ చేసి పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నదని అన్నారు. ఆనాడు పనికిరావు అని నాణ్యత లోపించినవని చెప్పిన మీకు అధికారంలోకి రాగానే ఏవిధంగా నాణ్యమైన ఇండ్లుగా ఈ డబుల్ బెడ్రూ%శీ%ఇండ్లుకనబడుతున్నాయో చెప్పాలని అన్నారు. ప్రజా పాలనలో ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి ప్రజాధనాన్ని వృధా చేస్తు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేయకుండ కాలయపన చేస్తు రాజకీయం చేస్తున్నారని అదేవిధంగ ఏకపక్ష నిర్ణయాలతో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నియంతృత్వపాలననడుస్తున్నదని ఎమ్మెల్యే సొంత మ%శీ%డలమైన గణపురం మండలంలో అభివృద్ధి పనుల పేరిట ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని ప్రశ్నించే వారు లేరని మీ ఇష్టం వచ్చి నట్లు చేస్తున్నారని వారు అన్నారు. మీరు ఈ విధంగానే పాలన చేస్తే రాబోయే రోజుల్లో ప్రజల చేతిలో మీకు తగిన బుద్ధి చెప్పక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులుకుర్రిస్వామినాధన్,ఇంజపేల్లీ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## బండలేమురు గ్రామాన్ని సందర్శించిన పశుసంవర్ధక శాఖ జెడి

తమ గోడును విన్నవించుకున్న రైతులు.

పంట నష్టం చేసే పశువులను వారం రోజులలో తరలించాలని రైతుల డిమాండ్.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** రైతుల పంట పొలాలను నష్టం చేస్తున్న పశువులను తరలించడానికి తగు చర్యలు తీసుకుంటామని రంగారెడ్డి జిల్లా పశు సంవర్ధక శాఖ జే డి మధుసూదన్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం బండలేమురు గ్రామంలో రైతుల పంట పొలాలను నాశనం చేస్తున్న అడవి పశువులను తరలించి రైతుల పంట పొలాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ ఇటీవల మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పశుసంవర్ధక రంగారెడ్డి జిల్లా జెడి మధుసూదన్ శుక్రవారం బండాలేమూర్ గ్రామానికి వచ్చి రైతులతో మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ, పల్లె వీరయ్య రైతులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో సుమారుగా 100 పశువులు విచ్చల విడిగా తిరుగుతూ రైతులు వేసిన పంటలను మేసి నాశనం చేస్తున్నాయని అన్నారు. దీంతో అనేక మంది రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు వెయ్యి ఎకరాల్లో పంటలు వేయకుండా పడవుగా వుంచడం జరిగిందని చెప్పారు. ఉన్న ఒక్కటి రెండు ఎకరాలలో పంటలు వేసుకోకపోవడంతో బతకలేని పరిస్థితి ఏర్పడింది, రైతు బరోసా పథకం సహాయం అందడం లేదని అన్నారు. కొద్దిపాటి రైతులు వేసిన పంటలను కాపాడుకోవడానికి రాత్రింబవళ్లు కాపలా కాయడానికి నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. 10 సంవత్సరాలుగా పంటలు పశువులు మెసిపోతున్నాయని పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు ఇప్పటికైనా ఇక్కడి పశువులను తరలించి తమ పంట పొలాలను కాపాడాలని కోరారు. పశువులను వారం రోజుల్లో తరలించకపోతే రైతులమంతా కలిసి వాటిని తరలించడానికి పూనుకుంటామని అందుకు అధికారులు అనుమతి ఇవ్వాలని కోరారు అనంతరం జెడి మధుసూదన్ మాట్లాడుతూ రైతుల ఆవేదన పరిస్థితులు అన్నిటిని రాతపూర్వకంగా జిల్లా కలెక్టర్ కి రిపోర్టు అందజేసి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక ఆరుట్ల డాక్టర్ వనజ, రైతులు మాజీ వార్డ్ మెంబర్ సుదర్శన్, గడ్డం అంజయ్య, నాతి చంద్రయ్య, జోగు సాయిలు, జక్కలి శంకరయ్య, బినమోని రాములు, జపాల శంకర్ , జాపల శ్రీను, పార్వతి, శ్రీశైలం, జరూపుల కిషన్, సఖ్య, జోగు సుందరయ్య తదితరులు ఉన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుక



**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండల పరిధిలోని కొనుగోడు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సర్దార్ వల్లభభాయి పటేల్ 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై. నర్సుకుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, సర్దార్ వల్లభభాయి పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ, దేశ ఏకీకరణలో సర్దార్ పటేల్ చేసిన సేవలు అపారమైనవని, ఆయన దేశ నిర్మాణానికి ఆదర్శప్రాయుడని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కట్టా శ్రీను, మైనం ప్రభాకర్, నిమ్మల శ్రీనివాస్, పంతంగి శ్రీనివాస్, దొంతగాని నగేష్, ముత్తినేని కోటేశ్వరరావు, మన్నెం మణికుమారి, కుంటిగొర్ల రాంప్రసాద్, కొండ జ్యోతి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు కూడా ఈ సందర్భంగా సర్దార్ వల్లభభాయి పటేల్ జీవిత విశేషాలు, సేవా భావం, జాతీయ ఏకత్వం గురించి ప్రసంగాలు చేశారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కమలం వికసిస్తుందన్న బీజేపీ సీతాఫల్మండి అధ్యక్షుడు ఈవీ నరేష్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి లంక దీవన్ రెడ్డి గెలవడం ఖాయమని బిజెపి సీతాఫల్మండి ప్రెసిడెంట్ ఈవీ నరేష్ ధీమా వ్యక్తం చేశారు. బిజెపి అభ్యర్థికి మద్దతుగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని పాలు ప్రాంతాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కమలం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. దేశంలో నరేంద్ర మోడీ తీసుకుంటున్న సాహసోపే తమైన నిర్ణయాలు, అభివృద్ధి, సంక్షేమ పథకాలు తదితర విషయాలను ఓటర్లకు వివరించారు. బిజెపికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఈవీ నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి మంచి ఆదరణ ఉందని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిజెపి గెలవడం ఖాయమన్నారు. దేశ ప్రజలే తన కుటుంబం అనుకొని ప్రధాని నరేంద్ర మోడీ పాలన కొనసాగిస్తూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతు న్నారని తెలిపారు. దేశం వైపు ప్రపంచం చూసే విధంగా అభివృద్ధి చేశారని కొనియాడారు. ప్రపంచ దేశాల్లో ఎక్కడికి వెళ్లినా మోడీ, ఇండియా అని నినాదాలు చేస్తున్నారని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిజెపి పార్టీకి ఓటు వేసి లంక దీవన్ రెడ్డి ని గెలిపించుకొని ప్రధాని నరేంద్ర మోడీకి కానుకగా ఇవ్వాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు హనుమంతు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అడుగు తడబడకుండా

చిన్న పాదాలకు పెద్ద అండ!!

పీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బూట్ల పంపిణీ.







**అక్షర విజేత ఏదులాపురం మున్సిపాలిటీ :** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి,ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న చిన్నారుల చదువు ప్రయాణానికి అండగా నిలుస్తున్నారు. ఆయన సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏదులాపురం ప్రభుత్వ పాఠశాలలో ప్రథమ తరగతి నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా బూట్ల పంపిణీ చేపట్టారు. పల్లె బాలల అడుగు తడబడకుండా%ౌ% ముళ్లు, రాళ్లు గుచ్చుకోకుండా%ౌ% చదువు దారిలో ముందుకు సాగాలనే సదుద్దేశ్యంతో ఈ సాయం మంత్రి పొంగులేటి తన సొంత పీ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హరినాథ్ బాబు, భూక్యా.సురేష్ నాయక్, అజ్మీర.అశోక్ నాయక్,వెంపటి రవి, తమ్మినేని నవీన్, ఏటుకూరి సుధాకర్, అంబటి సుబ్బారావు, కందుకూరి వెంకట నారాయణ, మెండె వెంకటేష్ యాదవ్, గౌస్, వెంకట రమణ, శ్రీదేవి, దివ్య, బోయిన సంగయ్య, వెంపటి సురేష్, శేఖర్ రెడ్డి, వెంపటి వెంకన్న, శేషు రెడ్డి, సురేష్ రెడ్డి, విజయలక్ష్మి, రాజు, వెంకటేష్, బోయిన సాయి, పాఠశాల యాజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో భిక్షాటన కార్యక్రమం





**అక్షరవిజేత, దేవరకొండ :** పెండింగ్ లో ఉన్న 8500కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి ఏబీవీపీ కొండమల్లేపల్లి శాఖ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి నగరంలో భిక్షాటన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఏబీవీపీ నల్గొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారిన ప్రజల బ్రతుకులు మారడం లేదని గత పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం సైతం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ మరింత విధ్వంసం చేస్తుందని . పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత చదువు కోసం సంజీవని లాంటి ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ఈ ప్రభుత్వం తూట్లుపొడిచే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు అని గత మూడు సంవత్సరాలుగా దాదాపు రూ.8500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉన్నా ఈ ప్రభుత్వం నిమ్మకు నీలెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరును ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుంది. రాష్ట్రంలో స్కాలర్షిప్స్, రీయింబర్స్మెంట్ పై ఆధారపడి దాదాపు 15 లక్షల మందికి పైగా విద్యను అభ్యసిస్తున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం స్కాలర్షిప్స్ ఇవ్వకుండా. ఫీజు రీయింబర్స్ విడుదల చేయకుండా పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టే కుట్ర చేస్తుంది. పేద విద్యార్థులపై ప్రభుత్వ కుట్రలు ఆపి వెంటనే పెండింగ్లో ఉన్న 8500 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ లను విడుదల చేయాలనీ ఏబివిపి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుంది విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి చేపూరి కార్తీక్, దినేష్, విక్రమ్, చందు, వంశీ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## సమస్యల వలయంలో భద్రాల్ తాండ

మురుగు కాలువలు, బిటి రోడ్డు, నీటి సమస్యలు తీర్చాలని కమిషనర్ కు వినతి





**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని భద్రాలతాండలో సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మురుగు కాలువలు సక్రమంగా లేకపోవడంతో మురుగునీరు ఒకేచోట ఉండడంతో దోమలు ఎక్కువగా కావడంతో రోగాల బారిన పడుతున్నామన్నారు. నీరు లేక ఇబ్బందులు పడుతున్నామని, రోడ్డు లేకఅవస్థలు పడుతున్నామని, బిటి రోడ్డు కూడా మంజూరు చేయాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. కాలనీ యువకులు మున్సిపల్ కార్యాలయంలో తమ సమస్యలు తీర్చాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. కమిషనర్ లేకపోవడంతో జూనియర్ అసిస్టెంట్ కు వినతి పత్రం అందించామని తెలియజేశారు. మున్సిపల్ అధికారులు తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాలి

ఆర్టీసీ విజిలెన్స్ అవగాహన సదస్సులో ఖమ్మం డిపో మేనేజర్ ఎం. శివప్రసాద్

అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు టిజీఎస్ఆర్టీసీ విజిలెన్స్ అవగాహన సదస్సులు

నిబద్ధత, న్యాయసమానత కలిగి సంస్థ పాలనకు కట్టుబడి ఉంటామని ఉద్యోగుల ప్రతిజ్ఞ







**అక్షర విజేత ఖమ్మం:-** పారదర్శకంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాలని ఖమ్మం డిపో మేనేజర్ ఎం. శివప్రసాద్ అన్నారు. ఖమ్మం ఆర్టీసీ డిపో మెయిన్ గేట్ సెక్యూరిటీ బ్రాంచ్ నందు విజిలెన్స్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో డిపో మేనేజర్ ఎం. శివప్రసాద్ మాట్లాడుతూ... టీజీఎస్ఆర్టీసీ ఎండి, విజిలెన్స్ జాయింట్ డైరెక్టర్ వారి ఆదేశానుసారం అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు విజిలెన్స్ అవగాహన సదస్సు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ విజిలెన్స్ అవగాహన సదస్సులో భాగంగా సంస్థ ఉద్యోగులు లంచం ఇవ్వడం గానీ తీసుకోవడం గానీ నేరమన్నారు. నైతిక వ్యాపార పద్ధతులను ప్రోత్సహించడం, నిజాయితీ, నిబద్ధత కలిగిన సంస్కృతిని పెంపొందించడం, పారదర్శకత, బాధ్యత, న్యాయసమానత ఆధారంగా పనిచేస్తున్న సంస్థ పాలనకు కట్టుబడి ఉంటామని, ఫిర్యాదుల పరిష్కారం, విజిల్ బ్లోయర్ విధాన ఏర్పాటు తదితర అంశాలపై డిపో మేనేజర్ శివప్రసాద్ ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఇదేవిధంగా కొత్త బస్టాండ్, పాత బస్టాండ్ వద్ద సెక్యూరిటీ సబ్ ఇన్స్పెక్టర్ ఆర్ కోటాజి ఆధ్వర్యంలో సంస్థ ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఐ వి. గౌతమి, ఎం.ఎఫ్ ఎం. ప్రవీణ్ కుమార్, ఆర్టీసీ హెడ్ కానిస్టేబుల్ కంచె భాస్కర్, కానిస్టేబుల్ ఎస్.కె సలీం, 50మంది ఆర్టీసి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి



**అక్షర విజేత: చిగురుమామిడి :** చిగురుమామిడి మండలంలోని రేకొండ, బొమ్మనపల్లి గ్రామాలలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను బిజెపి నాయకులు పరిశీలించారు. భారీ వర్షాల కారణంగా పంట పొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయని పంట నష్టమే కాకుండా చాల వరకు పొలాలలో వరద తీవ్రతకు పొలాలు కోతకు గురై ఇసుక మేటలు ఏర్పడ్డాయన్నారు ప్రభుత్వం వెంటనే రైతులకు ఒక్కో ఎకరాకు 30 వేల నష్ట పరిహారం చెల్లించాలనీ కోరారు రేకొండ గ్రామానికీ చెందిన పాడి రైతు ఇరుకొండ రమేష్ కు చెందిన మూడు పాడి గేదెలు వరదలో కొట్టుకపోయి మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు రమేష్ కుటుంబం పూర్తిగా పాల మీద ఆధారపడి జీవిస్తున్నారని వారికి ప్రభుత్వం వెంటనే 3 లక్షల నష్టపరిహారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నాయకులు బుధర్థి మహేందర్,కంది శంకర్ పడాల శ్రీనివాస్,ఇరుకొండా తిరుపతి,కరపూడి వెంకటేష్,గోపాగోని శ్రీనివాస్, పోలోజు వెంకటస్వామి,అప్పల శ్రీనివాస్ ,పీరాల రవిందర్ ,మచమల్ల బుజ్జన్న,నిమ్మ రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు

## ఐకమత్యమే మహా బలం




**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం 07.00 గంటలకు ఇల్లంతకుంట బస్టాండ్ నుండి 2కె రన్ కార్యక్రమం ఎస్సై సిరిసిల్ల అశోక్ కుమార్ జెండా ఊపి ప్రారంబించారు,ఈ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో పోలీసుల తో పాటు విద్యార్థిని , విద్యార్థులు, యువతి, యువకులు, వాకర్స్, క్రీడాకారులు,రాజకీయ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు, ఎస్సై సిరిసిల్ల అశోక్ కుమార్,స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి రాజు ఇద్దరు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేశ్ బాబా సాహెబ్ గీతే ఆదేశానుసారం రన్ ఫర్ యూనిటీ స్లోగన్ మీద 2కె రన్ నిర్వహించడం జరిగింది, దీని ముఖ్య ఉద్దేశం ఏమిటంటే యూనిటీ ఆఫ్ ద పవర్,అంటే ఐకమత్యమే మహా బలం కలసి ఉంటే కలదు సుఖం నేటి సమాజంలో అందరం కలిసే ఉంటే నే ఏదైనా సాధ్యమవుతుంది, కాబట్టి యూనిటీగా ఉందాం, యువకుల్లో గ్రామాల్లో ఉన్న ప్రజల్లో మార్పు తీసుకురావడం వల్ల ప్రతి ఒక్కరూ బాగుంటారు అని అన్నారు,ఈకార్యక్రమంలో ఎస్సై సిరిసిల్ల అశోక్ కుమార్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి రాజు,మాజీ సర్పంచ్ మామిడి సంజీవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,బీజేపీ మండల సీనియర్ నాయకులు మల్లేశం, విద్యార్థిని విద్యార్థులు, క్రీడాకారులు,యువకులు,పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో నేషనల్ యూనిటీ డే 2025 రన్ ఫర్ యూనిటీ 2 కిలోమీటర్ల రన్

ముఖ్య అతిథిగా హాజరైన మహేశ్వరం జోన్ డిసిపి సునీత రెడ్డి.




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం నేషనల్ యూనిటీ డే 2025 సందర్భంగా రన్ ఫర్ యూనిటీ 2 కిలోమీటర్ల రన్ ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం సాయిరాం వెంచర్ దగ్గర నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేశ్వరం జోన్ డిసిపి సునీత రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఐలు మహేందర్ రెడ్డి, రవికుమార్, నందీశ్వర్ రెడ్డి, మధు ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ బిచ్కుందలో, ఎన్ఎస్ఎస్ యూనిట్ %×ఢ ××% ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులచే జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ జి.వెంకటేశం, వై.సంజీవరెడ్డి, అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం నేత దారుణ హత్య మాజీ ఎంపీ నామ ఖండన



**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం జిల్లా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో సీపీఎం సీనియర్ నేత సామినేని రామారావు హత్యకు గురికావడం పట్ల బిఆర్ఎస్ పార్టీ మాజీ లోక్సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు.ప్రశాంతంగా ఉంటున్న ఖమ్మం లో హత్య రాజకీయాలు సరికావు అని తెలిపారు. ప్రజాస్వామ్యంలో విభిన్న అభిప్రాయాలు సహజం కాని, వాటిని హింసతో ఎదుర్కోవడం ప్రమాదకరం అని నామ పేర్కొన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన దోషులను త్వరితగతిన పట్టుకొని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇటువంటి దారుణ సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర చర్యలు తీసుకోవాలని కోరారు. రామారావు మృతి పట్ల ఆయన కుటుంబ సభ్యులకు నామ నాగేశ్వరరావు తన ప్రగాఢ సంతాపం తెలిపారు.

## శివంపేటలో రన్ ఫర్ యూనిటీ 2కె ర్యాలీ!

ఎస్సై చల్ల మధుకర్ రెడ్డి!!







**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలో ఎస్సై చల్లా మధుకర్ రెడ్డి పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో రన్ పర్ యూనిటీ 2 కే ర్యాలీ ప్రోగ్రామ్ ను నిర్వహించారు. ఉదయం ఏడు గంటలకు పోలీస్ స్టేషన్ నిలయం ముందు నుండి ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ర్యాలీ నిర్వహించిన అనంతరం శివంపేట మండల ఎస్సై మధుకర్ రెడ్డి మాట్లాడుతూ మనమంతా కలసి దేశా ఐక్యత, సోదర భావం, ఆరోగ్య జీవన విధానం పట్ల జాగ్రత్తతో నడిచే సమాజం సృష్టించుకుందాం మనమందరం మన దేశానికి మంచి పేరు తేవాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ఎస్సై మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, జిల్లా కార్యవర్గ సభ్యులు, చింతల కర్ణాకర్ రెడ్డి, , మండల మైనార్టీ యువ నాయకులు షేక్ అలీ, శివంపేట గ్రామ యువకులు, మరియు పోలీస్ సిబ్బంది, శివంపేట ఎస్టివసతి గృహం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ సన్మాన మహోత్సవం

## (ఇది ఒక ఆత్మీయ వీడుకోలు...)







**అక్షర విజేత అదిలాబాద్ టౌన్:** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం, ఉద్యాన పరిశోధన స్థానం నందు శుక్రవారం శ్రీమతి ఎస్ .నరసమ్మ ఆఫీస్ సబార్డినేట్ గా 24 సంవత్సరాలుగా తన విశిష్ట సేవలను అందించి పదవి విరమణ పొందుతున్న సందర్భంగా ఆమెకు ఉద్యానవనం ఉద్యోగ బృందం ఆత్మీయ వీడ్కోలు తెలుపుతూ పుణ్య దంపతులైన నరసమ్మ -ఆశన్న లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త విశ్వవిద్యాలయ ఉపసంచాలకులు డాక్టర్ మురళి ఏఈఓ శ్రీనివాస్ లు మాట్లాడుతూ నరసమ్మ ఉద్యోగ పొందిన నాటి నుండి నేటి వరకు 24 సంవత్సరాలుగా తను తన ఉద్యోగ జీవితంలో పదవిపట్ల అంకుటితదీక్షతో సమయపాలన తన ఉద్యోగ జీవితంలో తనదైన ముద్రను మిగిల్చాయి . నేటి నుండి తను విశ్రాంతి తన శేష జీవితం కుటుంబ సభ్యులతో బంధుమిత్రులతో ఆనందంగా గడపాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాను అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ మురళి ,ఏఈఓ శ్రీనివాస్, మరియు పిహెచ్డి స్కాలర్ ఇర్ఫాన్, సూపర్డెంట్ రోజా రాణి హైదరాబాద్ హెడ్ ఆఫీస్, ఆర్య, అజయ్ మరియు తోటి ఉద్యోగ మిత్రులు కుటుంబ సభ్యులు కుమారుడు కోడళ్ళు కూతుళ్లు అల్లుళ్లు మరియు మనవళ్లు మనవరాళ్ళు బంధుమిత్రులు అందరూ తదితరులు పాల్గొన్నారు.

## ప్రణవ్ ఆదేశాలతో కదిలిన కాంగ్రెస్ శ్రేణులు







**అక్షర విజేత, కమలాపూర్ :** కమలాపూర్ మండలంలోని బత్తివన్ పల్లె గోపాల్ పూర్ గ్రామాల మధ్యలో ఉన్నటువంటి రహదారిమొంత తుఫాను వల్ల విపరీతమైన వర్షాలతో వాగు ఉధృతంగా ప్రవహిస్తూ రెండు గ్రామాల మధ్యలో ఉన్నటువంటి రహదారిపై నుండి ఉధృతంగా వరద ప్రవాహం ఉండటం వల్ల రెండు గ్రామాల మధ్య రాకపోకలు గత మూడు రోజులుగా నిలిచిపోయినాయి అంతేకాకుండా వాగు పరివాహక ప్రాంతాల్లో ఉన్నటువంటి ముళ్ళ పొదలు మరియు గుర్రపు డెక్క మొక్కలు విపరీతంగా కొట్టుకు వచ్చి రోడ్డుకు అడ్డంగా ఉండటంవల్ల నీటి ప్రవాహం ఎత్తుకు పెరిగి రోడ్డు విధ్వంసం అయ్యే పరిస్థితిని ఉంది ఈ విషయాన్ని వరద ప్రవాహాన్ని పరిశీలించేందుకు వచ్చిన హుజురాబాద్ ఆ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ఆ దృష్టికి స్థానిక కాంగ్రెస్ శ్రేణులు తీసుకెళ్లగా పరిస్థితి తీవ్రతను గమనించిన ఒడితల ప్రణవ్ బాబు తక్షణమే జెసిబి సహాయంతో ముళ్ళ పొదలు తొలగించాలని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులను ఆదేశించినారు ఇన్చార్జ్ ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకులు ఒక జెసిబి సహాయంతో వెంటనే రోడ్డుపైన వరదకు అడ్డంగా ఉన్న ముళ్లపొదలను గుర్రపు డెక్క మొక్కలను హుటా హు టి న తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు అందుకు రెండు గ్రామాల ప్రజలు హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబుకు స్థానిక కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తడక శ్రీకాంత, రామ్ చందర్,గడల కొమురెల్లి, పూజారి రమేష్, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

## భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ 41 వ వర్ధంతి వేడుకలు

### చిత్రపటానికి నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.







**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు భారత మాజీ ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీ 41 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది , జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, నాయకులు తుమ్మల యుగంధర్, నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి మరియు శ్రేణులతో కలిసి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ. భారతదేశంలో మొట్టమొదటి మహిళా ప్రధానిగా సుస్థిరమైన పరిపాలనను అందించిన ఘనత ఇందిరా గాంధీ దే. ఆమె అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు గరీబ్ హటావో, పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం 20 సూత్రాల పథకాలు అనేక రకాల సంక్షేమ పథకాలను తీసుకొచ్చి ప్రపంచంలో మన దేశాన్ని అగ్రగామిగా నిలిపిన గొప్ప నాయకురాలు, సంస్కర్త, ఇందిరా గాంధీ ని ఆమె సేవలను గుర్తు చేసుకున్నారు,అనంతరం పాత మున్సిపాలిటీ కార్యాలయం ఎదురుగా ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు,దొబ్బల సౌజన్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, పుచ్చకాయల వీరభద్రం,జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,కార్పొరేటర్లు రాపర్తి శరత్,లింగాల రవికుమార్, కొంటెముక్కల నాగేశ్వరరావు, నరాల నరేష్ నాయుడు, గజ్జి సూర్యనారాయణ,చల్లా ప్రతిభారెడ్డి,సుకన్య, అన్నపూర్ణ, భూక్యా సురేష్ నాయక్, గద్దం వెంకటయ్య, ధోన్ వాన్ వెంకట్రావు, రజ్జీ భాయ్, సాయికుమార్, వసీం, మహమూద్, నూకారపు వేంకటేశ్వరరావు, ఫజల్ విప్లవకుమార్ పటేల్, ప్రసాద్, నర్సయ్య, బెజ్జం గంగాధర్, జాని తదితర నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 2కె రన్ పాల్గొన్న కలెక్టర్, సీపీ













**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** దేశ సమగ్రత కోసం సర్దాల్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించిన గొప్ప వ్యక్తి అని, భారత దేశంలో గల అన్ని సంస్థానాలను విలీనం చేయడంలో ఎంతో కీలక పాత్ర పోషించారని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అన్నారు. సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి సందర్భంగా " జాతీయ ఐక్యత దినోత్సవం " సందర్భంగా యూనియన్ హోమ్ సెక్రెటరీ , డైరెక్టర్ ఐ.బి వారి ఆదేశాల మేరకు " రాష్ట్రీయ ఏక్తా దివస్ "కార్యక్రమం నిజామాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటి (2 కె రన్ ) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య హాజరై 2 కె రన్ ను జండా ఊపి ప్రారంభించారు. రన్ ఫర్ యూనిటి కార్యక్రమం జిల్లా పాత కలెక్టరేటు గ్రౌండ్ నుండి- ఎన్.టి.ఆర్ చౌరస్తా -పోలీస్ పరేడు గ్రౌండ్ - రైల్వే కమాన్ అయ్యప్ప మందిరం, మీ సేవా కార్యాలయం, పాలిటెక్నిక్ - నీలకంఠేశ్వర్ దేవాలయం వరకు నిర్వహించారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సర్దార్ వల్లబాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని 2 కె రన్ కార్యక్రమం నిర్వహింస్తున్నట్లు తెలిపారు. యువత పెద్ద మొత్తంలో పాల్గొనడం ఎంతో ఆనంద కరమని అన్నారు. భారత ఐక్యతా స్పూర్తికి, ప్రజల్లో జాతీయ ఐక్యత సామరస్యం, దేశభక్తి భావం పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యమని తెలిపారు. భారత దేశంలో గల అన్ని సంస్థానాలను విలీనం చేయడంలో వల్లభాయ్ పటేల్ ఎంతో కీలక పాత్ర పోషించారు అని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ ఉక్కుమనిషి గా పేరు పొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకుని "రాష్ట్రీయ ఏక్తా దివస్ " ను జాతీయ ఐక్యత దినోత్సవాన్ని జరుపు కుంటున్నామని తెలిపారు. అనంతరం 2 కె రన్ లో గమ్యానికి ముందుగా చేరుకున్న వారు ఎమ్.సాయికిరణ్, డి.నాగేంధర్, వి. రాకేష్, ఆర్. ధరణి, ఎమ్.గోదావరి, ఎస్. నిఖిత, తదితరులకు జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ చేతులమీదుగా బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యాక్రమంలో అదనపు డి.సి.పి (అడ్మిన్) జి. బస్వారెడ్డి, అదనపు డి.సి.పి (ఎ.ఆర్) రామ్ చందర్ రావ్, నిజామాబాద్, ట్రాఫిక్ ఎ.సి.పిలు రాజా వెంకట్ రెడ్డి, మస్తాన్ అలీ, రిజర్వు ఇన్స్పెక్టర్స్ శ్రీనివాస్ (అడ్మిన్ ), తిరుపతి (వెల్ఫేర్) , సి.ఐ లు, 1,2,3,4,5,6, నిజామాబాద్ రూరల్, మాక్లూర్, ఎస్.ఐ లు, పోలీస్ స్టేషన్ సిబ్బంది. ఎ.ఆర్, స్పెషల్ పార్టీ సిబ్బంది, హోమ్ గార్డ్సు, సిబ్బంది, కాలేజి విధ్యార్థులు పాల్గొన్నారు.

## మెందా తుఫాన్ వల్ల పంటలు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

### సిపిఐ పార్టీ డిమాండ్ చేసింది.



**అక్షర విజేత గరిడేపల్లి :** ఇటీవల వచ్చిన మెందా తుఫాను వలన గరిడేపల్లి మండలంలో విస్తృతంగా అకాల వర్షాలు కురిసి, పంటలు నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ నేపథ్యంలో సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో శుక్రవారం వ్యవసాయశాఖ అధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం మండల వ్యవసాయాధికారి ప్రియతమ్ కుమార్ గారికి వినతిపత్రం సమర్పించారు.


**ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోకల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ**

"తుఫాన్ కారణంగా రైతులు తీవ్రంగా దెబ్బతిన్నారు. ప్రభుత్వం వెంటనే క్షేత్రస్థాయి సర్వే చేయించి, నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలి. ఎన్నికల సమయంలో రైతులను మభ్యపెట్టి ఓట్లు వేయించుకొని, అధికారంలోకి వచ్చిన తర్వాత మర్చిపోవడం పాలకపార్టీల అలవాటుగా మారింది" అని విమర్శించారు. రైతులు కష్టకాలంలో ఉన్నా ఎటువంటి రాజకీయ పార్టీ నాయకులు పరామర్శించకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. "ఎద్దు ఏడ్చిన వ్యవసాయం గానీ, రైతు ఏడ్చిన రాజ్యం గానీ బాగుపడదు. ప్రభుత్వం రైతులను ఆదుకోకపోతే రైతుల శాపం తప్పదని" ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, మండల కార్యవర్గ సభ్యులు యడ్ల అంజిరెడ్డి, కట్టా నర్సింహారావు, పోకల ఆంజనేయులు, ప్రతాని సైదులు, అంబటి వెంకటరెడ్డి, పంగ గోవిందు, షేక్ నబీ సాహెబ్, చిల్లా వీరయ్య, అంబటి గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 3,4 తేదీల్లో మెడికల్ ఎగ్జిబిషన్

### వైద్యరంగంపై అవగాహన గురించి ఏర్పాటు చేసే మెడికల్ ఎగ్జిబిషన్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

### సూర్యాపేట మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జయలత



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** నవంబర్ మూడు,నాలుగు తేదీలలో సూర్యాపేట మెడికల్ కళాశాలలో నిర్వహించే మెడికల్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూర్యాపేట మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ జయలత శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కోరారు. ఈ మెడికల్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి సూర్యాపేటలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల, కళాశాలల విద్యార్థులు హాజరుకావాలని ఆమె ఆహ్వానించారు. మెడికల్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ నరసింహ కొత్తపల్లి లు హాజరవుతారని ఆమె వెల్లడించారు. నవంబర్ సోమవారం,మంగళవారం ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు గవర్నమెంట్ మెడికల్ కళాశాలలో ఎగ్జిబిషన్ ఉంటుందని పేర్కొన్నారు. ఈ ఎగ్జిబిషన్ ద్వారా ప్రాక్టికల్ వర్క్ షాపులు, ప్రాథమిక చికిత్స, సూచరింగ్, శరీర నిర్మాణ నమూనాలపై శిక్షణ, క్లినికల్ ప్రదర్శనలు, వివిధ వైద్య విభాగాలైన సర్జరీ, అనాటమీ, ఫాథాలజీ ద్వారా ప్రత్యక్ష ప్రదర్శన ఉంటాయని తెలిపారు. దీంతోపాటు వైద్య రంగాల నిపుణుల ఉపన్యాసాలు, సీనియర్ వైద్యులు, ప్రొఫెసర్లతో ముఖాముఖి ఉంటుందన్నారు. అంతేకాకుండా వివిధ ల్యాబ్ ల సందర్శన, అధునాతన ప్రయోగశాలలు, మ్యూజియం పరిశీలన ఉంటుందని చెప్పారు. కెరీర్ గైడెన్స్ పై అవగాహన కొరకు నీట్, యూజీ పరీక్షల కోసం ప్రిపేర్ అయ్యే విధానం, వైద్య విద్య కెరీర్ అవకాశాలపై మార్గదర్శకత్వం ఉంటుందని వివరించారు. వైద్య రంగం గురించి విపులంగా, వివరంగా తెలుసుకునే సదవకాశం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగ చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం 6300 177 677 నెంబర్ లో సంప్రదించాలని సూర్యాపేట మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ జయలత విజ్ఞప్తి చేశారు.

## తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించిన..

### వ్యవసాయ అధికారి బాలకృష్ణ



**అక్షర విజేత ఎర్రుపాలెం :** తుపాను కారణంగా దెబ్బతిన్న పంటలను మధిర ఉద్యాన అధికారి ఏ విష్ణు ,ఎర్రుపాలెం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి బాలకృష్ణ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం పలు పంటపైర్లను పరిశీలించారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని రేమిడిచర్ల, రామవరం, కొత్తపాలెం, గ్రామాల్లోని వర్షం కారణంగా దెబ్బతిన్న పైర్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చూచన సలహాలు సూచించారు. మిరప మరియు కూరగాయల పంటలైన మునగ పంటలను పరిశీలించి వర్షం తగ్గుముఖం పట్టిన వెంటనే నీరు నిలువ లేకుండా చూడాలని,పొలంలో ఉన్న అదనపు నీటిని వెంటనే తొలగించి వరుసల మధ్యలో కాలువలు తెరిచి నీరు త్వరగా బయటికి వెళ్లే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు.పడిపోయిన మొక్కలకు సపోర్ట్ ఏర్పాటు చేసి నిలబెట్టాలన్నారు.అరటి, మిరప,టమాటా వంటి పంటమొక్కలు పడిపోతే వాటిని మళ్లీ నిలబెట్టే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలు కారణంగా పైర్లకు కీటకాలు ఆశించే పరిస్థితులు ఉన్నందున కీటక నాసిని నివారణకు తీసుకువవాల్సిన జాగ్రత్తల గురించి సవివరంగా రైతులకు వివరించారు. ముఖ్యంగా మిరప,టమాటా, దోస పైర్లకు ఆంథ్రక్నోజ్, ఆకు మచ్చలు,ఫలవంటి కుళ్ళరోగాలు ఆశించవచ్చునని, ఆకు మరియు కాయ కుళ్ళు తెగులు నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ (3 గ్రాములు) లేదా మాంకోజెబ్ (2 గ్రాముల) చొప్పున ద్రావణం పిచికారి చేయాలన్నారు. అదేవిధంగావేరు కుళ్ళు నివారణకు నీరు నిలిచిన చోట ట్రైకోడెర్మా, సూడోమోనాస్ ఫ్లోరోసెన్స్ (10 గ్రా/లీ) లేదా కాపర్ ఆక్సి క్లోరైడ్ (3 గ్రా/లీ) చొప్పునమొక్క పొదల్లో పోయాలి.తామర పురుగులు, తెల్ల దోమ వంటివి పెరుగుతాయి కావున వేప నూనె మరియు ఇమిడా క్లోప్రిడ్ లేదా పీప్రోనిల్, ట్రైమెతాక్సిన్ అనే మందులు పిచికారి చేయాల్సి ఉంటుందని ఆ విధంగా పంట నివారణ చర్యలు చేపట్టినచో చీడ, పీడల భారి నుంచి పంటలను కాపాడుకోవచ్చని ఆయన తెలియజేశారు

## పోలీసుల అమరవీరుల త్యాగాలను స్మరిద్దాం రాయికల్ పోలీస్

### రాయికల్ పోలీస్ శాఖ, వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2కే రన్





**అక్షరవిజేత,రాయికల్:** పోలీస్ విధి నిర్వహణలో అమరులైన పోలీస్ సోదరులను స్మరించుకుంటూ, త్యాగాలను, ఉద్యోగంలో చేసిన సేవలను మరవకూడదని రాయికల్ ఏఎస్ఐ దేవేందర్ నాయక్ అన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలో పోలీస్ అమరవీరుల వారోత్సవాలను (సంస్మరణ దినోత్సవాలు) పురస్కరించుకొని జగిత్యాల జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్(ఎస్పీ) అశోక్ కుమార్ ఆదేశాల మేరకు రాయికల్ పోలీస్ శాఖ, వాకర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 2 కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దేవేందర్ నాయక్ మాట్లాడుతూ అమరులైన పోలీసుల త్యాగాలను చేసిన సేవలను స్మరించుకుంటూ భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలుపుదామని అన్నారు. అమరులైన పోలీస్ సోదరుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ రెండు రెండు నిమిషాలు మౌనం పాటించారు2ని:లు మౌనం పాటించారు. కార్యక్రమంలో ఎస్సై దేవేందర్ నాయక్ పోలీసులు తిరుపతి కాంత్ కుమార్ అశోక్ గౌడ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొంగోని భూమగౌడ్, సభ్యులు రమేష్, శేఖర్, శ్రీనివాస్, వేణు, రవీందర్, సత్యనారాయణ, రంజిత్, రత్నాకర్, జి.గంగాధర్, శ్రీధర్,భూమయ్య, మహేష్, మనోహర్, స్వామి సుమారు 50 మంది వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# కారు జోరు.. ప్రచార హోరు..





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో కారు జోరు కొనసాగుతోంది. ఇంటింటికి ప్రచారం చేసిన టిఆర్ఎస్ నేతలు ఎర్రగడ్డ డివిజన్లో పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. మరోవైపు మైనారిటీ ఓట్లు తమకు అనుకూలంగా మలుచుకునేందుకు స్థానిక మసీదుల వద్ద ప్రార్థనలు చేసిన ఓటర్ల వద్దకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కెసిఆర్ హయంలో మైనారిటీలకు టిఆర్ఎస్ చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను వారికి వివరించారు. మరోవైపు సిట్టింగ్ ఎమ్మెల్యేగా మాగంటి గోపీనాథ్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఇదిలా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయలేదని వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కరువు కాల్చి వాత పెట్టాలని ప్రజలను కోరారు. బాకీ కార్డు పేరుతో టిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళుతూ, హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించే వారిని నిలదీయాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. ఇంటింటి ప్రచారం అనంతరం టిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ ఇన్చార్జి రాగిడి లక్ష్మారెడ్డి కార్యకర్తలతో కలిసి పాదయాత్ర చేసి ప్రచార హోరు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, స్థానిక టిఆర్ఎస్ నేతలు హరినాథ్ గౌడ్, మట్టి శీను, బుర్రి యాదగిరి,కర్రీ జంగయ్య,పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు జరగకుండా చూడవలసిన బాధ్యత అందరిదీ!

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్!!






**అక్షర విజేత, శివంపేట :** బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం శివ్వంపేటలో డబ్ల్యూడిసిడబ్ల్యూ (మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ) ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన, పిల్లలు అభివృద్ధిపై అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా గ్రామాలు, తండాల్లో ప్రజలకు అవగాహన కల్పించి బాల్యవివాహాలు జరగకుండా చూడాలన్నారు, బాల్య వివాహాలు జరిగితే అంగన్వాడీ, ఆశా, పంచాయతీ కార్యదర్శులదే బాధ్యతని హెచ్చరించారు. మెదక్ జిల్లాను బాల్యవివాహాలు జరగని జిల్లాగా మార్చాలని తెలిపారు. పిల్లలందరూ బడిలో ఉండాలన్నారు. పిల్లల చేత పనిచేయడం నేరమని తెలిపారు. కిశోర బాలికలకు సంబంధించిన వివరాలు బి ఎల్ ఓల వద్ద ఉండాలన్నారు. కిషోర్ బాలికలు ఎక్కడ చదువుతున్నారు, ఏం చదువుతున్నారు, ఏం చేస్తున్నారు అన్న విషయం తప్పనిసరిగా సేకరించాలని సూచించారు. అనంతరం డిడబ్ల్యూఓ హేమ భార్గవి మాట్లాడుతూ గ్రామాలు తండాల్లో బాల్య వివాహాల నిర్మలనకు అన్ని శాఖల అధికారులు సహకరించాలని తెలిపారు. ఈ సందర్భంగా డబ్ల్యూడిసిడబ్ల్యూ, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ కమలాద్రి, ఐసిడిఎస్ మండల సూపర్వైజర్లు సంతోష, వసుమతి, ఐకెపి, అంగన్వాడి, ఆశ, పంచాయతీ సెక్రటేరియట్ లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మెగా రక్తదాన శిబిరానికి భారీ స్పందన

పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం.







**అక్షర విజేత ఖమ్మం :** రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్కరణ అమరవీరులో వారోత్సవాల్లో భాగంగా ఖమ్మం రూరల్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో నేలకొండపల్లి మార్కెట్ యార్డ్ లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి భారీ స్పందన లభించింది. రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి 1,500 మందిపైగా దాతల నుంచి రక్తం సేకరించారు.. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో లేకపోవడంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారని, ఆరోగ్యవంతులైన ప్రతీ ఒక్కరు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలన్నారు. తలసేమియా రోగులకు ప్రతి15 రోజులకు ఒకసారి రక్తం అవసరం అవుతుందని, అందు కోసమే అమరవీరుల త్యాగాలకు నివాళిగా ఈ మెగా రక్తదాన శిబిరం ఏర్పాట చేసినట్లు తెలిపారు.ఈ శిబిరాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన ఖమ్మం రూరల్, ముదిగొండ, కూసుమంచి, నేలకొండపల్లి మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇటువంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి, సిఐ లు మురళి, రాజు, సంజీవ్,సాగర్, ఎస్ ఐ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం కొనుగోలు చేయాలి!

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ !!



**అక్షర విజేత ,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని ప్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు రైతులు తెచ్చిన ధాన్యాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎట్టిపరిస్థితుల్లో కూడా ఏ ఒక్క రైతు నష్ట పోకుండా దళారులను ఆశ్రయించకుండా చూడాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని అన్నారు. రైతులు తెచ్చిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు అందేలా చూడాలని సంబంధిత అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు , ఆర్డిఓ మైపాల్ రెడ్డి, ఎమ్మార్వో కమలాద్రి, పిఎసిఎస్ సీఈవో మధు యాదవ్, మెదక్ జిల్లా రైతు రక్షణ సమితి గౌరవ అధ్యక్షులు అక్కమోళ్ల మైసయ్య యాదవ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి వేడుకలు



**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండల కేంద్రంలోని పోనుగోడు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సర్దార్ వల్లభభాయి పటేల్ 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై. నర్సుకుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, సర్దార్ వల్లభభాయి పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ, దేశ ఏకీకరణలో సర్దార్ పటేల్ చేసిన సేవలు అపారమైనవని, ఆయన దేశ నిర్మాణానికి ఆదర్శప్రాయుడని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కట్టా శ్రీను, మైనం ప్రభాకర్, నిమ్మల శ్రీనివాస్, పంతంగి శ్రీనివాస్, దొంతగాని నగేష్, ముత్తినేని కోటేశ్వరరావు, మన్నెం మణికుమారి, కుంటిగొర్ల రాంప్రసాద్, కొండ జ్యోతి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు కూడా ఈ సందర్భంగా సర్దార్ వల్లభభాయి పటేల్ జీవిత విశేషాలు, సేవా భావం, జాతీయ ఏకత్వం గురించి ప్రసంగాలు చేశారు.

# ఘనంగా మాజీ భారతప్రధాని స్వర్గీయ ఇందిరగాంధీ వర్ధంతి



**అక్షరవిజేత, రాయికల్ :** రాయికల్ పట్టణ కేంద్రంలో మాజీమంత్రి జీవన్ రెడ్డి నాయకత్వంలో రాయికల్ పట్టణంలోని స్థానిక గాంధీ విగ్రహం వద్ద రాయికల్ పట్టణ, మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిర గాంధీ చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఆమె దేశానికి చేసిన సేవలను, దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీయని నిరుపేదల కోసం రోటి, కప్డా, మకాన్ అనే నిదానంతో జాతీయ ఆహార భద్రతను తీసుకువచ్చిన ఘనత ఆమెకు దక్కుతుందన్నారు. కార్యక్రమంలో రాజారెడ్డి మహిపాల్ రెడ్డి, గంగాధర్ నరసయ్య,రమేష్ భూమయ్య, షాకీర్ ముబీన్, రాకేష్ భూమా గౌడ్, రాజేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల సంస్కరణ దినం సందర్భంగా రక్తదాన శిబిరం

శిబిరం లో పాల్గొన్న ముత్తారం యువత

సీ ఐ వడ్డేపల్లి మురళి పిలుపుతో రక్తదానానికి ముందుకొచ్చిన యువత.





**అక్షర విజేత ముదిగొండ :** పోలీస్ అమరవీరుల సంస్కరణ దినం సందర్భంగా నేలకొండపల్లి కేంద్రం వ్యవసాయ మార్కెట్ లో పోలీస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం కు అపూర్వ స్పందన లభించింది.ఈ శిబిరంలో ముదిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ సిబ్బందితో పాటు ముత్తారం యువత పాల్గొని పెద్దఎత్తున రక్త దానం చేశారు.ఈ సందర్భంగా సీఐ వడ్డేపల్లి మురళి మాట్లాడుతూ అనేక సందర్భాలలో రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు రక్తం అందక చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని, రక్తాన్ని దానం చేస్తే ఆపద సమయంలో ఆదుకొని మరొకరి ప్రాణం కాపాడిన వారు అవుతారని అన్నారు.రక్తదాన సభలో పాల్గొన్న యువతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ముత్తారం యువత, నారపొంగు కిరణ్,నారపొంగు జానీ,నారాపొంగు వాసు,కుక్కల గోపి,కాలపొంగు శ్రీను, నారాపొంగు ఉపేందర్,నేలవెల్లి ప్రభాకర్ రావు, అమరబోయినరామయ్య,మిరియాల నందు, తాళ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలి బిజెపి రాయికల్ శాఖ



**అక్షరవిజేత, రాయికల్:** రాయికల్ మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరి పంట మొత్తం నేల వాలి నీటిపాలైందని వారం రోజులు అయితే పంట చేతికి వస్తుందని ఆశపడ్డ రైతులకు నిరాశ మిగిలిందని రాయికల్ పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొందని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే యుద్ధ ప్రాతిపదికన పంట నష్టాన్ని అంచనా వేసి ఎకరానికి ?40000 చొప్పున నష్టపరిహారాన్ని అందించాలని కోరారు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి రైతాంగం పై చిత్తశుద్ధి లేకనే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం అమలు చేయడం లేదని కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి రైతు డిక్లరేషన్ హామీకి అనుగుణంగా సమగ్ర పంటల బీమా పథకాన్నికూడా తీసుకురాలేదని ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో రైతులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంట నష్టపోయిన ర్కెతులు బీజేపి పట్టణ అధ్యక్షులు కుర్మ మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి కునారపు భూమేష్, ఉపాధ్యక్షులు అల్లే నర్సయ్య, సింగని సతీష్, ఎల్లాగౌడ్, కార్యదర్శి చందరమేష్, క్కెరం సుదర్సన్. మచ్చ శంకర్ ఐటీ సెల్ కన్వీనర్ కట్కం కిషోర్ పాల్గొన్నారు.

# తుర్కపల్లిలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు



**తుర్కపల్లి అక్షర విజేత :** ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశంలో ఉన్న సంస్థానాలన్నిటిని ఆయన రాజకీయ చాతుర్యంతో దేశంలో కలపడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ చాంద్ పాషా ,సీనియర్ నాయకులు కందుకూరి చిన్న చలమయ్య ,పెండెం నరసింహులు, గోనె కృష్ణ, రాజు, కందుకూరి వేణు, డొంకెన ప్రభాకర్ ,మాడోత్తు సురేష్ నాయక్ ,మోహన్ నాయక్, కానుగంటి భాను పాల్గొన్నారు

# తుర్కపల్లిలో ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**తుర్కపల్లి అక్షర విజేత :** తుర్కపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం హాస్పిటల్ లో రోగులకు పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి.మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మమత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జివిలికపల్లి శ్రీనివాస్, బీసీ సెల్ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, మాజీ సర్పంచ్ సోముల వెంకటేష్, ఎస్సీ సెల్ నాయకులు సోన్నాయిల రఘు ,బీసీ సెల్ నాయకులు రామగొని వెంకటేష్, పనగట్ల సుదర్శన్, పసుల సత్యనారాయణ, ఇందిరానగర్ కనకయ్య, రాజాలు, హనుమంతు నాయక్, బాలు నాయక్ , పలుగుల జనార్ధన్, పలుగుల శ్రీనివాస్, అమరేందర్, చాడ కరుణాకర్ రెడ్డి, బోయిని కొండల్, రత్నాల చంద్రశేఖర్, పాల్గొన్నారు

# కె వి పి ఎస్ జిల్లా నేత మనోహర్ ను పరామర్శించిన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

ప్రజా సంఘాల రాష్ట్ర నేతలు

సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి పరామర్శ







**అక్షర విజేత ఖమ్మం:-** ఇటీవల బైక్ స్కిడ్ అయ్యి కాలుకు గాయమై ఇంటి వద్ద ఖమ్మంలోని ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ ను సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పరామర్శించారు ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ గాయంతో బాధ పడుతున్న మనోహర్ త్వరగా కోలుకొని తిరిగి ప్రజా పోరాటాల్లోకి రావాలని ఆకాంక్షించారు. ఆయన్ను పరామర్శించిన వారిలో ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం డి అబ్బాస్, కేవీపీస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు, గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరామ్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు అన్నవరపు కనకయ్య, ఏ జే రమేష్, కేవీపీస్ జిల్లా ఉపాధ్యక్షులు పాపిట్ల సత్యనారాయణ, వెంకట్, మందుల వెంకన్న, కుటుంబ సభ్యులు నందిపాటి పావని, గుజ్జునూరి సతీష్, స్వప్న, మర్రి బాబూరావు తదితరులున్నారు. తన ఇంటికి వచ్చి పరామర్శించిన రాష్ట్ర నాయకత్వానికి మనోహర్ కృతజ్ఞతలు తెలిపారు.

# పడిపోతే ప్రమాదమే.!

కరెంటు సార్ జర చూడండి..!

కింద ఏరులై పారుతున్న జలపాతం ఒరిగి ఉన్న కరెంటు స్తంభం





**అక్షర విజేత గోపాల్పేట్, రేవల్లి :** వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రం నుండి కొంకలపల్లి గ్రామ మధ్యగల సరిహద్దున విద్యుత్ స్తంభం గత వానలకు కురిసిన నీళ్లు కల్మెట్ క్రింది భాగాన జలపాతగా పారుతుండడం జరిగింది. ఆ కల్మటుకు ఎదురుగా 11కేవీ, 33కేవీ ఓ విద్యుత్ స్తంభం పూర్తిగా ఒరిగి పడిపోవడానికి సిద్ధంగా ఉంది. అదేవిధంగా కింద నీళ్ల తాకిడికి స్థలం ఇలా ఓరికి ఉండొచ్చు అని పలువురు అంటున్నారు. కావున విద్యుత్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని స్తంభాన్ని యధావిధిగా ఏర్పాటు చేయాలని ఆ చుట్టూ ఉన్న పంట పొలాల రైతులు అంటున్నారు

# ఉమాకేదారీశ్వర ఆలయంలో పూజలు నిర్వహించిన రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి

### ప్రాతినిధ్యం పరమాత్ముని పూజించాలి

### స్వామివారికి పాదపూజ చేసిన శ్యామసుందర్ దంపతులు





**అక్షరవిజేత,పాపన్నపేట :** ప్రతి ఒక్కరు భక్తిని అలవర్చుకొని ప్రతి నిత్యం భగవంతున్ని పూజించాలని రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి అన్నారు. శుక్రవారం పాపన్నపేట మండల పరిధిలోని నాగసాన్ పల్లి లో గల శ్రీ ఉమాకేదారేశ్వర దేవాలయంలో పవిత్ర కార్తీక పూజా కార్యక్రమంలో భాగంగా శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారు మాట్లాడుతూ భగవంతుడు సేవే మాధవసేవ అన్నారు. ప్రతినిత్యం ప్రతి ఇంట్లో నిత్యం పూజలు చేయడం మనశ్శాంతి ఉంటుందని, ఆ భగవంతుడి కృప అందరిపై ఉంటుందని అన్నారు. భగవంతుణ్ణి పూజిస్తే అంతా శుభమే జరుగుతుందన్నారు. పవిత్ర కార్తీకమాసంలో ఆలయాలలో ప్రమిదలను వెలిగించాలని కోరారు. పెమ్మరాజు శ్యామసుందర్ దంపతులు స్వామివారికి పాదపూజ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాజశేఖర్ శర్మ, శ్యామ్ సుందర్ శర్మ, రామ్ శర్మ, సత్యం పంతులు, భూమయ్య, నర్సింలు గుప్తా,ఇంద్రసేనారెడ్డి, ఎర్రం రవీందర్ గుప్తా, యాబన్న, రవీందర్,భూషణం, సాయిబాబా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సామినేని రామారావు దారుణ హత్యనుతీవ్రంగాఖండిస్తున్నాం

### తాతా మధుసూదన్ ఎమ్మెల్సీ బి.ఆర్.ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు.



**అక్షర విజేత ఖమ్మం:-** సిపిఎం సీనియర్ నాయకులు, రైతు సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి సామినేని రామారావు దారుణ హత్యను బిఆర్ఎస్ పార్టీ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. రామారావు గారి దారుణ హత్య ఖమ్మం జిల్లాలో క్షీణిస్తున్న శాంతి భద్రతలకు అద్దం పడుతుంది. కాంగ్రెస్ పార్టీ కోల్పోతున్న ఉనికిని కాపాడటం కోసం జిల్లాలో హత్యా రాజకీయాలకు తెర లేపటం సిగ్గుచేటైన విషయం. సామినేని రామారావు ని హత్య చేసిన వ్యక్తులను మరియు హత్యకు ప్రేరేపించిన శక్తులను తక్షణమే అరెస్టు చేసి చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. రామారావు కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా కమిటీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

# దమ్మాగూడ చౌరస్తా నుండి సాకేత్ వరకు భారీ ఎత్తున 2కె రన్

**అక్షర విజేత గరిడేపల్లి :** సూర్యాపేట జిల్లా









పోలీస్ అధికారి కె. నరసింహ శుక్రవారం గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ కార్యక్రమంలో భాగంగా సందర్శించారు. స్టేషన్‌కి చేరుకున్న ఎస్పీకి సిఐ చరముందరాజు, ఎస్సై చలిగంటి నరేష్ స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ సిబ్బంది గౌరవ వందనం అందజేశారు. ఎస్పీ స్టేషన్ రికార్డులు, దస్త్రాలను పరిశీలించి సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. బాధితుల సమస్యలకు సత్వర పరిష్కారం జరుగుతుందా లేదా అన్నది కూడా ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కే నరసింహ ఫ్రంట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా ముందు మాట్లాడుతూ "గరిడేపల్లి పెద్ద మండలం కావడంతో పైలట్ ప్రాజెక్ట్ కింద ప్రత్యేకంగా తీసుకున్నాం. హుజూర్నగర్ సర్కిల్ పరిధిలో 150 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. ఇందులో గరిడేపల్లిలోనే 60 సీసీ కెమెరాలు ఉన్నాయి. ఇవి దొంగతనాలు, రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచి, ఆకతాయిలకు తావు ఇవ్వడం లేదు" అని తెలిపారు అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తగ్గాయని, గంజాయి సరఫరా, గలాటాలు, ఆకతాయి చేష్టలపై సిబ్బందికి నిఘా పెంచాలని సూచించారు. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా తగ్గిందని, ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని చెప్పారు. "ప్రజల భద్రతే పోలీస్‌ల ప్రధాన కర్తవ్యమని, దొంగలు ఈ ప్రాంతం వైపు చూడకూడదనిపించేలా సీసీ కెమెరా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాం" అన్నారు ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ చరముందరాజు, ఎస్సై చలిగంటి నరేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎర్ర గడ్డలో బీ ఆర్ ఎస్ ఇంటింటికి ప్రచారం





**అక్షర్ విజేత, హైదరాబాద్ బ్యూరో:** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు విస్తృత స్థాయిలో ఎన్నికల ప్రచారం నిర్వహించినట్లు బిఆర్ఎస్ నేతలు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డి తెలిపారు. ఎర్రగడ్డ డివిజన్ క్లస్టర్ ఇన్‌చార్జిలు అవుల రవీందర్ రెడ్డి, రాజనార్సు, స్వయంగా పాల్గొని ఇంటింటికి ప్రచారం నిర్వహించామన్నారు. ప్రజల మద్దతు కోరుతూనే, ఓటర్లను చైతన్యపరిచ్చినట్లు వెల్లడించారు. ఎర్రగడ్డ పరిధిలోని ప్రజలతో చర్చించి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోమిన్ పేట్ మండలంలో తన మార్క్ పాలన ప్రారంభించిన యంగ్ అండ్ డైనమిక్ అధికారి సృజన సాహిత్య











**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** మోమిన్ పేట్ మండలంలో ప్రజాసేవా పునాదులను బలపరిచే దిశగా అడుగులు వేస్తున్న యంగ్, ఎనర్జిటిక్ మండల అభివృద్ధి అధికారి సృజన సాహిత్య .బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటి తనిఖీ పర్యటనను శుక్రవారం కేసారం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కేసారం గ్రామపంచాయతీ పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను స్వయంగా పరిశీలించారు. గ్రామ పంచాయతీ రికార్డులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు, నర్సరీ అభివృద్ధి పనులు వంటి అంశాలను విస్తృతంగా తనిఖీ చేశారు సాధారణంగా అధికారులు పర్యటనలు సర్వసాధారణం అయినా, సృజన సాహిత్య తనిఖీ ప్రత్యేకత ఏమిటంటే ప్రతి అంశాన్ని లోతుగా అధ్యయనం చేసి, చిన్న చిన్న సమస్యలనైనా గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవడం. గ్రామ ప్రజలతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని, పరిష్కార మార్గాలను సూచించడం ద్వారా ఆమె ప్రజల్లో విశ్వాసాన్ని నింపారు. తనిఖీ సందర్భంగా సృజన సాహిత్య అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన సూచనలు ఇచ్చారు"ప్రతి ప్రభుత్వ పథకం ప్రజల ముంగిటకు చేరేలా కృషి చేయాలి. పారదర్శకత, సేవా ధోరణి మన పాలన యొక్క పునాది కావాలి" అని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ, మొదటి పర్యటనలోనే ఇంత శ్రద్ధ, ఇంత క్రమశిక్షణతో తనిఖీ చేయడం నిజంగా అభినందనీయమైందని,మా మండలానికి ఇలాంటి చురుకైన అధికారి రావడం అదృష్టం అని సంతోషం వ్యక్తం చేశారు. ఈ విధంగా తన పాలన ప్రారంభం నుంచే క్రమశిక్షణ, పారదర్శకత, ప్రజాసేవ అనే మూడు మూల సూత్రాలతో ముందుకు సాగుతున్న సృజన సాహిత్య , మోమిన్ పేట్ మండలంలో అభివృద్ధి కొత్త దశకు నాంది పలికినట్లు భావిస్తున్నారు. ప్రజల హృదయాల్లో నిలిచే అధికారిసృజన సాహిత్య ప్రజల కోసం, పారదర్శక పాలన కోసం తీసుకున్న ఈ అడుగులు అభినందనీయం.అని గ్రామ ప్రజలు అన్నారు.

# కంగ్టి లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా టుకే రన్,ర్యాలీ ఎస్ఐ దుర్గారెడ్డి

**అక్షర విజేత,కంగ్టి :** సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలంలో శుక్రవారం ఎస్ఐ దుర్గా రెడ్డి ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్, ఒక 150 వ జయంతిని పురస్కరించుకొని టుకె రన్,ర్యాలీని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ భారతదేశపు ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభ్,భాయ్ లడ్బా, ఝువేర్‌భాయ్ దంపతులకు 1875, అక్టోబరు 31న గుజరాత్ లోని నాడియార్‌లో జన్మించారని అన్నారు. సర్దార్ పటేల్,ప్రముఖ స్వాతంత్ర్య యోధుడిగానే కాకుండా స్వాతంత్ర్యానంతరం సంస్థానాలు భారతదేశములో విలీనం కావడానికి గట్టి కృషిచేసిన మహనీయుడని అన్నారు.హైదరాబాదు, జునాగఢ్ లాంటి సంస్థానాలు భారతదేశములో విలీనం చేసిన ఘనత పటేల్,కె దక్కిందని అన్నారు.ఇంగ్లాండులో బారిష్టరు పట్టా పుచ్చుకొని స్వదేశానికి తిరిగివచ్చి దేశంలో జరుగుతున్న జాతీయోద్యమానికి ఆకర్షితుడై బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా, మహాత్మాగాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న స్వాతంత్ర్యోద్యమంలో పాలు పంచుకున్నారని అన్నారు.బార్డోలిలో జరిగిన సత్యాగ్రహానికి నాయకత్వం వహించి విజయవంతం



చేయడమే కాకుండా తాను దేశప్రజల దృష్టిని ఆకర్షించేలా చేశారని అన్నారు.బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమంలోనే కాకుండా దేశప్రజల సంక్షేమం కోసం అనేక సాంఘిక ఉద్యమాలను చేపట్టారని అన్నారు. 1931లో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షత వహించారు.భారత రాజ్యాంగం రచనలో ప్రముఖ పాత్ర వహించారు.రాజ్యాంగ రచనలో అతిముఖ్యమైన ప్రాథమిక హక్కుల కమిటీకి చైర్మెన్‌గా వ్యవహరించారు అని అన్నారు.స్వాతంత్ర్యానంతరం జవహర్ లాల్ నెహ్రూ,నేతృత్వంలోని కేంద్రమంత్రిమండలిలో హోంశాఖ మంత్రి గానూ, భారత ఉప ప్రధాన మంత్రి గానూ బాధ్యతలను నిర్వహించారు. దేశవిభజన అనంతరం అనేక ప్రాంతాలలో జరిగిన అల్లర్లను చాకచక్యంతో అణచివేశారు.నెహ్రూ మంత్రిమండలిలో ఉన్ననూ అనేక విషయాలలో నెహ్రూతో విభేదించారు.నెహ్రూ శాంతికాముకతను కాదని అనేక పర్యాయాలు బలప్రయోగం చేపట్టి సఫలుడైనారు.కేవలం 40 మాసాలు మాత్రమే పదవిలో ఉన్ననూ అనేక దేశ సమస్యలను తనదైన పద్ధతితో పరిష్కరించి 1950 డిసెంబర్ 15న మరణించారు. మరణించిన 4 దశాబ్దాల అనంతరం 1991లో భారత ప్రభుత్వం భారతరత్న బిరుదును ప్రకటించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువజన సంఘాల నాయకులు,విద్యార్థిని విద్యార్థులు, పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఐక్యమత్యం, పౌరుల ఐక్యమత్యం కోసమే రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం



### జిల్లా కలెక్టర్ నందలాల్ పవార్

### జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్









**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** జిల్లా కేంద్రంలో ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం. 1000 మందికి పైగా పౌరులతో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం. కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ. ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవం మరియు పోలీసు అమరవీరుల వారోత్సవాలు ముగింపు సందర్భంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజ్ చౌరస్తా నుండి మినీ ట్యాంక్ బండ్ వరకు 1000 మందికి పైగా పౌరులు, యువత, విద్యార్థులతో కలిసి ఘనంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ నందలాల్ పవార్ ఐఏఎస్, ఇలా ఎస్పీ నరసింహ ఐపిఎస్ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం నందు దేశ ఐక్యమత్యం, పౌరుల ఐక్యమత్యము, దేశ భద్రత దేశ సమగ్రత మరియు దృఢమైన యువత తెలిపే పాటలు నినాదాలతో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నందలాల్ పవర్ ఐఏఎస్ మాట్లాడుతూ భారతదేశ ఉక్కుమనిషి గా ప్రసిద్ధి చెందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశ స్వతంత్ర అనంతరం భారతదేశమంతా ఏకీకృతంగా ఉండాలని దేశంలో ఉన్న సుమారు 560 కి పైగా సంస్థానాలను ఏకీకృతం చేసి భారత దేశ ఐక్యమత్యాన్ని చాటారని అన్నారు. ఈ సందర్భంగా ఈయన జయంతిని జాతీయ ఐక్యమత్య దినోత్సవం గా నిర్వహించుకోవడం జరుగుతుందని దీనిలో భాగంగా ఈరోజు సూర్యాపేట జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన వాక్ అండ్ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నందు ఇంత పెద్ద ఎత్తున యువత పాల్గొనడం అభినందనీయమని అన్నారు. దేశ సమగ్రతను దేశ భద్రతను దేశ ఐక్యమత్యాన్ని చాటడంలో యువత ముందుండాలని చెడు అలవాట్లకు చెడు పనులకు దూరంగా ఉంటూ మహానుభావులకు ఘనమైన నివాళి ఘటించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల వారోత్సవాలు పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమం ముగింపు మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి జాతీయ ఐక్యమత్య దినోత్సవం సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఘనంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని వెయ్యి మంది పౌరులతో జిల్లా కేంద్రంలో ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల చౌరస్తా నుండి సద్దల చెరువు వరకు నిర్వహించడం జరిగిందన్నారు ఇంత పెద్దనాన్న ఎత్తున యువత ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమని తెలిపారు. స్వతంత్ర అనంతరం భారతదేశంలో విడివిడిగా ఉన్న సుమారు 560 సంస్థానాలను ఏకీకృతం చేసి ఒక దృఢమైన దేశంగా నిర్మించడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి మరువలేనిదని ఆయన సేవలను గుర్తు చేస్తూ ప్రతి సంవత్సరం 31 అక్టోబర్ ను జాతీయ సమైక్యత దినోత్సవం గా నిర్వహిస్తున్నామని దీనిలో భాగంగానే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఆ మహానుభావుడి ఆశయాలను ముందుకు తీసుకెళుతూ యువత పౌరులు సన్మార్గంలో నడవాలని, సత్ప్రవర్తతో ఉండాలని దృఢమైన ఐకమత్యం గల భారతదేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమం నందు డిసిఆర్బి డిఎస్పి రవి, ఆర్టీఏ అధికారి జయప్రకాష్ రెడ్డి, జిల్లా ఫైర్ అధికారి కృష్ణా రెడ్డి, ఎం ఆర్ ఓ కృష్ణ, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, జైల్ సూపరింటెండెంట్ సుధాకర్, ఎక్సైజ్ సర్కిల్ అధికారి మల్లయ్య, ఫైర్ స్టేషన్ ఎస్సై జానయ్య, పట్టణ ఎస్సై లు, సాయిరాం, మహేందర్ నాథ్, శివతేజ, ఎస్సై లు సురేష్, అశోక్, రాజశేఖర్, సాయిరాం, పోలీసు సిబ్బంది, విద్యార్థులు, యువత అన్నారు.

# కంటోన్మెంట్ పరిధిలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి కసరత్తు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలో నిర్మిస్తున్న ఎలివేటర్ కారిడార్ తో ట్రాఫిక్ సమస్యలు ఎదురు కావడం తో ట్రాఫిక్ అధికారులతో చర్చించినట్లు బోర్డు నామినేటెడ్ సభ్యురాలు నర్మదా మల్లికార్జున్ తెలిపారు. ట్రాఫిక్ సమస్య పై స్థానిక పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఆదేశాలతో ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే, ఏసిపి శంకర్ రాజుతో మాట్లాడి పలు సూచనలు ఇచ్చినట్లు వివరించారు. కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలో బలంరాయి చౌరస్తా మీదగా మళ్లించిన దారులను పరిశీలించి, స్థానిక ట్రాఫిక్ ఏసిపి డీసీపీతో సమన్వయం చేశారు. ఇక కంటోన్మెంట్ సీఈఓ ఇంటి నుండి ప్యారడైజ్ వరకు వన్ వే చేయడంతో వాహనదారులకు కాస్త ఉపసంహానం కలుగుతుందన్నారు. రాబోయే ఒకటి రెండు రోజులో మరిన్ని కొత్త మార్గాలు అన్వేషించి ఈ ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూస్తామని బానుక నర్మద మల్లికార్జున్ మీడియా కు తెలిపారు.

# సీపీఎం నేత దారుణ హత్య మాజీ ఎంపీ నామ ఖండన



**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం జిల్లా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో సీపీఎం సీనియర్ నేత సామినేని రామారావు హత్యకు గురికావడం పట్ల బిఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు.ప్రశాంతంగా ఉంటున్న ఖమ్మం లో హత్య రాజకీయాలు సరికావు అని తెలిపారు. ప్రజాస్వామ్యంలో విభిన్న అభిప్రాయాలు సహజం కాని, వాటిని హింసతో ఎదుర్కోవడం ప్రమాదకరం అని నామ పేర్కొన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన దోషులను త్వరితగతిన పట్టుకొని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇటువంటి దారుణ సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర చర్యలు తీసుకోవాలని కోరారు. రామారావు మృతి పట్ల ఆయన కుటుంబ సభ్యులకు నామ నాగేశ్వరరావు తన ప్రగాఢ సంతాపం తెలిపారు.

# డయాబెటిస్ ఉన్నవారు కోడిగుడ్లను తినవచ్చా..? అసలు కోడిగుడ్లను ఎవరు తినకూడదు..?



కోడిగుడ్లను తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయన్న విషయం అందరికీ తెలిసిందే. కోడిగుడ్లను చాలా మంది ఇష్టంగా తింటుంటారు. వీటితో అనేక రకాల వంటలను కూడా చేస్తుంటారు. కోడిగుడ్లలో మన శరీరానికి కావల్సిన దాదాపు అన్ని పోషకాలు ఉంటాయి. అందుకనే గుడ్లను సంపూర్ణ పౌష్టికాహారంగా పోషకాహార నిపుణులు చెబుతుంటారు. అయితే కోడిగుడ్లను తినే విషయంలో చాలా మందికి అనేక సందేహాలు ఉంటాయి. కోడిగుడ్లను అసలు ఎవరు తినకూడదు..? షుగర్ ఉన్నవారు గుడ్లను తినవచ్చా..? కోడిగుడ్లను ఎంత మోతాదులో తినాలి..? వీటిని అధికంగా తింటే ఎలాంటి దుష్పరిణామాలు కలుగుతాయి..? అన్న విషయాలపై చాలా మందికి సందేహాలు వస్తుంటాయి. ఇక వీటికి నిపుణులు ఏమని సమాధానాలు చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

**డయాబెటిస్ ఉంటే..?**

డయాబెటిస్ ఉన్నవారు కోడిగుడ్లను తినాలా.. వద్దా.. అని సందేహిస్తుంటారు. అయితే డయాబెటిస్ ఉన్నప్పటికీ కోడిగుడ్లను తినవచ్చు. మానేయాల్సిన పనిలేదు. కానీ మోతాదులోనే తినాలి. కోడిగుడ్డులో ఉండే పచ్చ సొన తీసేసి తినాల్సి ఉంటుంది. లేదంటే శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. దీంతో ఇన్సులిన్ నిరోధకత ఏర్పడుతుంది. ఫలితంగా షుగర్ లెవల్స్ పెరుగుతాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు కోడిగుడ్లను తినే విషయంలో జాగ్రత్తలను పాటించాల్సి ఉంటుంది. అమెరికన్ డయాబెటిస్ అసోసియేషన్ (ఏడీఏ) చెబుతున్న ప్రకారం ఆరోగ్యవంతమైన వ్యక్తి రోజుకు 2 గుడ్లను తినవచ్చు. లేదా వారంలో 7 నుంచి 12 గుడ్ల వరకు తినవచ్చు. కానీ డయాబెటిస్ ఉన్నవారు మాత్రం రోజూ ఒక గుడ్డును తిన్నా అందులోని పచ్చ సొనను తీసి తినాల్సి ఉంటుంది.

**ఎవరు తినకూడదు..?**

కోడగుడ్లలో హై క్వాలిటీ ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. అనేక విటమిన్లు, మినరల్స్ కూడా సమృద్ధిగాలభిస్తాయి. కనుక కోడిగుడ్లను తింటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. కోడిగుడ్లలో ఉండే ప్రోటీన్లు కడుపు నిండిన భావనను కలిగిస్తాయి. దీని వల్ల ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉండేలా చేస్తుంది. ఇక గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు కోడిగుడ్లను అసలు తినకూడదు. ఎందుకంటే రక్త నాళాల్లో క్లాట్స్ ఏర్పడే అవకాశం ఉంటుంది. ఇది మళ్లీ హార్ట్ ఎటాక్ కు దారి తీయవచ్చు. కనుక గుండె సమస్యలు ఉన్నవారు గుడ్లను తినకూడదు, లేదా డాక్టర్ సూచన మేరకు తినాల్సి ఉంటుంది.

**పోషకాలు అధికం..**

అలర్జీలు ఉన్నవారికి కొన్ని రకాల ఆహారాలు పడవు. సోయా అలర్జీలు ఉన్నవారికి కోడిగుడ్లు పడవు. కనుక అలాంటి వారు కూడా కోడిగుడ్లను తినకడూదు. అధిక కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నవారు కూడా గుడ్లకు దూరంగా ఉండాల్సి ఉంటుంది. లేదంటే గుండెపై భారం పడి స్ట్రోక్స్ వచ్చే ప్రమాదం ఉంటుంది. ఒక మీడియం సైజ్ కోడిగుడ్డును తినడం వల్ల మనకు 72 క్యాలరీల శక్తి లభిస్తుంది. 6 గ్రాముల ప్రోటీన్లు, 5 గ్రాముల కొవ్వులు, 186 మిల్లీగ్రాముల కొలెస్ట్రాల్ లభిస్తాయి. అలాగే విటమిన్ బి12, డి, బి2, సెలీనియం, కోలిన్ వంటి పోషకాలు గుడ్లలో అధికంగా ఉంటాయి. ఆరోగ్యవంతులు అయినా సరే కోడిగుడ్లను మోతాదులోనే తినాలి. అధికంగా తింటే శరీరంలో కొలెస్ట్రాల్ పెరిగిపోతుంది. అలర్జీలు వచ్చే అవకాశాలు ఉంటాయి. జీర్ణశక్తి మందగిస్తుంది. సాల్మొనెల్లా బ్యాక్టీరియా బారిన పడి ఫుడ్ పాయిజనింగ్ అయ్యే అవకాశాలు ఉంటాయి. కనుక కోడిగుడ్లను తినే వారు ఈ జాగ్రత్తలను పాటిస్తూ వాటిని తింటే ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌కి జిల్లా ఎస్పీ కె. నరసింహ సందర్శన

## సీసీ కెమెరాలతో నిఘా బలోపేతం







**అక్షర విజేత గరిడేపల్లి :** సూర్యాపేట జిల్లా పోలీస్ అధికారి కె. నరసింహ శుక్రవారం గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ కార్యక్రమంలో భాగంగా సందర్శించారు. స్టేషన్‌కి చేరుకున్న ఎస్పీకి సిఐ చరముందరాజు, ఎస్సై చలిగంటి నరేష్ స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ సిబ్బంది గౌరవ వందనం అందజేశారు. ఎస్పీ స్టేషన్ రికార్డులు, దస్త్రాలను పరిశీలించి సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. బాధితుల సమస్యలకు సత్వర పరిష్కారం జరుగుతుందా లేదా అన్నది కూడా ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కే నరసింహ ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా ముందు మాట్లాడుతూ "గరిడేపల్లి పెద్ద మండలం కావడంతో పైలట్ ప్రాజెక్ట్ కింద ప్రత్యేకంగా తీసుకున్నాం. హుజూర్నగర్ సర్కిల్ పరిధిలో 150 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. ఇందులో గరిడేపల్లిలోనే 60 సీసీ కెమెరాలు ఉన్నాయి. ఇవి దొంగతనాలు, రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచి, ఆకతాయిలకు తావు ఇవ్వడం లేదు" అని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తగ్గాయని, గంజాయి సరఫరా, గలాటాలు, ఆకతాయి చేష్టలపై సిబ్బందికి నిఘా పెంచాలని సూచించారు. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా తగ్గిందని, ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని చెప్పారు. "ప్రజల భద్రతే పోలీస్‌ల ప్రధాన కర్తవ్యమని, దొంగలు ఈ ప్రాంతం వైపు చూడకూడదనిపించేలా సీసీ కెమెరా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాం" అన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ చరముందరాజు, ఎస్సై చలిగంటి నరేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ మొక్కలు మీ ఇంట్లో ఉంటే ఎలాంటి రోగాలు ఉండవు.. సీజనల్ వ్యాధులు రావు..!



వర్షాకాలంలో చాలా మందికి సహజంగానే దగ్గు, జలుబు వంటి సమస్యలతోపాటు జ్వరాలు కూడా వస్తుంటాయి. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటే ఈ వ్యాధులు అంత సులభంగా తగ్గవు. కనుక మనం అన్ని సీజన్లలోనూ రోగ నిరోధక శక్తిని అధికంగా కలిగి ఉండాలి. అందుకు గాను పలు రకాల మొక్కలు మనకు ఎంతో మేలు చేస్తాయి. ఆయుర్వేద ప్రకారం పలు రకాల మొక్కలు మనకు అద్భుతమైన ఆరోగ్యప్రయోజనాలను అందిస్తాయి. అలాంటి మొక్కల్లో కొన్నింటిని మనం ఇంట్లో పెంచుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. ముఖ్యంగా ఈ మొక్కలను వర్షాకాలం సీజన్‌లో కచ్చితంగా ఇంట్లో పెంచుకోవాలి. దీంతో ఎప్పటికప్పుడు ఆయా మొక్కల ఆకులను మనం తాజాగా సేకరించి ఉపయోగించుకోవచ్చు. ఇక మనం ఈ సీజన్‌లో ఇంట్లో కచ్చితంగా పెంచుకోవాల్సిన మొక్కలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. తులసి, పుదీనా.. తులసి మొక్క దాదాపుగా అందరి ఇళ్లలోనూ ఉంటుంది. దీన్ని ఆధ్యాత్మిక పరంగా ఇంట్లో పెట్టుకుంటారు. కానీ ఆయుర్వేద ప్రకారం తులసి మనకు ఎంతగానో ఉపయోగపడుతుంది. పలు వ్యాధులను నయం చేస్తుంది. ఒక వేళ ఆధ్యాత్మిక పరంగా ఈ మొక్కను ఇంట్లో పెంచుకోకపోయినా ఆరోగ్యం దృష్ట్యా అయినా కూడా ఈ మొక్కను ఇంట్లో పెంచుకోవాలి. తులసి ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఇవి మనల్ని రోగాల నుంచి రక్షిస్తాయి. సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. దగ్గు, జలుబు, జ్వరం తగ్గేలా చేస్తాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. తులసి ఆకులను 3 లేదా 4 తీసుకుని ఉదయం పరగడుపునే నేరుగా అలాగే తినాలి. లేదా తులసి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను అయినా తాగవచ్చు. దీంతో ఆరోగ్యంగా ఉంటారు. ఇక పుదీనా మొక్కలను కూడా ఇంట్లో పెంచుకోవాల్సి ఉంటుంది. ఈ ఆకులు కూడా మనకు ఎంతగానో ఉపయోగపడతాయి. రోగాలను నయం చేస్తాయి. ఈ ఆకులను వంటల్లోనూ ఉపయోగించుకోవచ్చు. వాము, కలబంద.. వాము మొక్కలను కూడా ఇంట్లో పెంచుకోవాలి. ఇవి జీర్ణకోశ, శ్వాసవ్యవస్థ సమస్యలను తగ్గిస్తాయి. వాము ఆకులను కూరల్లో వేసుకోవచ్చు. లేదా ఈ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. ఈ ఆకుల రుచి ఘాటుగా ఉంటుంది కనుక నేరుగా తినలేరు. దగ్గు, జలుబు, అజీర్తి వంటి సమస్యలను తగ్గించేందుకు ఈ ఆకులు ఎంతో మేలు చేస్తాయి. అలాగే కలబందను కూడా ఇంట్లో కచ్చితంగా పెంచుకోవాలి.

# సెల్ఫీ.. మరింత స్టయిలిష్‌గా!

చిన్నాపెద్దా తేడాలేకుండా ఈరోజుల్లో అందరికీ నచ్చిన పదం.. సెల్ఫీ! ఏ ప్రదేశానికి వెళ్లినా, ఎవ్వరిని కలిసినా.. ఒక సెల్ఫీ దిగడం ఇప్పుడు సాధారణమై పోయింది. దాన్ని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడం.. లైక్‌లు, కామెంట్లు చూసి సంతోషించడం.. ఫ్యాషన్‌గా మారింది. మరి.. ఏమిటా సెల్ఫీ? దాన్ని మరింత స్టయిలిష్‌గా తీసుకోవడం ఎలా? మరిన్ని లైక్‌లు కొల్లగొట్టలాంటే.. ఎలాంటి చిట్కాలు పాటించాలి? పదండి.. తెలుసుకుందాం! సెల్ఫీ.. అంటే స్వీయ చిత్రం. మనల్ని మనమే ఫొటో తీసుకోవడం. ఒకప్పుడు మన కెమెరాతో మన ఫొటో తీసుకోవాలంటే.. వెంట ఒకరు ఉండాల్సిందే! కెమెరానువారికి ఇచ్చి.. మనకు నచ్చేలా ఫొటో తీయించుకునేవాళ్లం. అయితే.. కెమెరా లేకపోయినా, ఎప్పుడూ మన చేతిలోనే ఉండే స్మార్ట్‌ఫోన్ కెమెరాతో.. మనకి నచ్చినట్టుగా మన ఫొటో మనమే తీసుకోవడమే సెల్ఫీ అంటే! దాదాపు ఒక దశాబ్దం క్రితం వరకూ మనం ఇలాంటి ఆలోచన చేసి ఉండం. కానీ, ఈ డిజిటల్ యుగంలో.. కొత్తకొత్త స్మార్ట్‌ఫోన్‌ల రాకతో సెల్ఫీలు తీసుకోవడం చాలా సులువైంది. దీనికి ప్రత్యేకంగా కెమెరా అవసరం లేదు. మన ఫొటో తీయడానికి ఇంకొకరి మీద ఆధారపడాల్సిన అవసరం అంతకన్నా లేదు. ఎప్పుడైనా.. ఎక్కడైనా.. మన సెల్ఫీ మనమే తీసుకోవచ్చు. ఆ జ్ఞాపకాల్ని భద్రంగా దాచుకొని.. మనకు దగ్గరైన వాళ్లతో పంచుకోవచ్చు. మనం ఏ పర్యటనకు వెళ్లినా, మనవాళ్లు ఎవరు కలిసినా.. ఆ మధుర క్షణాలను, అనుభూతులను సెల్ఫీల రూపంలో నిక్షిప్తం చేసుకోవచ్చు.

**సెల్ఫీ.. టిప్స్!**

మరి ఇంత ప్రాముఖ్యమున్న సెల్ఫీలను ఎలా తీయాలి? ఒక మంచి జ్ఞాపకాన్ని.. ఒక మంచి సెల్ఫీ రూపంలో ఎలా బంధించాలి? అందుకు కావాల్సిన సరంజామా.. టిప్స్ ఏంటి?

**జాగ్రత్త జాగ్రత్త..**

సెల్ఫీలు ఎంత ఆనందాన్ని ఇస్తాయో.. వాటిని దిగే సమయంలో చూపే అత్యుత్సాహం, అంతే విషాదాన్ని తెచ్చిపెడుతుంది. 2008 నుంచి 2021 వరకు ప్రపంచవ్యాప్తంగా ప్రమాదకరమైన ప్రదేశాలలో సెల్ఫీలు తీసుకుంటూ దాదాపు 400 మంది మరణించారని జర్నల్ ఆఫ్ ట్రావెల్ మెడిసిన్ అధ్యయనం చెబుతున్నది. నిజానికి సెల్ఫీలు ప్రమాదకరమైనవి, ప్రాణాంతకమైనవి కాకపోయినా.. కొండ చరియలు, జలమార్గాలు లేదా వన్యప్రాణుల దగ్గర అజాగ్రత్తగా సెల్ఫీలు తీసుకోవడం ప్రమాదకరమని ఈ అధ్యయనం హెచ్చరిస్తున్నది. మీరు అద్భుతమైన సెల్ఫీతో అందరి మన్ననలూ పొందవచ్చు. కానీ, అందుకోసం రిస్క్ చేయడం తెలివైన పని కాదు. అన్ని హెచ్చరికలనూ పరిగణనలోకి తీసుకోండి. అన్ని జాగ్రత్తలూ పాటించండి. ఎందుకంటే.. మీ సెల్ఫీని పంచుకోవడానికి మీరే లేకపోతే.. ఆ ఫొటో తీసి ఏం లాభం? అందుకే.. సెల్ఫీ తీసుకునేటప్పుడు చుట్టూ ఏం జరుగుతున్నదనే విషయంపై ఎరుకతో వ్యవహరించండి. మంచి సెల్ఫీ తీసుకోవడానికి కావాల్సిన ప్రాథమిక అంశాలను అర్థం చేసుకోవడానికి ఈ చిట్కాలు మీకు సహాయపడతాయని ఆశిస్తూ..

**కావాల్సినవి..**

1. ఫ్రంట్ కెమెరా ఉన్న ఒక స్మార్ట్‌ఫోన్
2. సెల్ఫీ స్టిక్ (ఉంటే మంచిది)

**టిప్ నెం 1 :** ముందుగా మీ ఫోన్ కెమెరా సెట్టింగ్స్ గురించి సరిగ్గా తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఇప్పుడు వస్తున్న అనేక స్మార్ట్‌ఫోన్‌లలో సెల్ఫీల కోసం ప్రత్యేకమైన సెట్టింగ్స్ ఉంటున్నాయి. వాటి గురించి తెలుసుకోవడం కూడా అవసరం. మనం సెల్ఫీ తీసుకునే చోట వెలుతురు సరిగ్గా ఉండకపోవచ్చు. ఇతర కారణాల వల్ల మనం సెల్ఫీ తీసుకోవడం కష్టం అవ్వొచ్చు. ఇలాంటి సమయాల్లో మన ఫోన్‌లో కెమెరా సెట్టింగ్స్ గురించి సరైన అవగాహన ఉంటే.. ఈ ఇబ్బందులను అవలీలగా అధిగమించొచ్చు.

**టిప్ నెం 2 :** ఒక మంచి సెల్ఫీ రావడంలో.. మీ ఆటిట్యూడ్, మీ చుట్టూ ఉన్న పరిసరాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. సెల్ఫీ తీసుకునే ముందు రిలాక్స్ అవ్వండి. మీకు సంతోషం తెప్పించే విషయాన్ని గుర్తుచేసుకోండి. దీనివల్ల మీ ముఖం మీద ఒక చిరునవ్వు వెలుగుతుంది. ఆ చిరునవ్వు.. మీ సెల్ఫీకి నిజమైన అందాన్ని తీసుకొస్తుంది.

**టిప్ నెం 3 :** ఎలాంటి ఫొటోలు తీయడానికైనా.. లైటింగ్ అనేది చాలా ముఖ్యం. లైటింగ్‌లో ఏమాత్రం తేడా వచ్చినా.. ఫొటోపై తీవ్ర ప్రభావం పడుతుంది. ముందుగా ఫోన్‌ను మీ ముఖం ఎదుట ఉంచండి. సెల్ఫీ కెమెరాను ఆన్ చేసి.. మీ ముఖంపై వెలుతురు, నీడ ఎక్కడెక్కడ పడుతున్నాయో జాగ్రత్తగా చూసుకోండి. ఇప్పుడు ఫోన్‌ను అలాగే పట్టుకొని.. 90 డిగ్రీలు తిరగండి. మీ ముఖంపై వెలుతురు సరిగ్గా పడుతున్నదని గుర్తించిన తర్వాత.. సెల్ఫీ తీసుకోండి.

**టిప్ నెం 4 :** సెల్ఫీలో మీ బ్యాక్‌గ్రౌండ్/ బ్యాక్‌డ్రాప్ అనేది కూడా ముఖ్యమే. అలాగే, సెల్ఫీలో ఎలాంటి డిస్ట్రాక్షన్స్, డిస్టర్బెన్స్ లేకుండా చూసుకోవాలి. ఉదాహరణకు.. మీరు చార్మినార్ ముందు సెల్ఫీ తీసుకోవాలని అనుకున్నారనుకోండి. మీ వెనకాల చార్మినార్ తప్ప వేరేవాటి మీద కెమెరా ఫోకస్ లేకుండా చూసుకోవాలి. వచ్చీపోయే వాళ్లు ఫోకస్ అయితే.. సెల్ఫీలో డిస్ట్రాక్షన్స్ వస్తాయి. దాంతో మీ సెల్ఫీ అర్థమే మారిపోతుంది. ఇలాంటి రద్దీ ప్రదేశాల్లో సెల్ఫీ స్టిక్స్ వాడటం మంచిది. ఎందుకంటే.. సెల్ఫీ స్టిక్ అనేది డిజిటల్ కెమెరాను, సాధారణంగా స్మార్ట్‌ఫోన్‌ను చేతి పరిధికి మించి ఉంచుతుంది. ఫలితంగా.. ఫొటోలు, వీడియోల్లో ఎలాంటి డిస్టర్బెన్స్ రాకుండా ఉంటాయి.

**టిప్ నెం 5 :** ఎప్పుడూ ఒకే యాంగిల్‌లో సెల్ఫీలు దిగితే.. అన్నీ ఒకేలా కనిపిస్తాయి. అందుకే.. కాస్త క్రియేటివ్‌గా ఆలోచించండి. సెల్ఫీలు దిగడంలో కొత్తదనం చూపించండి. కొత్తకొత్త యాంగిల్స్‌లో సెల్ఫీలు దిగండి. ఆ చిత్రాలు మీ స్నేహితులనే కాదు.. మిమ్మల్ని కూడా ఆశ్చర్యానికి గురిచేస్తాయి.

**టిప్ నెం 6 :** ఇప్పుడు వస్తున్న సరికొత్త మోడల్ స్మార్ట్‌ఫోన్‌లు.. సెల్ఫీ పోర్ట్రెయిట్ మోడ్‌లను అందిస్తున్నాయి. ఇవి మీ ఫొటోల్లో మిమ్మల్ని హైలైట్ చేయడానికి మీ ముందు.. వెనక ఉండే నేపథ్యాలను బ్లర్ చేస్తాయి. అందుకే, మీరొక్కరే సెల్ఫీ దిగాలనుకుంటే.. పోర్ట్రెయిట్ మోడ్‌లోకి వెళ్లిపోండి.



# రోజూ కనీసం 30 నిమిషాల పాటు అయినా వాకింగ్ చేయాల్సిందే ఎందుకంటే



మనం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ పౌష్టికాహారాన్ని తీసుకోవడంతోపాటు వేళకు భోజనం చేయాలి. అలాగే సరైన వ్యాయామం లేదా శారీరక శ్రమ కూడా ఉండాలి. అప్పుడే మనకు రోగాలు రాకుండా ఉంటాయి. అకస్మాత్తుగా అనారోగ్యాల బారిన పడకుండా ఉంటాం. అయితే వ్యాయామం విషయానికి వస్తే అన్నింటిలోనూ వాకింగ్ ను ఉత్తమమైన వ్యాయామంగా చెప్పవచ్చు. దీన్ని ఏ వయస్సు వారైనా చేయవచ్చు. ఇందుకు డబ్బు వెచ్చించాల్సిన పనిలేదు. వాకింగ్ అనేది సహజసిద్ధమైన తేలికపాటి వ్యాయామం. ప్రస్తుతం ఉరుకుల పరుగుల బిజీ జీవితం కారణంగా చాలా మంది వ్యాయామం చేయడం లేదు. కానీ రోజుకు కనీసం 30 నిమిషాల పాటు అయినా సరే వాకింగ్ చేయాలని వైద్య నిపుణుల చెబుతున్నారు. రోజుకు కనీసం 30 నిమిషాల పాటు వాకింగ్ చేస్తే ఎన్నో లాభాలను పొందవచ్చని వారు అంటున్నారు.

**గుండె పనితీరు..**

రోజూ వాకింగ్ చేయడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పనితీరు మెరుగు పడుతుంది. హైబీపీ తగ్గుతుంది. గుండె జబ్బులు, హార్ట్ ఎటాక్‌లు రాకుండా ఉంటాయి. రోజూ వాకింగ్ చేయడం వల్ల షుగర్ లెవల్స్ సైతం కంట్రోల్ అవుతాయి. దీంతో డయాబెటిస్ అదుపులోకి వస్తుంది. షుగర్ ఉన్నవారికి వాకింగ్ ఉత్తమమైన వ్యాయామం అని చెప్పవచ్చు. వాకింగ్ చేయడం వల్ల ఎముకలు బలంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. వృద్ధాప్యంలో ఎముకలు పెళుసు బారి విరిగిపోయే రిస్క్ తగ్గుతుంది. వృద్ధాప్యంలోనూ ఎముకలు ఎంతో ఆరోగ్యంగా ఉంటాయి. కనుక రోజూ వాకింగ్ చేయాల్సి ఉంటుంది.

**బరువు తగ్గేందుకు..**

బరువు తగ్గాలనుకునే వారు లేదా బరువును నియంత్రణలో ఉంచాలనుకునే వారు రోజూ వాకింగ్ చేస్తే మంచిది. 30 నిమిషాల పాటు తేలికపాటి వాకింగ్ చేస్తే ఏకంగా 100 క్యాలరీలను కరిగించవచ్చు. దీంతో శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు ఉత్తమమైన వ్యాయామం కోసం చూస్తుంటే వారికి వాకింగ్ మంచి ఆప్షన్ అని చెప్పవచ్చు. ఇక వాకింగ్ చేయడం వల్ల మానసిక ఆరోగ్యం సైతం మెరుగు పడుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మూడ్ మారుతుంది. డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు. మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు.

**వాపులు, నొప్పులు తగ్గుతాయి..**

వాకింగ్ చేయడం వల్ల కీళ్లు, కండరాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఆయా భాగాలు పట్టుకుపోయి నొప్పులు వచ్చే వారు వాకింగ్ చేస్తుంటే ఆయా సమస్యల నుంచి బయట పడవచ్చు. దీంతో కీళ్లు, కండరాలు ఆరోగ్యంగా ఉంటాయి. వాటి వాపులు, నొప్పులు తగ్గుతాయి. అదేవిధంగా వాకింగ్ చేయడం వల్ల జీర్ణ వ్యవస్థకు రక్త సరఫరా పెరుగుతుంది. దీంతో జీర్ణక్రియ మెరుగు పడుతుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్దకం నుంచి ఉపశమనం లభిస్తుంది. మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. ఆహారంలో ఉండే పోషకాలను సైతం శరీరం సులభంగా శోషించుకుంటుంది. వాకింగ్ చేయడం వల్ల మెదడు యాక్టివ్‌గా ఉంటుందని సైంటిస్టులు చేపట్టిన పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. దీని వల్ల వృద్ధాప్యంలో మతిమరుపు రాకుండా చూసుకోవచ్చని అంటున్నారు. వాకింగ్ చేస్తే నలుగురితోనూ సంబంధాలు మెరుగు పడుతాయి. సమాజంలోని ఇతర వ్యక్తులతో సత్సంబంధాలను నెలకొల్పవచ్చు. అలాగే వాకింగ్ అనేది చాలా తేలికపాటి వ్యాయామం కనుక ఎవరైనా దీన్ని చేయవచ్చు. రోజూ కనీసం 30 నిమిషాల పాటు వాకింగ్ చేస్తే అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు.

# గూడు చెదిరింది గుండె పగిలింది



మూసీ ప్రక్షాళన పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చర్యలు ఆ నది ఒడ్డున నివసిస్తున్న వేల మంది బడుగు జీవుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నవి. గత్యంతరం లేని అట్టడుగువర్గాల ప్రజలు, ఇండ్లలో పాచి పనులు, చిత్తు కాగితాలు ఏరుకునేవాళ్లు, పూలమ్ముకునేవారు, పారిశుద్ధ్య కార్మికులు, వీధి వ్యాపారులు తదితరులు ఎక్కువగా మూసీ ఒడ్డున నివసిస్తున్నారు. అత్యంత అపరిశుభ్రమైన, దుర్గంధభరితమైన పరిసరాల్లో వారు ఉంటున్నారు. పైసా పైసా కూడబెట్టుకున్న తమ కష్టార్జితంతో చిన్నపాటి స్థలాన్ని కొనుగోలు చేసి అందులో రేకుల షెడ్డు నిర్మించుకుని గత 30-40 ఏండ్లుగా అక్కడే బతుకుతున్నారు. ప్రభుత్వానికి అన్నిరకాల పన్నులు కడుతున్నప్పటికీ, కనీస మౌలిక వసతులకు కూడా నోచుకోని నిరుపేదల గూళ్లను రాత్రికిరాత్రే కూల్చివేయడం బాధాకరం. ఒకప్పటి తాగునీటి వనరైన మూసీ నది కాలుష్య కాసారంగా మారడానికి ఉమ్మడి ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణం. ఇండ్లు, పరిశ్రమలు, ఆసుపత్రుల నుంచి విడుదలయ్యే వ్యర్థాలు, రసాయనాలు యథేచ్ఛగా మూసీలో కలుస్తున్నా నాటి పాలకులు పట్టించుకోలేదు. అందుకే మూసీ మురికికూపంగా మారింది. వికారాబాద్ జిల్లా అనంతగిరి కొండల్లోంచి మూసీ, దామగుండం అడవుల్లో నుంచి ఈసా, కొండకోనల్లో నుంచి పారే చిన్నచిన్న వాగులు, వంకలు ఏకమై మూసీ నదిగా రూపాంతరం చెందాయి. హైదరాబాద్‌లో మురికికూపంలా కనిపించే మూసీ నది రంగారెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నది. 240 కిలోమీటర్లు ప్రయాణించే ఈ నది నల్లగొండ జిల్లాలోని వాడపల్లిలో కృష్ణా నదిలో కలుస్తుంది. మూసీ నీటితో పండించే కూరగాయలు, పండ్లు, ఆహారధాన్యాలు కూడా విషపూరిత రసాయనాలను కలిగి ఉన్నట్టు శాస్త్రవేత్తలు చెప్తుండటం ఆందోళనకరం. ప్రజల సంక్షేమం, ఆరోగ్యం పట్ల ప్రభుత్వానికి శ్రద్ధ, చిత్తశుద్ధి ఉంటే కాలుష్యానికి కారణమవుతున్న డ్రైన్లు, పారిశ్రామిక రసాయనాలు, జీవ వ్యర్థాలు మూసీలో కలవకుండా కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. నాలుగు దశాబ్దాల నుంచి మూసీ ఒడ్డున నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు ప్రత్యామ్నాయ నివాసాలను ఏర్పాటు చేయవచ్చు. కానీ, రాష్ట్ర ప్రభుత్వం అలా చేయడం లేదు. మలక్‌పేట నుంచి హయత్‌నగర్ వరకు నిజాం కాలంలో గడ్డి పెంచుకోవటానికి గొల్లలకు ఇచ్చిన గడ్డి భూములను కబ్జా చేసి లేఔట్లుగా మార్చి రియల్ ఎస్టేట్ మాఫియా సొమ్ము చేసుకున్నది. పేద ప్రజల ఓట్ల కోసం 'మేమున్నాం.. మీకేం కాదు, ఇల్లు కట్టుకోండి' అంటూ రాజకీయ నాయకులు వారికి భరోసా ఇచ్చారు. దాంతో రెక్కలు ముక్కలు చేసుకొని సంపాదించిన సొమ్ముతో పాటు ఊర్లలో ఉన్న అరెకరం, ఎకరం అమ్ముకొని, అప్పోసొప్పో చేసి చాలా మంది నిరుపేదలు స్థలాలు కొని దశాబ్దాల క్రితం మూసీ ఒడ్డున ఇండ్లు కట్టుకున్నారు. ఇప్పుడు సుందరీకరణ పేరిట వారి గూడు చెదరగొట్టి, రెక్కలు విరగొట్టి, తరిమికొడితే వారి గుండె పగలదా? ప్రజా సంఘాల నిజనిర్ధారణ బృందానికి ఎదురైన కన్నీటి గాథలివీ. మనిషి ఆశాజీవి. కొందరు ఉన్న 53, 83 గజాల స్థలంలోనే లక్షలు ఖర్చు చేసి 2, 3 అంతస్తులు కట్టుకున్నారు. ఇద్దరు ముగ్గురు అన్నదమ్ములు ఒక్క ఇంట్లోనే వేర్వేరు పోర్షన్లలో ఉంటున్నవాళ్లు కూడా ఉన్నారు. వాళ్లెవరూ తమ ఇళ్లను వదిలి పోవడానికి సిద్ధంగా లేరు. ఎలాంటి సంప్రదింపులు, ముందస్తు నోటీసులు లేకుండా, ప్రజాభిప్రాయం తెలుసుకోకుండా ఇండ్లను కూల్చడం నియంతృత్వం కాదా? 'మేం కూల్చితీరుతాం, మూసీ ప్రక్షాళన చేసి తీరుతా'మంటూ పాలకులు ప్రకటనలు చేయడం.. ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం కాదా? ఐదేండ్లు గ్యారెంటీ లేని తమకే అంత అహంకారముంటే ప్రభుత్వాలను మార్చే శక్తి ఉన్న ప్రజలకి ఎంత ధైర్యం ఉండాలి? ప్రభుత్వాలు మారుతుంటాయి, ప్రజలు మాత్రమే శాశ్వతం. ప్రజల ఉసురుపోసుకున్న ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండవన్న తెలివి పాలకవర్గాలకు ఉండాలి. అసలు మూసీ ప్రక్షాళన చేయాల్సిన తీరు ఇది కాదు. మూసీ సుందరీకరణకు ముందే తొలుత ప్రభుత్వం చేయాల్సిన పనులు తక్షణ కర్తవ్యాలు కొన్ని ఉన్నాయి. ఆర్‌బీ-ఎక్స్, ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లు అంటూ మార్క్ చేసిన ఇళ్లకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఆయా బస్తీలు, కాలనీల్లో ముందుగా ప్రకటించాలి. ఇళ్లను కూల్చి, మూసీ ప్రక్షాళన చేసిన తర్వాత ఆ స్థలాలను ఏం చేస్తారన్న ప్రణాళిక, డీపీఆర్‌లను ప్రజల ముందుంచాలి. ఇది కదా ప్రభుత్వం మొదటగా చేయాల్సింది. మూసీ ఒడ్డున ఉన్న తాత్కాలిక నివాసాలు, పక్కా ఇండ్లు, పట్టాదారులు, కిరాయిదారులను వివిధ క్యాటగిరీలుగా విభజించి న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలి. నగరం నడిబొడ్డున సొంత ఇళ్లను కోల్పోతున్న బాధితులకు ఏ రకమైన న్యాయం చేయనున్నారు? వాళ్లకు అదే ప్రాంతంలో ఇంటి స్థలాలను కేటాయిస్తారా? లేదా కేటాయించని పక్షంలో ప్రభుత్వానికి ఉన్న అభ్యంతరాలు ఏమిటి? అన్నది స్పష్టం చేయాలి. చెరువులు, కుంటలను కబళించి వ్యాపార, విద్యా కేంద్రాలు, విల్లాలు నిర్మిస్తున్న బడాబాబుల కట్టడాలకు, పేదల ఇళ్లకు అసలు పోలికే లేదు. తమ దృష్టిలో అందరూ సమానమేనని ప్రభుత్వం చెప్తుండటం ఒక బూటకం. ఈ విషయం పాలకులతో పాటు ప్రజలకు కూడా బాగా తెలుసు. రాజ్యాంగబద్ధమైన నివాస హక్కు, జీవించే హక్కులకు భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్న విషయాన్ని ఈ సందర్భంగా పాలకులు గుర్తుంచుకోవాలి. 1946 డిసెంబర్ 3న భారత రాజ్యాంగ పరిషత్తులో లక్ష్యాల తీర్మానం ప్రవేశపెడుతూ దేశ ప్రజలందరికీ కూడు, గూడు, గుడ్డ అందించడమే రాజ్యాంగ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న విషయం విదితమే. అయితే, ఆ మాటలు నేటికీ అమలుకు, ఆచరణకు నోచుకోకపోవడం విచారకరం.

# పాల్కురికి ఎప్పటివాడు..?




తెలుగు సాహిత్య ఆకాశాన ఉజ్జ్వలమణి పాల్కురికి సోమన. దీప్తిమంతమైన విశిష్ఠ వైవిధ్య కవిత్వాన్ని అందించిన మహాకవి. తల్లి శ్రీరమాదేవి, తండ్రి విష్ణురామ దేవుడు. తుముకూరు జిల్లా (కర్ణాటక రాష్ట్రం)లో హాల్కురికె, తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లాల్లో పాల్కురికి గ్రామాలున్నాయి. ఈతని సమాధి ఇక్కడ తెలంగాణలో ఉన్నది. సోమన ఉభయ భాషలలో రచనలు చేసినాడు. ఉభయ రాష్ట్ర వీర శైవులకు పూజ్యుడే. పాల్కురికి సోమనాథుడు ఏ కాలము వాడన్న విషయంలో భిన్నాభిప్రాయాలున్నాయి. ప్రధానంగా రెండు వాదాలున్నాయి. కాకతీయ వంశమున రుద్రుని కాలము వాడన్న భావనల నుంచి పుట్టినవి ఇవి. ఈ రాజవంశాన రుద్రులిద్దరున్నారు. గణపతిదేవ చక్రవర్తి పెదనాన్న మొదటి రుద్రుడు. రుద్రమదేవి మనుమడు రెండవ ప్రతాపరుద్రుడు. వీరి కాలములు 12వ శ.(1132-1198), 14వ శ.(1292-1326) కనుక ఈ ద్వైవిధ్యము ఏర్పడినది. ఈ విషయమున అనేకులైన పండితులు పలు విధాలుగా చెప్పినారు. సీపీ బ్రౌ న్, కిట్టేల్, కందుకూరి వంటివారు చెప్పిన కాలానికి కొంత భిన్నత్వాలున్నా వారు ఆధారాలు ఏమీ ఇవ్వలేదు. వేటూరి ప్రభాకరశాస్త్రి గారు బసవ పురాణ పీఠిక (1926)లో సోమన క్రీ.శ.1132-1198 అని, మల్లంపల్లి సోమశేఖర శర్మ ఒక వ్యాసంలో (1945) అంబదేవుని శాసనం ప్రకారం 1290-1320 అని, నేలటూరి వేంకటరమణయ్య 'పాల్కురికి ఎప్పటివాడు' అన్న గ్రంథం (1955)లో 1280-1340 అని, బండారు తమ్మయ్య తన బసవ పురాణ పీఠికలో (తొలి రుద్రునికాలంగా) 1160-1240 అని రాశారు. కొమర్రాజు వారు చేసిన మొదటి రుద్రుని కాలము వాడన్న నిర్ణయంలో కొంత హేతువున్నది. పాల్కురికి సోమనాథుని తెలుగు కవులు (బహుశా వీరశైవ కాఠిన్యత వల్ల) స్మరింపకున్నను, కన్నడ కవి సోమరాజు తన ఉద్భట కావ్యంలో స్మరించినాడు. 'వృషభ స్తవామర మహీజారామనం సోమనం' (అనగా వృషభ శతకం రాసిన సోమనను) అని పేర్కొన్నాడు. ఈతను తన గ్రంథం శా.శ.1144లో రాసినానని చెప్పుకొన్నాడు. ఇది క్రీ.శ.1222. అంటే ఈ కావ్య నిర్మాణానికి ముందే సోమన ప్రసిద్ధుడై ఉన్నాడనేది నిర్వివాదాంశం. ఇది కాల నిర్ణయానికి ప్రధాన సాక్ష్యం. పండితారాధ్యుడికి (1110-1190) సమకాలికుడైన బెలిదేవి వేమ (1120-1190). (పండితుని సందర్శించిన సమకాలికుడు)నకు కుమారుడు (1140-1200) 20 సంవత్సరాలకు జన్మించినచో. మనుమడు(1160-1220) తర్వాత 20 సంవత్సరాలకు మూడో తరం) వాడగును. ఇతని శిష్యుడు పాల్కురికి (3 తరాలు) (గురువునకు పుత్ర సమానం అంటే మరో తరంగా శిష్యుడు) వేమన మనుమడు ఇవటూరి సోమనాథయ్య పాల్కురికి సోమనకు గురువు. అనగా సోమునికి పండితారాధ్యుడు, (తరమునకు 20 సంవత్సరాలు %శ% మూడు తరములు) 60 ఏండ్ల ముందువాడు. పండితారాధ్యుని కాలము (మృతి 1170) క్రీ.శ.1100-70 ప్రాంతం కనుక పాల్కురికి (1170) పండితారాధ్యుని కాలము అగుటకు అవకాశం ఉన్నది. బండారు తమ్మయ్య, నిడుదవోలు, వంగూరి సుబ్బారావు, వేటూరి వంటివారు దీన్ని తమ పీఠికల్లో బలపరిచినారు. చిలుకూరి నారాయణరావు పండితారాధ్య పీఠికలో సోమన రెండవ రుద్రుని కాలము వాడని వాదము చేసినాడు. మల్లంపల్లి సోమశేఖర శర్మ గారు మాత్రం (పై నలుగురిని వ్యతిరేకించి) అతనిని ద్వితీయ రుద్రుని కాలమువానిగా నిర్ణయించినాడు. అతడిచ్చిన ఆధారాలలో ఒకటి పిడుపర్తి సోమనాథుని బసవపురాణ కథనాలు. రెండవది నీలగంగవర శాసనం.

**పండితారాధ్యుడు క్రీ.శ.1169-70లో**
**శివైక్యం చెందినప్పుడు ఆ పీఠమును అతని శిష్యుడు దోనయ్య కుమారుడు కేదారయ్య ఎక్కినాడు. ఇతని కుమారులు నలుగురు.**
**1) మనుమ పండితుడు, 2)భీమనయ్య పండితుడు, 3) మహదేవయ్య,**
**4) చెన్నవిభుడు. వీరు నలుగురు.**

'తదీయ కేదార దీశికు గీత చరితు గాదిలి సుత చతుష్కము' అని తమ సంతానాలతో లోకాలను పునీతం చేస్తున్నారని పాల్కురికి చెప్పినాడు. ఇక్కడ పరిశీలించగా 'మనుమ' శబ్దం పౌత్రుడని గాక వ్యక్తి పేరుగా తోస్తోంది. ఇది పేరుగా గలవారు (నెల్లూరి 'మనుమ' సిద్ధి మొదలగువారు) తెలుగునాట ఉన్నారు. అలాగే ముదిగొండ వీరభద్రుని (నూతన కవి సూరన గురువు) వంశంలో 'మనుమ' ఆరాధ్యుడు ఉన్నాడు. కనుక మూడవ తరం అనడం కూడా సమంజసమే. శ్రీశైలానికి ఎక్కలేని మల్లికార్జున పండితుడు (క్రీ.శ.1120-1190) వృద్ధుడిగా 80 సంవత్సరాల వయస్సు గలవానిగా భావిస్తే అతని శిష్యుడు సమకాలికుడు అనంతర పీఠాధిపతి ఐన దోనయ్య (1150-1230) కేదారయ్య (1150-1230) (దోనయ్య కుమారుడు, పండితారాధ్యుల పీఠం ఎక్కినవాడు) మనుమ శిష్యుడు పాల్కురికి సోమన. గణపతి దేవ చక్రవర్తి 'పండితారాధ్యులు కొడ్కులకు' (పేరు పేర్కొనకుండా) గ్రామ దానము చేసిన గణపతి దేవుని అమాత్యుడు మల్లన వేయించిన ధర్మసాగరం (వరంగల్ జిల్లా) శాసనం లభిస్తోంది. శాసనకాలం దాంట్లో లేకున్నా నెల్లూరి విజయం (క్రీ.శ.1248 తరువాతది) శాసనం ఉంది. కేదారయ్యకు (1198-1262) బహుశా ఈ దానము చేసినాడు. బహువచనం గౌరవవాచకం. కనుక పాల్కురికి సోమనాథుడు అనేక తరముల తర్వాతివాడు కాక చాలా దగ్గరగా రెండు తరముల తర్వాతి వాడే అగును. అనగా సోమన 12వ శతాబ్దం వాడే అగుచున్నాడు. మొదటి రుద్రుని కాలమున జన్మించి గణపతి దేవుని కాలములో శివైక్యం చెందినాడనవచ్చు.


# అణచివేతపై మేధావుల మౌనం



పోయిన డిసెంబర్‌లో తెలంగాణకు కాంగ్రెస్ రూపంలో గ్రహణం పట్టింది. అయితే, దానికంటే ఒకటి రెండేండ్లకు ముందే తెలంగాణ మేధావులు అనబడేవారు కేసీఆర్ పాలన మీద ఉన్నవీ, లేనివీ ప్రచారం చేయడం మొదలైంది. 'వారికి అధికారం ఇచ్చి, మన మీద అంధకారపు నీడలు పరిచే అవకాశం ఇవ్వడానికి బాధ్యు లం మనమే కదా. మన చేతల ద్వారా, చేతల లేమి ద్వారా కూడా!'.. రాష్ట్ర పరిస్థితి గురించి చర్చ సందర్భంగా ఓ ఢిల్లీ జర్నలిస్టు అన్న మాటలివీ. కేసీఆర్ అపాయింట్‌మెంట్ ఇవ్వలేదనో, పదవులు ఇవ్వలేదనో, ఇంకా ఏవేవో కారణాలతో ఆయన మీద కోపం పెంచుకొని పచ్చగా కళకళలాడుతున్న తెలంగాణపై కాయతొలిచే పురుగుల్లా ఆ మధ్య మేధావి వర్గం విరుచుకుపడ్డది. కాబట్టే, ఈ రోజు వారు రేవంత్ ప్రభుత్వపు అరాచకాలను మౌనంగా భరిస్తున్నరు, పదవుల ఆశకో, బెదిరింపుల భయానికో! నిజానికి వీరిలో ఎందరికో రేవంత్ వ్యక్తిత్వం వశపడుతలేదు. అట్లా అని నోరు తెరిచే పరిస్థితి లేదు. ఎందుకంటే, అవతల ఉన్నది బోళాశంకర చంద్రశేఖర్‌రావు కాదు, తేడా వస్తే అంతుచూసే రేవంత్‌రెడ్డి. ఎవరైనా ఊహించారా ఇంత పతనం? కోదండరాం అనుకున్నారా హైదరాబాద్‌కు కర్ఫ్యూ రోజులు రాబోతాయని? హరగోపాల్ సంతోషించే విషయమా హక్కులు అడుగుతున్న పోలీసులను శాశ్వతంగా ఉద్యోగాల నుంచి తొలగిస్తారని? ఆకునూరి మురళి శాంతిస్తారా ట్యాంక్‌బండ్‌పైన ఉన్న అంబేద్కర్ విగ్రహానికి అడ్డుగోడ కట్టడాన్ని చూసి? పది నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం సర్వభ్రష్టత చెందింది. పదేండ్ల కేసీఆర్ పాలన ప్రతిరోజూ గుర్తుకువస్తున్నది జనానికి. ఇది బీఆర్‌ఎస్‌కు కరెక్షన్ కాలం అయితే, కాంగ్రెస్‌కు పోయే కాలం! ఎంత గొప్ప నాయకులైనా, ప్రభుత్వాలైనా ప్రజాగ్రహానికి గురవుతాయి. అయితే అందుకు ఐదేండ్లో, పదేండ్లో పడుతుంది. కానీ, నవమాసాలు కూడా నిండకుండానే కాంగ్రెస్ భ్రష్టుపట్టడానికి ఏకైక కారణం రేవంత్‌రెడ్డి. రెండో ఏకైక కారణం రాహుల్‌గాంధీ! 'తెలంగాణ లోగో మార్చడం పిచ్చి ఆలోచన' అని ఆంధ్రజ్యోతి రాధాకృష్ణే అన్నాడే? మరి రేవంత్‌కు అర్థం కాదా? ఆయనను సహిస్తున్న రాహుల్ గ్రహించలేడా? తన అసమర్థ పాలన, అమానవీయ స్పందన వల్ల ఎంత ప్రజాగ్రహం మూటగట్టుకున్నడో రేవంత్ ఇంటి దగ్గర పెంచిన సెక్యూరిటీయే తార్కాణం! సీఎం గురించి వాట్సాప్ వీడియోలలో బాధిత మహిళలు మాట్లాడుతున్న భాష ఇక్కడ రాయలేం కానీ, వారిది ధర్మాగ్రహం. కాసులు, కేసులకు అలవాటు పడి రాష్ట్రంలో జనాల గోడు పట్టించుకునే మూడ్‌లో లేడు రాహుల్‌గాంధీ! మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికల కోసం మూసీ జనాన్ని ముంచో, అదానీని ప్రాధేయపడో డబ్బులు తెమ్మన్న రాహుల్ ఏ మొహం పెట్టుకొని నిలదీయగలడు? ఒకవైపు కాంగ్రెస్ అధిష్ఠానానికి కప్పం కడుతూ, మరోవైపు బీజేపీ అధిష్ఠానంతో టచ్‌లో ఉన్నడు రేవంత్. రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రుల ప్రవర్తన ఇదే చెప్తున్నది. హైడ్రా అంశంలో, కొండా సురేఖ విషయంలో ప్రభుత్వంపై కోర్టులు సహా జన బాహుళ్యం దుమ్మెత్తి పోసినా రేవంత్ పట్టించుకోవడం లేదు సరికదా, ఎవరు అడ్డొచ్చినా తాను మారనంటూ పబ్లిక్‌గానే చెప్తున్నడు. విదేశాల్లోనూ, దేశంలోనూ ఫేక్ కంపెనీలు, మోసపు చరిత్ర ఉన్న కంపెనీలకు రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టులు ఇవ్వజూపుతున్నాబీ రాష్ట్ర బీజేపీ నాయకులు అడపాదడపా విమర్శలకు పరిమితం అవుతున్నరు తప్ప, ఒక్కదానిపై విచారణ కోరడం లేదు, హెచ్చరికా లేదు. మోదీ అనుగ్రహం రేవంత్‌కు పుష్కలంగా ఉన్నదని ఢిల్లీ వర్గాలు బల్లగుద్ది చెప్తున్నయి. 'కాంగ్రెస్ అంటే నాకెందుకో ఓ మూల కొంత గౌరవం ఉండేది. ఎంత కాదనుకున్నా, చాలా అసంతృప్తి ఉన్నా, కొంత లౌకికవాదం, కొంత సోషలిజం దాంట్లో ఇంకా మిగిలి ఉన్నాయని. కానీ, ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్ నాయకులు, పార్టీ, నేతలు, ప్రభుత్వాన్ని చూస్తుంటే అయ్యో ఇది కాదే నా ఆలోచనలో ఉన్న కాంగ్రెస్ అనిపిస్తున్నది. ప్రభుత్వ నిర్వహణ పరంగా బీఆర్‌ఎస్ చేసిన ప్రత్యేకమైన, తీవ్రమైన తప్పిదాలు కనబడలేదు. కొత్త సెక్రటేరియట్, అంబేద్కర్ విగ్రహం, రైతుబంధు ఇలా దాదాపు అన్ని వర్గాలను సంతోషపరిచినట్టే కనబడింది. పేదల పార్టీ అనుకున్న కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటిదాకా తన ఇమేజ్‌కు తగ్గ ఒక్క పనీ చేయలేదు. సరికదా పూర్తిగా వ్యతిరేకంగా ప్రవర్తించడం చాలా ఆశ్చర్యకరంగా ఉన్నది. ముఖ్యంగా హైడ్రా పేరుతో అది పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలతో ఆడుకుంటున్న తీరు, సినీ నటి వ్యవహారంలో ప్రవర్తించిన తీరు చూస్తుంటే అసలు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇప్పుడు అధికారంలో ఉన్నది కాంగ్రెస్సేనా అనే అనుమానం వస్తున్నది.' అన్నరు సెంటర్ ఫర్ సోషల్ డైలాగ్ డైరెక్టర్ డాక్టర్ అవధానం రఘు కుమార్ అనే న్యాయవాది. అసలు తెలంగాణలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదు, టీడీపీ బీ టీం, లేదా బీజేపీ బీ టీం అని ఆయనను ఊరడిస్తున్నరు మిత్రులు! అంతిమంగా చెప్పేదేమంటే రేవంత్‌రెడ్డి రాబోయే రోజుల్లో మరిన్ని తప్పులు, మరింత విధ్వంసం, ఇంకింత అరాచకం చేస్తడు. కేటీఆర్, హరీశ్‌లే కాదుబీ ఎవరు తనను నిలదీసినా తట్టుకోలేడు. ఎంతటి దుర్మార్గానికైనా తెగబడతడు. అది సత్యం!

# మేధావులు ఇంత దివాంధులా?

దివాంధులైన మేధావులని అంటున్నప్పుడు వారెవరైనదీ ప్రత్యేకంగా పేర్లు రాయనక్కరలేదు. వారి పేర్లు తెలంగాణ ప్రజలకు ఇప్పటికే తెలిసిపోయాయి. నల్లనివాడు కమల నయనంబులవాడు అన్నట్లుగానన్నమాట. ఇప్పుడు సూటిగా విషయంలోకి వద్దాం. ప్రపంచ ప్రసిద్ధమైన జర్నల్ 'ఎకనమిక్ అండ్ పొలిటికల్ వీక్లీ' (ఈపీడబ్ల్యూ) ఇటీవల దేశంలోని వివిధ రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులపై, అభివృద్ధిపై ఒక పరిశోధనా కథనాన్ని ప్రచురించింది. దానిని ఈ మేధావులు తప్పక చూసే ఉంటారు. అది వారికి ఆరాధనీయమైన జర్నల్ గనుక చూడకపోయే అవకాశమే లేదు. అందులో తమ వ్యాసాలు వస్తే ఎంతో గొప్ప అని వారు తహతహలాడుతుంటారు కూడా. అటువంటి జర్నల్‌లో, కేసీఆర్ నాయకత్వాన తెలంగాణ అభివృద్ధి గురించి ఏమని రాశారు? వీరు ఆ ప్రభుత్వంపై కక్ష గట్టి, నిరంతరం దుమ్మెత్తి పోసినట్టుగానా, లేక అందుకు భిన్నంగానా? బీఆర్‌ఎస్ పాలనలో తప్పులు ఎన్నలేమని కాదు. మేధావులు మంచి చెడులు రెండింటినీ మాట్లాడాలి. వారి దృష్టి సమాజ శ్రేయస్సు, తెలంగాణ అభివృద్ధి కావాలి గనుక. కానీ, పదేండ్లలో ఎన్నడూ, ఏ విషయంలోనూ వారట్లా వ్యవహరించలేదు. బీఆర్‌ఎస్‌పై,కేసీఆర్‌పై కక్షగట్టి దివాంధులుగా మారారు. వాస్తవానికి అప్పటి ప్రభుత్వపు అభివృద్ధి విజయాలు, ఆర్థిక విజయాలు, సంక్షేమ విజయాల గురించి ప్రభుత్వం స్వయంగా చెప్పుకున్న వాటిని స్వోత్కర్ష అంటూ తోసిపుచ్చజూసినా, తరచుగా ఎన్నెన్నో కేంద్ర ప్రభుత్వ శాఖలు, సంస్థలు, స్వతంత్ర సంస్థలు, ఈ దివాంధ మేధావులే మెచ్చే జాతీయస్థాయి నిపుణులు, మరొక వైపు అంతర్జాతీయ సంస్థలు, దేశీయ, అంతర్దేశీయ పారిశ్రామిక సంస్థలు గుర్తిస్తూనే ఉండటం తెలియనిది కాదు. కండ్లు తెరిచి ఓపెన్ మైండ్‌తో ఉంటే ఇక్కడి మేధావులు కూడా చూడగలదే. దేశంలోని వెనుకబడిన ప్రాంతాలలో ఒకటిగా పేరుబడిన తెలంగాణ ప్రాంతం, ఉమ్మడి రాష్ట్రపు ఘనమైన పరిపాలనకు దూరమైతే ఏమైపోగలదోనని ఘనత వహించిన ఆర్థిక శాస్త్రవేత్త అయిన అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్‌తో సహా తెలంగాణ 'శ్రేయోభిలాషులు' పలువురు చింతాక్రాంతులు కావటం తెలిసిందే. ఉమ్మడి పాలక మహాశయులైతే గుడ్లురుముతూ ఎన్నెన్నో భయాలు పెట్టారు. ఆ తరహా మాటలను, ప్రచారాలను జాతీయంగా, అంతర్జాతీయంగా ఎందరో నమ్మారు కూడా. కానీ, ఆచరణలో అందుకు పూర్తి విరుద్ధంగా జరుగుతుండటం, వివిధ రంగాలలో అభివృద్ధి అంతా కండ్ల ఎదుటనే కనిపిస్తుండటంతో అదే మన్మోహన్‌సింగ్‌తో సహా అందరూ నిరుత్తరులు కావటమో, ప్రశంసించటమో చూశాము. ఆయా గణాంకాలు, గ్రాఫ్‌లు ఉమ్మడి రాష్ట్ర కాలంతో, దేశంలోని ఇతర రాష్ట్రాలతో, 2000వ సంవత్సరంలో కొత్తగా ఏర్పడిన రాష్ట్రాలతో పోలికలూ అందుకు భిన్నంగా మాట్లాడలేని పరిస్థితిని సృష్టించాయి. అయితే ఇదంతా కండ్లూ, చెవులూ తెరుచుకొని ఉండిన ఇతరుల మాట. గమనార్హమైన విషయమేమంటే, ఆ ఇతరులలో తెలంగాణను నానా విధాలుగా శపించిన సీమాంధ్ర పాలకవర్గాలు, మేధావి వర్గాలు, కమ్యూనిస్టు కామ్రేడ్ మహాశయులు సైతం ఉన్నారు. వారు ఒకవేళ పైకి మాట్లాడకున్నా మనసులో గుర్తించారు. ఆ ప్రాంతపు సామాన్య ప్రజల సంగతి వేరు. వారు తెలంగాణ విడిపోతే ఎట్లా అని రకరకాల భయాలు పెట్టుకున్నారు గానీ ఈ ప్రాంతాన్ని ద్వేషించటం గాని, దీనిని కబళించటం ఎట్లాగా అని కుయుక్తులు పన్నటం గాని చేయలేదు. తెలంగాణ తాము ఊహించనిరీతిలో అభివృద్ధి చెందుతుండటం చూసి మెచ్చుకున్నారు, సంతోషించారు. తాము తెలంగాణకు వచ్చివేయాలని, లేదా తమ రాష్ట్రం కూడా తెలంగాణ వలె అభివృద్ధి చెందాలని ఆలోచనలు చేశారు. ఊరంతా ఒక దారైతే ఉలిపి కట్టెది మరో దారి అన్నట్లు వికారమైన రీతిలో ప్రవర్తించింది ఎవరు? సమాధానం తిరిగి అదే. ఇప్పుడు ఈపీడబ్ల్యూ వ్యాసానికి ఈ మేధావి బృందాల స్పందన ఏమిటో తెలియదు. అక్టోబర్ 19వ తేదీతో వెలువడిన ఆ వ్యాస రచయితలు గోవింద్ భట్టాచార్జీ, మేఘనా అగర్వాల్ తక్కువ స్థాయి వారేమీ కాదు. భట్టాచార్జీ కాగ్ మాజీ డైరెక్టర్ జనరల్. ప్రస్తుతం ఫరీదాబాద్‌లోని అరుణ్‌జైట్లీ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్‌లో పనిచేస్తున్నారు. మేఘనా అగర్వాల్ కూడా అక్కడే. కనుక వారినెవరూ బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి అనుకూలంగా కావాలని రాశారనలేరు. పైగా వారి రచన అన్ని రాష్ట్రాల గురించిన విశ్లేషణ. అందులో భాగంగా తెలంగాణ విశేషాలు తేటతెల్లమయ్యాయి. ఆ విశేషాలు ఏమిటో ముందు క్లుప్తంగా చూద్దాము. ఆ వ్యాసం శీర్షిక 'ఏన్ ఇండెక్స్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్‌బై ఇండియన్ స్టేట్స్'. అందులో పేర్కొన్న దాని ప్రకారం, రుణ నిర్వహణలో దేశంలో ఒడిశాది మొదటిస్థానం కాగా, తెలంగాణ రెండవ స్థానంలో నిలిచింది. వనరుల నిర్వహణలో గోవా, తెలంగాణలవి మొదటి రెండు స్థానాలు. తెలంగాణది వ్యయ నిర్వహణ సూచీలో 13వ స్థానం, సబ్సిడీల కోసం వ్యయంలో 5 కాగా, ఓవరాల్ ర్యాంక్ 9. ఈ విశ్లేషణ కోసం దేశంలోని 28 రాష్ట్రాలను 18 జనరల్ రాష్ట్రాలుగా, 10 ప్రత్యేక కేటగిరీ రాష్ట్రాలుగా వర్గీకరించారు. జనరల్ రాష్ట్రాలలో మహారాష్ట్ర, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, గుజరాత్, తమిళనాడు, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, కేరళ, హర్యానా, పశ్చిమబెంగాల్, పంజాబ్, మధ్యప్రదేశ్, బీహార్ వంటివాటిని మించిపోయి తెలంగాణ ఈ ర్యాంకులను సాధించింది. నిజానికి బీఆర్‌ఎస్ పాలనలో తెలంగాణ కొత్త రాష్ట్రం అయినప్పటికీ ఈ విధంగా ఆర్థిక పరిపుష్టిని పొందినట్లు ఈపీడబ్ల్యూ వ్యాసానికి ముందుకాలంలోనూ కాగ్‌తో పాటు రిజర్వ్ బ్యాంక్, ప్రధానమంత్రి ఆర్థిక సలహామండలి పేర్కొన్నాయి. అదంతా ఆయా సమయాలలో వార్తలలో వెలువడినటువంటిదే. అయినప్పటికీ అప్పులు అప్పులంటూ, అభివృద్ధి శూన్యమంటూ 365 రోజులూ కాంగ్రెస్, బీజేపీ, కమ్యూనిస్టులు ప్రచారాలు చేయటం షరామామూలు రాజకీయమని అర్థం చేసుకోవచ్చు. కానీ, మేధావులనబడే వారు కూడా అదే పని చేయటాన్ని ఎట్లా పరిగణించాలి? బీఆర్‌ఎస్ పాలనలో తప్పులు ఎన్నలేమని కాదు. మేధావులు మంచి చెడులు రెండింటినీ మాట్లాడాలి. వారి దృష్టి సమాజ శ్రేయస్సు, తెలంగాణ అభివృద్ధి కావాలి గనుక. కానీ, పదేండ్లలో ఎన్నడూ, ఏ విషయంలోనూ వారట్లా వ్యవహరించలేదు. బీఆర్‌ఎస్‌పై, కేసీఆర్‌పై కక్షగట్టి దివాంధులుగా మారారు. అప్పటి పాలనలో ఒక్కటంటే ఒక్క మంచి అయినా వారికి కనిపించలేదు. రాత్రింబవళ్లు చెడు-చెడు అన్నదే వారి ప్రచారమైపోయింది. చివరికి గత ఎన్నికలలో కాంగ్రెస్ ప్రచార రథాలకు జెండాలూపే స్థాయికి పతనమయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు అనేక దశాబ్దాల పాటు తెలంగాణను ఎట్లా దోపిడీ చేశాయో, ఎట్లా సీమాంధ్ర ధనిక వర్గాలకు తాకట్టు పెట్టాయో, తెలంగాణ ప్రజల వివిధ ఉద్యమాలను ఏ విధంగా అణచివేశాయో, నక్సలైట్ల పేరిట వేలాది మంది యువతీ యువకులను, ఇతర తరగతుల ప్రజలను ఎట్లా కాల్చి చంపాయో అన్నీ మరిచిపోయి మరీ జెండాలు ఊపారు. సీమాంధ్ర ధనిక, పాలకవర్గాల మోచేతి నీళ్లను దశాబ్దాల పాటు తాగి తెలంగాణను దగా చేసిన వారికి బానిసకొక బానిస అన్నట్లు మారారు. తిరిగి ఇప్పుడు చేస్తున్నదేమిటి? కాంగ్రెస్ పాలనలో కండ్ల ఎదుట ఇన్నిన్ని వైఫల్యాలు, అన్యాయాలు, అణచివేతలు జరుగుతున్నా కిక్కురుమనరు. ఎక్కడైనా ప్రశ్నలు ఎదురైతే నేల చూపులు చూస్తారు. నూటొక్క సాకులు వెతుకుతారు. ఈ విధమైన నిన్నటి ప్రవర్తనను, ప్రస్తుత ప్రవర్తనను గమనించినపుడు, వీరిని ఈ రెండు ధోరణులలోనూ ఏవో స్వప్రయోజనాలు ఆశించినవారని ఎందుకు భావించకూడదు? దివాంధులని ఎందుకు పిలవరాదు? ఒకవిధంగా అది కూడా సరికాదు. ఎందుకంటే, గుడ్లగూబలకు దివాంధత్వం ప్రకృతిలో సహజమైన రీతిలో కలిగినటువంటిది. కానీ ఈ మేధావులు దివాంధత్వం వారు స్వప్రయోజనాలతో పాటు, మనకు తెలియని మరేవో కారణాలతో కావాలని తెచ్చి పెట్టుకున్నటువంటిది. అది ప్రస్తుతం చాలా స్పష్టంగా కనిపిస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలు వైఫల్యంలో, సమస్యల పరిష్కార వైఫల్యంలో, వివిధ వర్గాల ప్రజల నిరసనల అణచివేతలో, నిరంతరం అబద్ధాలూ బుకాయింపులతో విషయాలను దాటవేయటంలో కనిపిస్తున్నది. అయినప్పటికీ దివాంధ మేధావులు తమ గాఢ నిద్రలను నటిస్తూనే ఉన్నారు. ఒక కమ్యూనిస్టు పార్టీ తమకు భిక్షగా లభించిన ఒక్క సీటుతో ఇంకా పరవశిస్తూనే ఉన్నది. మరొక కమ్యూనిస్టు పార్టీ అర్ధమనస్కపు కలవరింతలలో ఉన్నది. చివరగా మరొకసారి ఈ మేధావి మహాశయుల గురించి చెప్పుకోవాలంటే, వారు తాము నివసించే నగరాలలో గాని, గ్రామాలలో గాని ప్రజలను కలవక, ఓపెన్‌మైండ్‌తో మాట్లాడక, ఉష్ట్ర పక్షి జీవితాలలో ఆనందం పొందుతున్నారు.





## తెలంగాణకు మూడురోజులు వర్ష సూచన

తెలంగాణలో రాగల మూడురోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర, కోస్తా ప్రాంతంలో ఉన్న దక్షిణ ఛత్తీస్‌గఢ్, ఒడిశా ప్రాంత్రంలో సగటు సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతూ.. ఎత్తుకు వెళ్లేకొలది దక్షిణ దిశగా వంగి ఉందని పేర్కొంది. బుధవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. అలాగే, శు క్రవారం వరకు రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలుపడే అవకాశాలున్నాయని వివరించింది.

# అదానీకి అంబానీ డబుల్.. ముకేశ్ కుటుంబ సంపద రూ.28 లక్షల కోట్లు


## గౌతమ్ అదానీది రూ.14 లక్షల కోట్లే

## బార్క్‌లేస్-హురున్ నివేదికలో వెల్లడి

రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అధినేత ముకేశ్ అంబానీ కుటుంబ సంపద రూ.28 లక్షల కోట్లుగా ఉన్నట్టు ఓ తాజా నివేదిక తేల్చింది. గౌతమ్ అదానీ కుటుంబ సంపద కంటే ఇది రెట్టింపు కావడం గమనార్హం. అదానీ కుటుంబ ఆస్తులు రూ.14.01 లక్షల కోట్లుగా ఉన్నట్టు బార్క్‌లేస్‌తో కలిసి మంగళవారం హురున్ తెచ్చిన నివేదికలో వెల్లడైంది. ముంబై, ఆగస్టు 12: రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అధినేత ముకేశ్ అంబానీ కుటుంబ సంపద రూ.28 లక్షల కోట్లుగా ఉన్నట్టు ఓ తాజా నివేదిక తేల్చింది. గౌతమ్ అదానీ కుటుంబ సంపద కంటే ఇది రెట్టింపు కావడం గమనార్హం. అదానీ కుటుంబ ఆస్తులు రూ.14.01 లక్షల కోట్లుగా ఉన్నట్టు బార్క్‌లేస్‌తో కలిసి మంగళవారం హురున్ తెచ్చిన నివేదికలో వెల్లడైంది. ఇక గత ఏడాది అంబానీ కుటుంబ సంపద 10 శాతం పెరిగింది. దీంతో భారతీయ అత్యంత సంపన్న వ్యాపార కుటుంబంగా తన స్థానాన్ని అంబానీఫ్యామిలీనిలబెట్టు కున్నది. అయితే తండ్రి ధీరూభాయ్ అంబానీ ద్వారా ముకేశ్ అంబానీ కుటుంబ సంపద వారసత్వంగా మొదలైన నేపథ్యంలోతొలితరంఆంత్ర ప్రెనూ య్యర్‌సంపన్న కుటు ంబాల్లో గౌతమ్ అదానీ ఫ్యామిలీయే అగ్రస్థానంలో ఉన్నది. ఇదిలావుంటే కుమార మంగళం బిర్లా కుటుంబ సంపద మునుపటితో పోల్చితే నిరుడు 20 శాతం పుంజుకొని రూ.6.47 లక్షల కోట్లుగా ఉన్నది. జిందాల్ కుటుంబ ఆస్తులూ 21 శాతం ఎగిసి రూ.5.70 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఫలితంగా బహుళ తరాల సంపన్న కుటుంబాల జాబితాలో అటు బిర్లా, ఇటు జిందాల్ ఫ్యామిలీల ర్యాంకులు ఒక్కో స్థానం ఎగబాకాయి. అయితే బజాజ్ కుటుంబ సంపద 21 శాతం పడిపోయి రూ.5.64 లక్షల కోట్లకు పరిమితమైంది



# రూ.5.82 లక్షల కోట్లు.. గడిచిన ఐదేండ్లలో దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులు రైటాఫ్ చేసిన రుణాలు




వేల కోట్ల రూపాయల్లో ఎడాపెడా అప్పులిచ్చేస్తున్న ప్రభుత్వ రంగ బ్యాంకులు.. ఆపై వాటిని వసూలు చేసుకోలేక వదిలించుకుంటున్నాయి. ఇలా గత 5 ఆర్థిక సంవత్సరాల్లో దాదాపు రూ.6 లక్షల కోట్ల మొండి బకాయి (నిరర్థక ఆస్తులు లేదా ఎన్‌పీఏ)లను దేశంలోని సర్కారీ బ్యాంకులు రైటాఫ్ చేశాయి.

పార్లమెంట్‌లో ప్రకటించిన కేంద్రం వేల కోట్ల రూపాయల్లో ఎడాపెడా అప్పులిచ్చేస్తున్న ప్రభుత్వ రంగ బ్యాంకులు.. ఆపై వాటిని వసూలు చేసుకోలేక వదిలించుకుంటున్నాయి. ఇలా గత 5 ఆర్థిక సంవత్సరాల్లో దాదాపు రూ.6 లక్షల కోట్ల మొండి బకాయి (నిరర్థక ఆస్తులు లేదా ఎన్‌పీఏ)లను దేశంలోని సర్కారీ బ్యాంకులు రైటాఫ్ చేశాయి. మంగళవారం పార్లమెంట్ సాక్షిగాకేంద్రప్రభుత్వమే ప్రకటించింది మరి. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానంగా చెప్పిన వివరాల ప్రకారం.. 2020-21 నుంచి 2024-25 వరకు మొత్తం రూ.5.82 లక్షల కోట్లకుపైగా ఎన్‌పీఏలను ప్రభుత్వ బ్యాంకులు రైటాఫ్ చేశాయి. అత్యధికంగా 2020-21లో రూ.1.33 లక్షల కోట్ల రుణాలను ఖాతా పుస్తకాల నుంచి బ్యాంకర్లు తొలగించేశారు.

**ఎస్బీఐ టాప్**

రుణాల రైటాఫ్‌లో దేశంలోని మొత్తం 12 ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) టాప్‌లో ఉన్నది. గత 5 ఆర్థిక సంవత్సరాల్లో ఈ బ్యాంక్ ఒక లక్షా 10 వేల కోట్ల రూపాయలకుపైగానే రుణాలను వదిలించుకున్నట్టు అధికారిక లెక్కలు చెప్తున్నాయి మరి. పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ), బ్యాంక్ ఆఫ్ బరోడా (బీవోబీ), యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ), కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా (బీవోఐ), సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలు సైతం పెద్ద ఎత్తున రైటాఫ్‌లకు దిగినట్టు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఇచ్చిన గణాంకాల్లో కనిపిస్తున్నది.

**మోదీ హయాంలో**

కేంద్రంలో నరేంద్ర మోదీ సర్కారు అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచి చూస్తే.. దేశీయ బ్యాంకింగ్ రంగంలో రుణాల రైటాఫ్‌లు రూ.17 లక్షల కోట్లపైనే ఉండటం గమనార్హం. ఇందులో దాదాపు రూ.14 లక్షల కోట్లదాకా రైటాఫ్‌లు ప్రభుత్వ రంగ బ్యాంకులవే ఉంటాయని అంచనా. ఇక రైటాఫ్ అయిన ఈ మొత్తం లోన్లలో రూ.10 లక్షల కోట్ల మొండి బకాయిలు కార్పొరేట్ కంపెనీలకే చెందినవని తెలుస్తున్నది. సామాన్యులు రుణం కోసం వెళ్తే లక్ష ప్రశ్నలు వేసే బ్యాంకర్లు.. కార్పొరేట్లకు రెడ్ కార్పెట్ వేసిమరీ వేల కోట్ల రూపాయల అప్పుల్ని ఇచ్చేస్తున్నారు. చివరకు వారు ఎగ్గొడితే రైటాఫ్‌లతో ఖాతా పుస్తకాలను క్లీన్ చేసుకుంటున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ఇదిలావుంటే 2004 నుంచి 2014 వరకు కేంద్రంలో ఖఅధికారంలో ఉన్న కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ సర్కారు హయాంలో బ్యాంకుల లోన్ రైటాఫ్‌లు రూ.2.20 లక్షల కోట్లుగానే ఉన్నాయి. కానీ బీజేపీ నాయకత్వంలోని ఎన్‌డీఏ సర్కారు హయాంలో ఎనిమిదింతలకుపైగా రైటాఫ్‌లు ఎగబాకిపోయాయి

# ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదు.. ఇంధనంపై క్లారిటీ ఇచ్చిన పెట్రోలియం మంత్రిత్వశాఖ..!

పెట్రోల్‌పై వాడకం వల్ల వాహనాల ఇంజిన్ భద్రతతో పాటు మైలేజ్ తగ్గుతుందని సోషల్ మీడియా వేదికగా జోరుగా చర్చలు సాగుతున్నాయి. అయితే, ఇథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ వినియోగం ఫ్యూయల్‌పై వస్తున్న వార్తలపై పెట్రోలియం మంత్రిత్వశాఖ స్పందించింది. పెట్రోల్‌పై వాడకం వల్ల వాహనాల ఇంజిన్ భద్రతతో పాటు మైలేజ్ తగ్గుతుందని సోషల్ మీడియా వేదికగా జోరుగా చర్చలు సాగుతున్నాయి. అయితే, ఇథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ వినియోగం ఫ్యూయల్‌పై వస్తున్న వార్తలపై పెట్రోలియం మంత్రిత్వశాఖ స్పందించింది. ఈ20 మైలేజ్ భారీగా తగ్గుతుందన్న వాదనల్లో నిజం లేదని.. ఈ20తో స్వల్పంగా మైలేజ్‌పై ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొంది. %జు%10 కోసం రూపొందించిన వాహనాల్లో వాడితే ఒకటి నుంచి రెండుశాతం వరకు మాత్రమే మైలేజ్‌లో తేడాలు ఉండవచ్చని.. ఇతర వాహనాల్లో ఇది మూడు నుంచి ఆరుశాతం వరకు ఉండవచ్చని స్పష్టం చేసింది. అయితే, 2009 నుంచి పలు వాహనాల తయారీ కంపెనీలఅనుకూల వాహనాలను తయారు చేస్తుండడంతో మైలేజ్ ప్రభావం గణనీయంగా ఉండదని క్లారిటీ ఇచ్చింది.డ్రైవింగ్ అలవాట్లు, వాహనాల సేఫ్టీ, టైర్ల ప్రెజర్, అలైన్‌మెంట్, ఏసీ వాడకం తదితర అంశాలు మైలేజ్‌పై ప్రభావం చూపుతాయని తెలిపింది.° 80శాతం పెట్రోల్, 20శాతం ఇథనాల్ ఉంటుందని.. రైతుల ఆదాయాన్ని పెంచేందుకు, కాలుష్యాన్ని తగ్గించేందుకు %జు%20 ప్రభుత్వ జాతీయ కార్యక్రమని తెలిపింది. తప్పుడు సమాచారం ఇస్తూ వాహనాల బీమా విషయంలో భయాందోళన వ్యాప్తి చేస్తున్నారని.. ఈ పథకాన్ని పక్కదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని మంత్రిత్వ శాఖ ఆరోపించింది. అయితే, ఈ20 వాడకం వల్ల కలిగే నష్టాలను బీమా కంపెనీలు భరించవని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని స్పష్టం చేసింది. ఈ20 ఇంధనం వాడకం వాహనాల బీమా చెల్లుబాటుపై ఎలాంటి ప్రభావం ఉండదని స్పష్టం చేసింది. మైలేజ్ తీవ్రంగా తగ్గుతుందన్న వాదనల్లోనూ నిజం లేదని పేర్కొంది. నీతి ఆయోగ్ ప్రకారం.. చెరకు ఆధారిత ఇథనాల్ 65శాతం, మొక్కజొన్న ఆధారిత ఇథనాల్ 50శాతం ఉద్గారాలను తగ్గిస్తుంది. గత 11 సంవత్సరాల్లో ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు పెట్రోల్‌లో ఇథనాల్‌ను మిక్స్ చేసి పెట్రోల్‌ని విక్రయించడం వల్ల రూ.1.44లక్షల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేశాయి.245లక్షల టన్నుల ముడి చమురును భర్తీ చేశాయని.. 736లక్షల టన్నుల %జూ%2 (కార్బన్-డై-ఆక్సైడ్) ఉద్గారాలను తగ్గించాయి. ఇది 30 కోట్ల చెట్లను నాటడానికి సమానం. ఈ సంవత్సరం 20 శాతం మిశ్రమంతో రైతులకు రూ.40వేలకోట్లు చెల్లించనున్నట్లు భావిస్తున్నారు. రూ.43వేలకోట్ల విదేశీ మారక ద్రవ్యం . ధర తక్కువగా ఉండాలని పలువురు వాదిస్తున్నారు. దీనికి మంత్రిత్వశాఖ స్పందిస్తూ 2020-21లో నీతి ఆయోగ్ నివేదిక తయారైన సమయంలో ఇథనాల్ చౌకగా ఉండేదని.. ఇప్పుడు దాని ధర పెట్రోల్ కంటే ఎక్కువగా ఉందని తెలిపింది. జీఎస్టీతో సహా లీటర్‌కు రూ.71కిపైగానే ఉందని పేర్కొంది. ఈ20 కోసం ట్యూనింగ్, విడిభాగాలను మార్చాల్సిన అవసరం ఉందని వాహనదారులు భావిస్తే.. అథరైజ్డ్ సర్వీస్ సెంటర్స్ సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు మంత్రిత్వశాఖ తెలిపింది



# కారులో పెట్రోల్ వాడొచ్చా..? కార్ యజమానికి దిమ్మతిరిగే సమాధానం ఇచ్చిన టయోటా..!




భారత్‌లో కేంద్ర ప్రభుత్వం పెట్రోల్‌లో ఇథనాల్‌ను కలిపి విక్రయిస్తున్నది. ప్రస్తుతం ఈ అంశం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. గతంలో పెట్రోల్‌లో 20శాతం ఇథనాల్‌ను మిక్స్ చేయడం ద్వారా దిగుమతులను సైతం తగ్గించవచ్చని.. అదే సమయంలో కాలుష్యాన్ని సైతం తగ్గించవచ్చని రవాణాశాఖ పేర్కొంది. వాహన యజమానులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చింది. భారత్‌లో కేంద్ర ప్రభుత్వం పెట్రోల్‌లో ఇథనాల్‌ను కలిపి విక్రయిస్తున్నది. ప్రస్తుతం ఈ అంశం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. గతంలో పెట్రోల్‌లో 20శాతం ఇథనాల్‌ను మిక్స్ చేయడం ద్వారా దిగుమతులను సైతం తగ్గించవచ్చని.. అదే సమయంలో కాలుష్యాన్ని సైతం తగ్గించవచ్చని రవాణాశాఖ పేర్కొంది. వాహన యజమానులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చింది. అయితే, ఇటీవల కాలంలో ప్రస్తుతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ వాడడం వల్ల వాహనాల ఇంజిన్లు డ్యామేజ్ అవుతాయని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఓ వాహనదారుడు తన కారులో ఈ20 ఇంధనాన్ని వాడడం సరైందేనా అంటూ టయోటా కంపెనీ సపోర్ట్ టీమ్ ప్రశ్నించాడు. దీనికి టయోటా కంపెనీ ఇచ్చిన సమాధానం ఆటో పరిశ్రమలో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.అర్బన్ క్రూయిజర్ వాహనంలో %జు%20 పెట్రోల్‌ను వాడవచ్చా? అని అడిగిన ప్రశ్నకు టయోటా టీమ్ సపోర్ట్ అలా చేయకూడదని చెప్పింది. కంపెనీ ఇచ్చిన సమాధానంతో వాహనదారులు వాహనాల ఇంజిన్ భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. టీమ్ సపోర్ట్ కారు యజమాని మాన్యువల్‌ని చూడమని అడ్వైజ్ ఇచ్చింది. అయితే, అయితే వాహనదారుడు యూజర్ మాన్యువల్‌ను పరిశీలించగా.. %జు%20 ఇంధనాన్ని వాడితే వారంటీ అందుబాటులో ఉంటుందా? అనే ప్రశ్నకు 'లేదు' అంటూ సమాధానం ఉన్నది. మాన్యువల్ ప్రకారం ఇంధనాన్ని వాడాన్ని కంపెనీ సూచించింది. అందులో స్పష్టంగా %జు%10 ఫ్యూయల్‌ని మాత్రమే మాత్రమే ఉపయోగించాలని కంపెనీ క్లారిటీ ఇచ్చింది. కారుకి ఇంధనం వల్ల జరిగే నష్టం వారంటీలో కవర్ కాదని స్పష్టం చేసింది. టయోటా %జు%20 తమ వాహనదారులకు హెచ్చరికలు చేసినప్పటికీ.. టాటా మోటార్స్ మాత్రం తమ వాహనాలన్నీ %జు%20తో ఎలాంటి సమస్య లేకుండా నడపగలవని చెబుతోంది.బజాజ్ అదే విషయాన్ని చెప్పింది. అయితే, పాత బీఎస్-3 మోడల్ బైక్స్‌లో ఫ్యూయల్ సిస్టమ్‌ని క్లీన్ చేసుకోవాలని సూచించింది. తద్వారా ఇథనాల్ వల్ల ఏర్పడిన మురికి థ్రొటెల్ బాడీ, సిస్టమ్‌లో పేరుకుపోదని చెప్పింది. ప్రభుత్వం పెట్రోల్‌లో ఇథనాల్ మొత్తాన్ని పెంచింది. చాలాచోట్ల %జు%20ని సైతం సాధారణ పెట్రోల్‌గా విక్రయిస్తున్నది. కానీ టయోటా కార్ల కంపెనీ హెచ్చరికల ప్రకారం.అనుకూలమైన వాహనాల్లోనే వాడాలని.. మిగతా వాహనాల్లో దీర్ఘకాలం వాడితే ఇంజిన్ దెబ్బతుంటుందది. పలు సందర్భాల్లో వారంటీ సైతం చెల్లుబాటు కాదని చెబుతున్నది. పలు నివేదికలు సైతం ఈ20 వల్ల జరిగే నష్టాన్ని బీమా కంపెనీలు సైతం భరించవని పేర్కొంటున్నాయి. సమస్యను నివారించేందుకు ఇథనాల్ లేని 100 ఆక్టేన్ పెట్రోల్‌ను ఉపయోగించాల్సి ఉంటుంది. ఇండియన్ ఆయిల్, హిందూస్తాన్ పెట్రోలియం కంపెనీలు ఆక్టేన్ పెట్రోల్‌ని విక్రయిస్తుంటాయి. ఆక్టేన్ పెట్రోల్‌ను ఉపయోగించడం ద్వారా వాహనాల ఇంజిన్ లైఫ్ ఇవ్వడంతో పాటు మైలేజ్, స్పీడ్ ఎక్కువగా ఉంటుందని నిపుణులు పేర్కొంటుండగా.. ఈ పెట్రోల్ ధర లీటర్‌కు రూ.160 వరకు పలుకుతున్నది

# బంగారం దిగుమతులపై సుంకాలు ఉండవు.. ట్రంప్ కీలక ప్రకటన




ండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా భారత్ సహా ప్రపంచంలోని పలు దేశాలపై సుంకాల మోత మోగిస్తున్నారు. అయితే, ట్రంప్ నిర్ణయంతో దిగుమతి చేసుకునే బంగారు కడ్డీలపై సుంకాల పెంపు వర్తిస్తుందా? లేదా? అనే విషయంపై సందిగ్ధత నెలకొంది. దీనిపై అధ్యక్షుడు ట్రంప్ తాజాగా క్లారిటీ ఇచ్చారు. రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా భారత్ సహా ప్రపంచంలోని పలు దేశాలపై సుంకాల మోత మోగిస్తున్నారు. రష్యా చమురు కొనుగోలు కారణంతో న్యూఢిల్లీపై ఏకంగా 50 శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం 25 శాతం టారిఫ్ అమల్లోకి వచ్చింది. ఆగస్టు 27 నుంచి మిగతా 25 శాతం టారిఫ్ అమలులోకి రానుంది. అయితే, ట్రంప్ నిర్ణయంతో దిగుమతి చేసుకునే బంగారుకడ్డీలపై సుంకాల పెంపు వర్తిస్తుందా? లేదా? అనే విషయంపై సందిగ్ధత (%జబర్‌శీఎం జశీఅటబంఅశీఅ%) నెలకొంది. దీనిపై అధ్యక్షుడు ట్రంప్ తాజాగా క్లారిటీ ఇచ్చారు. ఈ మేరకు కీలక ప్రకటన చేశారు. 'బంగారం' లాంటి వార్త చెప్పారు. బంగారం దిగుమతులపై అదనపు సుంకాలు ఉండవని స్పష్టం చేశారు.ఒక కేజీతోపాటు 100 ఔన్సుల (2.8 కిలోల) బంగారు కడ్డీలు సుంకాల పరిధిలోకి వస్తాయని అమెరికా కస్టమ్స్ అధికార వర్గాలు ఇటీవలే పేర్కొన్న విషయం తెలిసిందే. ఈమేరకు జులై 31న ఓ ప్రకటన విడుదల చేశారు. అదే సమయంలో గోల్డ్ బార్‌లపై సుంకాల విధింపుపై ట్రంప్ క్లారిటీ ఇస్తూ త్వరలోనే ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను జారీ చేస్తారని వైట్‌హౌస్ అధికార వర్గాలు వెల్లడించాయి. దీంతో ఈ విషయంలో గందరగోళం నెలకొంది. ఇదే సమయంలో పసిడి ధరలు కూడా అమాంతం పెరిగాయి. దీంతో ట్రంప్ తాజాగా క్లారిటీ ఇచ్చారు. ఈ మేరకు బంగారంపై సుంకాలు విధించబోమంటూ ట్రూత్ సోషల్ మీడియా వేదికగా ప్రకటన చేశారు. 'బంగారంపై సుంకాలు ఉండవు' అని రాసుకొచ్చారు

## క్రమంగా దిగొస్తున్న బంగారం ధరలు.. కారణం అదే..!



బంగారం ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. అంతర్జాతీయంగా వాణిజ్య ఉద్రిక్త పరిస్థితులు తగ్గుముఖం పట్టడంతో మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాల నుంచి ఈక్విటీలకు తరలించడంతో వీటి ధరలు కుప్పకూలుతున్నాయి. వరుసగా రెండోరోజు మంగళవారం పదిగ్రాముల బంగారం ధర రూ.1,000 తగ్గింది. బంగారం ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. అంతర్జాతీయంగా వాణిజ్య ఉద్రిక్త పరిస్థితులు తగ్గుముఖం పట్టడంతో మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాల నుంచి ఈక్విటీలకు తరలించడంతో వీటి ధరలు కుప్పకూలుతున్నాయి. వరుసగా రెండోరోజు మంగళవారం పదిగ్రాముల బంగారం ధర రూ.1,000 తగ్గింది. ఢిల్లీ బులియన్ మార్కెట్ ముగిసేసమయానికి పుత్తడి ధర రూ.1,01,520కి పరిమితమైంది. అంతకుముందు ఇది రూ.1,02,520గా ఉన్నది. పసిడి దిగుమతులపై ఎలాంటి టారిఫ్‌లు విధించబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేయడంతో వీటి ధరలు భారీగా తగ్గాయని అబాన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సీఈవో చింతన్ మెహతా తెలిపారు. దీనికి వెండి ధరలు భారీగా పడిపోయాయి. రూ.2 వేలు తగ్గిన కిలో వెండి రూ.1.12 లక్షలకు పరిమితమైందోల్డ్ ఈటీఎఫ్‌ల్లో తగ్గిన పెట్టుబడులుపెట్టుబడులను ఆకట్టుకోవడంలో గోల్డ్ ఈటీఎఫ్‌లు విఫలమవుతున్నాయి. వరుసగా మూడో నెల జూలైలోనూ గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి పెట్టుబడులు రూ.1,256 కోట్లకు పరిమితమయ్యాయి. జూన్‌లో వచ్చిన రూ.2,081 కోట్లతో పోలిస్తే 40 శాతం తగ్గాయని ఆంఫీ తాజాగా విడుదల చేసిన నివేదిక వెల్లడించింది. అధిక ధరలతోపాటు ప్రతీకార సుంకాల విధిం పు కొనసాగుతుండటంతో పెట్టుబడిదారుల్లో ఆందోళన నెలకొన్నదని, దీంతో వరుస నెలల్లో పెట్టుబడులు భారీగా తగ్గుతున్నాయని వెల్లడించింది

## సూచీలను పడేసిన బ్లూచిప్ షేర్లు దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి.



బ్లూచిప్ సంస్థల షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనవడంతో వరు స%సూచీలను పడేసిన బ్లూచిప్ షేర్లుదేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. బ్లూచిప్ సంస్థల షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనవడంతో వరుస లాభాలకు బ్రేక్‌పడినట్టు అయింది. ఇంట్రాడేలో 80 వేల పాయింట్ల దిగువకు పోయిన సెన్సెక్స్..వరకు మార్కెట్ ముగిసే సమయానికి 368.49 పాయింట్లు కోల్పోయి 80,235.59 పాయింట్ల వద్ద స్థిరపడింది. మరో సూచీ నిఫ్టీ 97.65 పాయింట్లు కోల్పోయి 24,487.40 వద్ద ముగిసిందిదలైన నేపథ్యంలో తొలి తరం ఆంత్రప్రెన్యూర్ సంపన్న కుటుంబాల్లో గౌతమ్ అదానీ ఫ్యామిలీయే అగ్రస్థానంలో ఉన్నది. ఇదిలావుంటే కుమార మంగళం బిర్లా కుటుంబ సంపద మునుపటితో పోల్చితే నిరుడు 20 శాతం పుంజుకొని రూ.6.47 లక్షల కోట్లుగా ఉన్నది. జిందాల్ కుటుంబ ఆస్తులూ 21 శాతం ఎగిసి రూ.5.70 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఫలితంగా బహుళ తరాల సంపన్న కుటుంబాల జాబితాలో అటు బిర్లా, ఇటు జిందాల్ ఫ్యామిలీల ర్యాంకులు ఒక్కో స్థానం ఎగబాకాయి. అయితే బజాజ్ కుటుంబ సంపద 21 శాతం పడిపోయి రూ.5.64 లక్షల కోట్లకు పరిమితమైంది

# యూనియన్ కొత్త ఫండ్

యూనియన్ మ్యూచువల్ ఫండ్ మార్కెట్లోకిమరో ఫండ్‌నువిడుదల చేయ బోతున్నది. సెప్టెంబర్1న ప్రార ంభంకానున్నఈ ఫం డ్ అదే నెల 15న ముగియనున్నదని కంపెనీఎండీ, సీఈవో మధునాయర్‌తె లిపా రుయూనియన్ మ్యూచ ువల్ ఫండ్ మార్కెట్లోకి మరో ఫండ్‌ను విడుదల చేయబోతున్నది. సెప్టెంబర్ 1న ప్రారంభంకానున్న ఈ ఫండ్ అదే నెల 15న ముగియనున్నదని కంపెనీ ఎండీ, సీఈవో మధు నాయర్ తెలిపారు

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com